Vol VII
No 4

4th July, 1974
(Thursday)
13th Ashadh, 1896 S.E.

# THE ANDHRA PRADESH

# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions | 331 |
| Short Notice Question and Answer | 353 |
| Written Answers to Questions (Unstarred Questions) | 357 |
| Point of information | |
| re Setting of buses on fire | 366 |
| Matter under Rule 341 | |
| re Statement of a member in the Council that "in the Assembly, the Opposition has been completely enslaved by the Chief Minister" | 367 |
| Calling attention to matters of Urgent Public Importance | |
| re Illegal collection of annual minimum guarantee (Power tariff) from agricultural consumers | 368 |
| re Decision of the Osmania University not to conduct matriculation examination in future | 373 |
| Point of order | |
| re delay in laying papers on the Table | 375 |
| Voting of Demands for grants for 1974-75 | 379 |
| Demand No VII-Land Revenue | |
| Demand No VIII-Stamps & Registration | |
| Demand No X-Commercial taxes Administration | |
| Demand No XXVI-Civil Supplies Administration | |
| Demand No XXXII-Administration of Religious endowments | |

PRINTED BY THE DIRECTOR OF PRINTING GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS HYDERABAD
1975

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

**Speaker:** Sri P Ranga Reddy

**Deputy Speaker:** Sri Syed Rahmat Ali

**Panel of Chairmen:**
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Smt D Indira
4. Sri M Yellappa

**Secretary .** Sri A Shanker Reddy, B A, LL B

**Assistant Secretaries.**
1. Sri M Ramanadha Sastry
2. Sri P. Ranga Rao
3. Sri E Sadasiva Reddy
4. Sri V K. Viswanath
5. Sri S. Purnananda Sastry
6. Sri K Satyanarayana Rao
7. Sri R. N Sarma

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Thirty-fifth day of the Third Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 4th July, 1974

The House met at Half-past Eight of the Clock

( Mr Speaker, Sri P Ranga Reddy, in the Chair )

### ORAL ANSWERS TO QUESTIONS 8 30 a m

### MARKETING SECTION IN A P S S I D C

690—

* Q 3497-Sri D Venkatesam (Kuppam) —Will the hon Minister for Industries be pleased to state

(a) the number of production units handed over to APSSIDC by the Department of Industries ,

(b) when the marketing section was started in APSSIDC head office and what are its functions , and

(c) what is the total expenditure being incurred by the Corporation on marketing section towards salaries, allowances, conveyance etc per annum ?

The Minister for Public Works (Sri Ch Venkata Rao) deputised for the Minister for Industries —(a) 22 (Twenty two) Sir

(b) The marketing section was started during the year 1968 Its main functions are

(i) To secure orders for the products munufactured by production units of the Corporation

(ii) To provide marketing assistance to the technocrats and craftsmen in Technocrats Industrial Estates Craftsmen Guild, constructed by the Corporation in marketing their products

(iii) To conduct market surveys and advise the entrepreneurs about the market demand of the product they propose to manufacture

(iv) To provide marketing assistance for joint venture units

(v) To provide guidance and any other help to the small scale industrialists regarding various problems on marketing which include distribution channels of marketing, advertising etc

(c) About Rs 75,000 per annum ?

---

* An asterisk before the name indicates correction by the Member

ORDERS SECURED BY THE MARKETING SECTION OF
A P S S I D C

691—

* 3408 Q —Sri D Venkatesam —Will the hon Minister for Industries be pleased to state

(a) what are the orders secured by the Marketing section of the A P S S I D C to each production units of the Corporation from its starting till now (year wise)

(b) how many production units were sold away after starting marketing section, and the reasons for selling the production units,

(c) how many of them were running in profit and how many in loss at the time of their selling,

(d) is it not a fact that A P S S I D C was black listed by South Central Railway and other State Institutions after starting marketing section and the South Central Railway imposed a penalty of Rs 5 000 on A P S S I D C, and

(e) how many work orders were placed by the Central and State Institutions on APSSIDC production units after starting marketing section ?

Sri Ch Venkata Rao —(a) A statement is laid on the Table of the House

(b) Nine, Sir The Units were sold following a policy decision of the Corporation which had the approval of the State Government also to dispose of these units, so that the Corporation could concentrate more on promotional activities

(c) Except 2 all the other 7 units had accumulated losses as on the date of sale

(d) No, Sir

(e) work orders valuing Rs 25,18,071–69 were placed by Central and State Institutions on the Corporation s production units after starting Marketing Section

ANSWER TO THE ITEM NO a OF THE L A Q NO 3498

| Sl No | Name of the Unit | Value of orders |
|---|---|---|
| 1968-69 | | |
| | | Rs Ps |
| 1 | General Engineering Workshop Vijayawada | 42,396-81 |
| 2 | General Purpose Engineering Workshop, Cuddapah | 4,495-00 |
| 3 | Sheet Metal Workshop, Uravakonda | 35,199-10 |
| 4 | General Engineering Servicing Workshop, Warangal | 1,36,012-00 |
| 5 | General Engineering Workshop, Nandyal | 4,360-00 |
| 6 | General Engineering Servicing Workshop, Samalkot | 6,255-00 |
| 7 | Furniture Mill, Hyderabad | 1,96,953-00 |
| 8 | Utility Leather Goods Centre, Hyderabad | 1,00,724-74 |
| 9 | Foam Rubber Factory, Hyderabad | 42 145-58 |
| 10 | Timber Seasoning Wood Plant, Warangal | 10,880-00 |
| | | 5,88,881-23 |
| 1969 70 | | |
| 1 | General Engineering Servicing Workshop, Vijayawada | 49,830-00 |
| 2 | Sheet Metal Workshop, Uravakonda | 64,601-12 |
| 3 | General Engineering Servicing Workshop, Warangal | 58,925-00 |
| 4 | General Engineering Servicing Workshop, Nandyal | 52,400-00 |
| 5 | General Engineering Servicing Workshop, Samalkot | 1,30,295-29 |
| 6 | Furniture Mill, Hyderabad | 9,596-00 |
| 7 | Minicon Industries, Hyderabad | 6,26,251-98 |
| 8 | Foam Rubber Factory, Hyderabad | 21,366-00 |
| 9 | Utility Leather Goods Centre, Hyderabad | 10,600-00 |
| | | 10,03,865-39 |

| (1) | (2) | (3) |
|---|---|---|
| **1970 71** | | |
| | | Rs Ps |
| 1 | General Engineering Servicing Workshop, Samalkot | 75,447-71 |
| 2 | Furniture Mill, Hyderabad | 1,36522-74 |
| 3 | General Engineering Workshop, Vijayawada | 23,028-11 |
| 4 | General Engineering Servicing Workshop, Warangal | 1,16,497-27 |
| 5 | Foam Rubber Factory, Hyderabad | 5,83,082-42 |
| 6 | General Purpose Engineering Workshop, Cuddpah | 17,239-24 |
| 7 | Sheet Metal Workshop, Uravakonda | 19,901-93 |
| | | 9 71,719-42 |
| **1971-72** | | |
| 1 | Furniture Mill, Hyderabad | 6,80,000 00 |
| 2 | Radio Spare Parts & Receivers Manufacturing Unit Hyderabad | 1,90,000 00 |
| 3 | General Engineering Servicing Workshop, Warangal | 2,96,240-00 |
| 4 | General Engineering Servicing Workshop, Samalkot | 84,864 00 |
| 5 | General Engineering Workshop, Vijayawada | 1,76,162-00 |
| 6 | Sheet Metal Workshop, Uravakonda | 75,501-00 |
| 7 | General purpose Engineering Workshop, Cuddapah | 30,883-00 |
| | | 15,33,650-00 |
| **1972-73** | | |
| 1 | General Engineering Workshop Samalkot | 1,20,078-00 |
| 2 | General Engineering Workshop, Vijaya wada | 1,90,913-40 |
| 3 | General Engineering Worksnop, Warangal | 1,60,022-00 |
| 4 | General Engineering Workshop, Visakhapatnam | 15,119-00 |
| 5 | General Engineering Workshop, Cuddapah | 8,579-70 |
| 6 | Sheet Metal Workshop, Uravakonda | 1,73,811-75 |
| 7 | Furniture Mill, Hyderabad | 5,34,347-19 |
| 8 | Radio Spare Parts & Receivers Manufacturing Unit, Hyderabad | 3,46,418-52 |
| 9 | Ceramic & Artware Unit, Hyderabad | 92,265-01 |
| 10 | Bandage & Gauze Cloth Manufacturing Unit, Tadipatri | 19,458-06 |
| | | 16,61,012-63 |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 1973-74 | | |
| 1 | General Engineering Workshop, Samalkot | Rs Ps<br>1,60,336-00 |
| 2 | General Engineering Workshop, Vijayawada | 2,18,842-00 |
| 3 | General Engineering Workshop, Warangal | 4,82,061-00 |
| 4 | General Engineering Workshop, Visakhapatnam | 68,000 00 |
| 5 | General Engineering Workshop, Cuddapah | 1,620-00 |
| 6 | Sheet Metal Workshop, Uravakonda | 1,44,956 00 |
| 7 | Furniture Mill, Hyderabad | 5,50,000-00 |
| 8 | Radio Spare Parts & Receivers Manufacturing Unit, Hyderabad | 2,45,000-00 |
| 9 | Ceramic & Artware Unit, Hyderabad | 1,00,900-00 |
| 10 | Bandage & Gauze Cloth Manufacturing Unit, Tadipatri | 2,11,800-00 |
| | | 21,83,515-00 |

శ్రీ డి వెంకటేశం — మంత్రిగారు ఫస్టు కొశ్చన్‌కు ఆన్సర్ యిస్తూ వాటి 8-30 a m
విధులు చెప్పారు అసలు, యీ ప్రొడక్షన్ యూనిట్స్‌లో ఎన్ని టెక్నొక్రాట్స్ కొరకు సెపరేట్ చేశారు ? ఎంతమంది టెక్నికల్లీ క్వాలిఫైడ్ పీపుల్‌కు యిక్కడ ఉపాధి కల్పించడం జరిగింది ?

శ్రీ సి హెచ్ వెంకట్రావు — టెక్నొక్రాట్స్‌కు సంబంధించి డిటెయిల్స్ చాలా ఉన్నాయి ప్రమోషనల్ యాక్టివిటీకి వారికి ఎసిస్టెన్స్ యివ్వడానికి ఎడ్వయిజ్ చేయడానికి ఆ యా యూనిట్స్‌కు మార్కెటింగు సదుపాయం కల్పించడానికి యీమార్కెటింగ్ సెక్షన్ ఏర్పాటు చేయబడింది

శ్రీ డి వెంకటేశం — సాలినా దాదాపు 75 వేలు ఖర్చు పెడుతున్నట్లు చెప్పారు అటువంటప్పుడు వర్కింగ్ డిటెయిల్స్ వున్నవా ? What are the working results from 1968 ?

శ్రీ సి హెచ్ వెంకట్రావు — దానికి చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ ఒకరు ఉన్నారు మార్కెటింగ్ ఆఫీసర్సు యిద్దరున్నారు సబ్సిక్వెంట్‌గా 72 లో బోర్డు రిజల్యూషన్ పాస్ చేసి, అక్కడి నెసిసిటీ గుర్తించి, మార్కెటింగ్ ఆఫీసర్‌ను ప్రత్యేకంగా ఎపాంట్ చేయడం జరిగింది వారికి ఎసిస్టెన్స్‌యివ్వడానికి, వారి ప్రొడక్ట్సు మార్కెట్ చేయడానికి, ఎడ్వయిజ్ చేయడానికి, వన్‌పర్సెంట్ గ్రాస్ చార్జెస్‌పై చార్జ్ చేసి, 75 వేలకు సరిపోయిన ఇన్‌కం రాకపోయినా, ఏజెన్సీ ద్వారా వారికి సహాయంచేయాలని, బోర్డును సెల్ఫ్ సఫిషియెంట్ చేయాలని ఆ విధంగా పనిచేయడం జరుగుతున్నది

శ్రీ డి వెంకటేశం — ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు నుంచి వాదాపు 22 ప్రాజెక్టు కాంట్రాక్ట్సు వున్నట్లు చెప్పారు తరువాత తొమ్మిది యూనిట్సును అమ్మివేయడానికి ... అమ్మివేయడానికి కారణమేమిటి ?

శ్రీ సిహెచ్ వెంకట్రావు — ఇవి చాలకాలం క్రిందటనే స్టార్టు చేసిన యూనిట్లు, లాసు వస్తున్నవాటిని అమ్మివేసి, కొత్త యూనిట్సు స్టార్టు చేసి ఒక ఇంప్రెషన్ యివ్వడాని ప్రయత్నం చేయడం జరుగుతున్నది లాస్ ఇన్కర్ అవుతున్నవి కాబట్టి వాటిని అమ్మివేయడం జరిగింది

శ్రీ యం నాగిరెడ్డి (గురజాల — టేబుల్ పై పెట్టిన స్టేట్ మెంట్ లో ఈ మూడు సంవత్సరాలలో వున్న యూనిట్సు లిస్టులో హైదరాబాదు, వరంగల్లు, ఉరవకొండ, విజయవాడ ఈ విధంగా వున్నాయితప్ప, గుంటూరు జిల్లాలో ఏ ఒక్క యూనిట్ కూడా లేదు కారణమేమిటి ?

శ్రీ సిహెచ్ వెంకట్రావు — మొత్తం 22 యూనిట్సు అమ్మాలని డెసిషన్ తీసుకోవడం జరిగింది గవర్నమెంటు ప్రొసీజర్ లేడౌన్ చేసి, ప్రాపర్ గా ఎడ్వర్ టైజ్ చేసి, టెండర్ కాల్ ఫర్ చేసి, అమ్మడానికి ప్రయత్నించడం జరిగింది ఆఫర్సు తొమ్మిది యూనిట్సుకు వచ్చాయి మిగిలిన వాటికి రాకపోవడంవల్ల అమ్మలేదు

శ్రీ డి వెంకటేశం — లాసులో నడుస్తున్నవి కాబట్టి అమ్మివేశామన్నారు ఏ పద్ధతిపై యీ అమ్మకం జరుగుతుంది ? టెండర్సు కాల్ ఫర్ చేస్తారా ? కనీసం టెక్నోక్రాట్సు కెవరికైనా యిచ్చారా ? ఏ పద్ధతి ఫాలో అయి యీ యూనిట్సు అమ్మడం జరిగింది ?

శ్రీ సిహెచ్ వెంకట్రావు — యినపివేశాను టెండర్సు కాల్ ఫర్ చేయడం, ఓపెన్ గా ఎడ్వర్ టైజ్ చేసి, వచ్చిన ఆఫర్సును దృష్టిలో పెట్టుకుని, రీజనబుల్ అనుకున్నవి — తొమ్మిది అమ్మడం జరిగింది మిగతావి వున్నాయి, తగిన ఆఫర్సు లేకపోవడంవల్ల

INTER-STATE TRANSPORT PERMITS TO EDUCATED UNEMPLOYED

692—

* 3519 Q — Sri M Nagi Reddy —Will the hon Minister for Transport be pleased to state

(a) whether the Government have decided to set apart some of the permits of Inter-State Public Carrier Lorry permits for the educated unemployed in the State,

(b) if so, what is the proportion,

(c) the category of educated unemployed to whom these permits will be issued, and

(d) the number of permits issued already to the educated unemployed?

Sri Ch. Venkata Rao (deputised for the Minister for Transport) –

(a) Yes Sir

(b) 25% of the vacancies

(c) These permits will be allotted to the educated unemployed in the following order of preference

(i) Unemployed Engineers

(ii) Unemployed Diploma holders in Automobile Engineering Mechanical Engineering etc from the Polytechnics in the State of Andhra Pradesh

(iii) Unemployed Arts and Science Graduates Owning one public carrier

(iv) Others who possess a heavy driving licence

(d) The applications so far received are under process of finalisation and permit be recommended for countersignature to other States have been finalised

శ్రీ యం. నాగిరెడ్డి — అప్లికేషన్సు వచ్చాయి పరిశీలిస్తున్నామన్నారు. అప్లికేషన్సు ఎప్పుడు వచ్చాయి? ఎన్ని వచ్చాయి? అవి ఎప్పుడు పరిష్కారమవుతాయి?

శ్రీ సి హెచ్. వెంకట్రావు — నేను లేటెస్టు ఇన్‌ఫరమేషన్ యిచ్చాను. రెండు స్టేట్సు మహారాష్ట్ర, తమిళనాడులకు సంబంధించి అన్నీ ఫైనలైజ్ చెయ్యడమైనది. ఎగ్జిస్టింగ్ వేకెన్సీస్ 25 పర్సెంట్‌కు ఎడ్వర్‌టైజ్ చేశాము. ఒరిస్సా నుంచి తొమ్మిది వేకెన్సీస్ ఉన్నాయి. అక్కడ అప్లికేషన్సు సాధ్యమైనంత త్వరలో, నాలుగు రోజులలో పూర్తిచేసి పంపించడం జరుగుతుంది.

శ్రీ వి. నాగేశ్వరరావు (నందిగామ) — ఈ అంతర్ రాష్ట్ర రవాణా పర్మిట్లు ఏ ప్రాతిపదికపై యిచ్చారు? రాష్ట్ర ప్రభుత్వమే కొన్ని పేర్లు సూచిస్తుందా? లేక ఆయా రాష్ట్రాలకు సంబంధించిన అధికారులు కూర్చుని నిర్ణయిస్తారా? అసలు దీని ప్రాతిపదిక ఏమిటి?

శ్రీ సి హెచ్. వెంకట్రావు — ఈ రెండు రాష్ట్రాల మ్యూచువల్ ఎగ్రిమెంటు ప్రకారం జరిగింది. మన రాష్ట్రంనుంచి ఆ రాష్ట్రానికి వెళ్ళే వెహికిల్స్, ఆ రాష్ట్రంనుంచి మన రాష్ట్రానికి వచ్చే వెహికిల్స్ వాటిని దృష్టిలో వుంచుకొని, యిద్దరూ మ్యూచువల్‌గా ఎగ్రీఅయి, ఒక చోటినుంచి ఒక చోటికి వెహికిల్స్ పోవాలని నిర్ణయించిన తరువాత, పర్మిట్సు యివ్వడం జరుగుతుంది.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) — చదువుకొని ఉద్యోగం లేనివారికి యీ 8 40 a m ఏర్పాటు చేశామంటున్నారు. చదువుకోలేక ఉద్యోగం లేకుండా వున్నవారి గురించి ఆలోచించారా?

శ్రీ సి హెచ్. వెంకటరావు — అది కూడా ఉన్నది. ఇంతకు ముందు అనెంప్లాయిడ్ గ్రాడ్యుయేట్స్‌కు యీ ఎడ్వాంటేజస్ లేవు. అందుచేత

ప్రత్యేకంగా వారికి 25 పర్సెంటు రిజర్వుచేసి ఇవ్వడం జరుగుతుంది 10 పర్సెంటు కో ఆపరేటివ్ సొసైటీలకు వున్నాయి మిగతావాటిల్లో 50 పర్సెంటు కూడా నాన్ ఎడ్యుకేటెడ్ వారికి హెవీ లైసెన్సులు వున్నవారికి సర్టిఫికేట్సు వున్నవారికి యివ్వటం జరుగుతుంది

శ్రీ డి వెంకటేశం —ఎడ్యుకేటెడ్ అనెంప్లాయిడ్ గ్రాడ్యుయేట్సు—డిప్లమా హోల్డర్సు, ఆర్ట్సు అండ్ సైన్సు గ్రాడుయేట్సు అన్నారు అదర్ గ్రాడ్యుయేట్సుకూడా వారితోపాటు వస్తారా ? Do these people come under the category of 'unemployed graduates ? ' There are Commerce Graduates also

శ్రీ సిహెచ్ వెంకటరావు —వస్తారు

శ్రీ వి నాగేశ్వరరావు —ఉన్న పర్మిట్సును ఏ నిష్పత్తి ప్రకారం ఆ రాష్ట్రాలవారు యిస్తారో తెలియజేస్తారా ?

శ్రీ సిహెచ్ వెంకటరావు —మదరాసుకూ మన స్టేటుకూ 2 500 ఉన్నాయి ఇతర స్టేట్సుకూడా ప్రపోర్షనేట్‌గా ట్రాఫిక్ ఇన్టెన్సిటీనిబట్టి, బిజినెస్‌ను బట్టి-మ్యూచువల్‌గా రెండు స్టేట్సు ఎగ్రీ కావలసి వుంటుంది

## Contraceptive pill

693—

*3580 Q —Sri Vanka Satyanarayna (Penugonda) —Will the hon Minister for Health and Medical be pleased to state

(a) whether a contraceptive pill is manuactured from the plants and seeds by the State indigenous Medicine Depar ment , and

(b) whether such a pill manufactured by the Kerala State was tested in our Ayurvedic Units at the direction of the Centre ?

The Minister for Health and Medical (Sri K Rajamallu) —

(a) and (b) No Sir

శ్రీ సి వి కె రావు —కాంట్రసెప్టీవ్ పిల్ అంటే ఏమిటి ?

శ్రీ కె రాజమల్లు —పిల్లలు పుట్టకుండా వుండటానికి తీసుకొనే పిల్స్

శ్రీ డి వెంకటేశం —ఇక్కడ కాకపోయినా ఎవరయినా—కేరళవారు తయారు చేశారా ?

*శ్రీ కె రాజమల్లు —కేరళలో ఈ మధ్య తయారు చేశారు దాని మీద ఎక్స్‌పెరిమెంటు జరుగుతోంది టెస్టు జరుగుతోంది అక్కడ ఆయుర్వేద శాఖవారు తయారుచేశారు

## Installation of a Separate Thermal Station for Visakhapatnam Steel Plant

694 —

*3447 (W) Q —Sri Nallapareddi Srinivasulreddy (Gudur) —Will the hon Minister for Power be pleased to state ,

( a) whether there is any proposal with the Government to instal a separate Thermal Power Station exclusively for steel plant at Visakhapatnam , and

(b) if so, whether coal will be supplied from the coal mines of Andhra Pradesh for functioning of the said Thermal Power Station ?

The Minister for Power (Sri G Rajaram) -(a) No Sir,

(b) Does not arise

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి — విశాఖపట్టణంలో ఒక థర్మల్ కేంద్రం ప్రత్యేకంగా స్టీల్ ప్లాంట్ కోసం ఏర్పాటుచేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి గారు ప్రకటించారు మరి పత్రికలలో వచ్చిన వార్త అబద్ధమా లేక ముఖ్యమంత్రి గారు ప్రకటన చేసినది యదార్థమేనా?

శ్రీ జె వెంగళరావు — నేను చెప్పింది మన సైడు కాదు వారే పెట్టుకుంటారనే ప్రపోజలు ఉన్నది స్టీల్ ప్లాంటు అథారిటీవారు థర్మల్ స్టేషను పెట్టుకుంటే ఎంకరేజి చేస్తామని చెప్పాను కాని యింకా ఆ స్టేజి రాలేదు

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి —స్టీల్ ప్లాంటు సెంట్రలుగవర్నమెంటుది, స్టేటు గవర్నమెంటుది కాదు స్టీల్ ప్లాంటు కోసం ప్రత్యేకంగా థర్మల్ కేంద్రం పెడతారు అంటే సెంట్రలుగవర్నమెంటువారు పెడతారనే అర్థం అందులోనే ఉన్నది కదా?

శ్రీ జె వెంగళరావు — ఆలోచనలో ఉన్నది ఇంకా ఫైనల్ స్టేజి రాలేదు

Sri G Rajaram —During the course o discussion at Visakhapatnam, it was assumed that there would be no difficulty for supply of power for the purpose of construction as well as operation of the project They wanted an assurance from the Government of Andhra Pradesh regarding power supply We said we would supply at the time of construction and operation also but the question of establishing or constructing a separate station never arose

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి —ఆంధ్రప్రదేశ ప్రభుత్వం స్టీల్ ప్లాంటుకు కావలసిన విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తామన్నప్పటికి కూడా మరల కేంద్రప్రభుత్వం వారు ప్రత్యేకంగా స్టీల్ ప్లాంటు కోసం థర్మల్ కేంద్రాన్ని పెట్టుకోవాలని ఆలోచన చేస్తున్నారా?

శ్రీ జె వెంగళరావు — ఇప్పుడు వున్న పవరు డిఫికల్టీస్ వల్ల సెంట్రలు సెక్టారు యూనిట్సు అన్నీ కూడా సెపరేట్ యూనిట్సు పెట్టుకోవాలనే జనరల్ థింకింగ్ ఉన్నది అది వచ్చినప్పుడు వస్తుంది

శ్రీ డి వెంకటేశం — సెంట్రల్ సెక్టారు యూనిట్సు ప్రత్యేకంగా పవర్ యూనిట్సు పెట్టుకోవాలనుకొంటున్నట్లు ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు మనం సప్లయి చేసే స్థితిలో వున్నామని విద్యుచ్ఛక్తి శాఖామంత్రిగారు చెబుతున్నారు

అయితే ప్రస్తుతం మన ఉత్పాదన శక్తి ఎంత? రేపు వారు ప్రొడక్షనుకు వచ్చేటప్పటికి వారికి కావలసినది ఎంత?

శ్రీ జె. వెం. రావు — స్టీల్ ప్లాంటు వచ్చేటప్పటికి వారికి కావలసినది వస్తుంది మనం సరఫరా చేస్తామని ఎస్యూరెన్సు కూడా యిచ్చాము.

## NEW THERMAL POWER STATIONS IN ANDHRA PRADESH

695—

* 3450 (E)-Q —Sri Nallapareddi Srinivasulreddy —Will the hon Minister for Power be pleased to state

(a) whether there are any proposals at present to establish new Thermal Power Stations in Andhra Pradesh, and

(b) if so, where will they be located and when ?

Sri G Rajaram —(a) Yes Sir,

(b) (1) Vijayawada Thermal Power Station which envisages the installation of – x 200 MW will be located at Kotha Ibrahim Patnam near Vijayawada and is expected to be commissioned during 1978 79

(2) Kothagudem Thermal Power Station IV Stage which envisages the installation of 2x 110 MW will be located at Kothagudem Thermal Power Station under IV Stage extension is expected to be commissioned in 1977–78

(3) Kothagudem Thermal Power Station V Stage which envisages the installation of 2 x 200 MW sets will be located at Kothagudem Thermal Power Station under V stage extension and is included as advance action scheme in V Plan to derive benefits in VI Plan

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి — ఒక్కొక్కదానికి ఎంత ఖర్చవుతుంది? ఇందులో కేంద్రం కొంత వాటా భరిస్తున్నదా? సబ్సిడీ ఏమైనా యిస్తున్నదా?

శ్రీ జి రాజారాం — ప్రతి ప్రాజెక్టుకూ ప్రణాళికలో డబ్బు కేటాయింపడం జరిగింది విజయవాడలో మొదటి రెండు యూనిట్సుకోసం 76 కోట్లు వున్నాయి కొత్తగూడెంలో 42 కోట్ల 30 లక్షలు 5వ స్టేజీ ఆ ప్రాజెక్టు రిపోర్టు—ఎస్టిమేటు కాలేదు కాబట్టి దానికి జవాబు లేదు

శ్రీ వి కె రావు కొత్తగూడెం రెండు యూనిట్లు 1200 మెగావాట్సు గురించి మాట్లాడుతూ యిట్లా అన్నారు "advance action scheme in 5th Plan to derive benefits in the 5th Plan" దాని వ్యాఖ్యానమేమిటో మంత్రిగారు చెబుతారా?

శ్రీ జి రాజారాం — 5వ ప్లానులో ఎడ్వాన్సు యాక్షను తీసుకొని ప్రాజెక్టు రిపోర్టు ప్లానింగు కమిషనుకు పంపి టెక్నికల్ క్లియరెన్సు తీసుకొని శాంక్షను తీసుకొనే పని మొదలు పెట్టితే 6వ ప్లానులో కంప్లీషన్ కావడానికి అవకాశం ఉంటుంది అని.

శ్రీ ఎం నాగిరెడ్డి —క్రొత్తగా విజయవాడ గ్గర, కొత్తగూడెం ర థర్మల్ పవర్ స్టేషన్స్ పెట్టాలంటున్నారు నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్త యింది— పెన్ స్టైప్స్ బిగించారు పవరు స్టేషనుకూడా కొంతవరకు కట్టరు ఎందువల్ల ఆ పని కాకుండా ఆపేశారు ?

శ్రీ జి రాజారాం —పని ఆపలేదు మొన్ననే—అల్టరింగా ఒ యరెన్సు వచ్చింది దానిని కన్వెన్షనల్ సిస్టముగా కట్టాలా లేక పంప్ స్టోరేజిగా కట్టాలా అనేది—అనే టెక్నికల్ డెసిషను యింకా రాలేదు ఫౌండేషను బ్లాస్టింగ్ విషయాలలో డాముకు కొంత నష్టం వస్తుందని కొంతమందిఅంటున్నారు కన్వెన్షనల్ సిస్టము అయితేనే బాగుంటుందని కొందరు అ టున్నారు ఇంకా తుది నిర్ణయం కాలేదు కానీ తొందరగా నిర్ణయు చేయబోతున్నాము మొన్ననే పంత్ గారు ఇక్కడకు వచ్చినప్పుడు డబ్బుకూడా యివ్వమని అడగడం జరిగింది ఈసారి దానికి 50 లక్షల రూపాయలు కేటాయించాము

శ్రీ వి నాగేశ్వరరావు —విజయవాడలో నెలకొల్పుతున్న విద్యుత్ కేంద్రంలో తక్కువ స్థాయి ఉద్యోగాలకు యితర ప్రాంతాలనుండి తరలిస్తున్న మాట వాస్తవమా ? అయితే ఆ ప్రాంతంలోనుంచే ఉద్యోగులను తీసుకునే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ జి రాజారాం —ఇప్పుడే దీనిని మొదలు పెడుచున్నాము కాబట్టి డిపార్టుమెంటునుండి ఎక్స్పర్ట్సును—ఎక్స్పర్టు వర్కుకోసం నలుమూలలనుంచీ తీసుకోవడం అవసరం ఉంటుంది కాబట్టి తీసుకోవడం జరుగుతున్నది కానీ యిది కొత్తగా రిక్రూట్ మెంటు చేయడం కాదు కొత్తగా రిక్రూట్ మెంటు జరిగినప్పుడు లోకల్ వారికే ప్రిఫరెన్సు యివ్వబడుతుంది

శ్రీ మహమ్మద్ రజాబాలీ (ఖమ్మం) —దేశంలో ఆరు సూపర్ థర్మల్ స్టేషన్లు నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు అందులో రామగుండం 8-50 a m
ఒకటి ఐనట్లు దానికి 350 కోట్లు ఖర్చు కానున్నట్లు ఏమైనా ఆలోచన ఉందా ? దానికి సర్వే జరుపుతున్నారా ?

శ్రీ జి రాజారాం —వాస్తవమే కేంద్ర ప్రభుత్వం దేశం మొత్తంమీద సూపర్ థర్మల్ నిర్మాణం చేయాలని నిర్ణయం చేశారు దానికి ఒక కమిటీని ఏర్పాటు చేశారు ఆంధ్ర ప్రదేశ్ లో కూడా ఒకటి పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు కమిటీవారు రామగుండం, ఇతర ప్రాంతాలు చూచి వెళ్లారు ఇండియా గవర్నమెంటుకు ఇంకా కమిటీ రిపోర్టు ఇవ్వలేదు

శ్రీ వి నాగేశ్వరరావు —మంత్రిగారు టెక్నికల్ వారికి సంబంధించి చెప్పారు దిగువ స్థాయిలో నాన్ టెక్నికల్ వారిని కూడా బైటనుంచి ఇతర ప్రాజెక్టులనుంచి అక్కడకు తరలించడం జరిగింది అక్కడే అటువంటి ఉద్యోగాలకు అర్హులైన వారు కోకొల్లలుగా ఉండగా ఎందుకు తరలించవలసి వచ్చింది ?

శ్రీ జి రాజారాం —సర్ప్లస్ స్టాఫ్ ఉంది రిట్రెంచ్ చేసేబదులు అక్కడ తీసుకుంటున్నాం

శ్రీ యం నాగిరెడ్డి — నాగార్జునసాగరు పునాదులు దెబ్బతింటాయేమో అని ఇప్పుడు ఆలోచిస్తున్నాం అన్నారు ప్రాజెక్టు నిర్మాణం తయారైనపుడు దానికి ఎల్క్ట్రిసిటీ పెట్టాలి నిర్ణయించిన తరువాత ఇప్పుడు అనుమానాలు ఎట్లా వస్తున్నాయి ? అప్పుడు ఎట్లా నిర్ణయించారు ?

శ్రీ జి రాజారాం — అప్పుడు తగు చర్యలు తీసుకోలేదు కాబట్టి ఇప్పుడు ఇబ్బందులు వస్తున్నాయి డాం పైకి లేచిపోయింది పంప్ స్టోరేజి స్కీం అనుకున్నప్పుడు పునాదులు 40 అడుగుల లోతుగా వేయవలసి ఉంటుందని ఇంజనీర్లు అంటున్నారు దానివల్ల డాంకు నష్టం వస్తుందేమో అని ఇంజనీర్లు ఆలోచిస్తున్నారు టెక్నికల్‌గా ఏది ఫీజిబుల్ అయితే అది చేస్తారు

శ్రీ రావు — థర్మల్ స్టేషన్లద్వారా పవర్ చవకగా ఉంటుందా ? హైడల్ పవర్ చవగ్గా ఉంటుందా ?

శ్రీ జి రాజారాం — హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ చాలా చవక థర్మల్ ప్లాన్స్‌వల్ల చాలా కాస్ట్ అవుతుంది

శ్రీమతి జె ఈశ్వరీబాయి (యెల్లారెడ్డి) — శ్రీనివాసులురెడ్డిగారి ప్రశ్నకు జవాబు రాలేదు క్రొత్త థర్మల్ స్టేషన్లు నిర్మాణానికి కేంద్రంనుంచి ఎంత వచ్చింది ?

శ్రీ జి రాజారాం — కేంద్రంనుంచి ప్రతి ప్రాజెక్టుకు ఏమీ రాదు ప్లాన్‌లో మనం కోరుతాం అందులో ప్రొవిజన్ పెడతారు

శ్రీమతి జె ఈశ్వరీబాయి — ప్లాన్‌లో ఎంత ఉంది ?

శ్రీ జి రాజారాం — ఐదవ ప్లాన్‌లో 413 కోట్లు

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి — ప్లాన్, నాన్ ప్లాన్ అనేది సభ్యులకు అర్థం అవుతుంది అందులో కేంద్రం ఎంత భరిస్తుంది రాష్ట్రం ఎంత భరిస్తుంది అని స్పష్టంగా అడిగాను

శ్రీ జి రాజారాం — ప్లాన్‌లో రాష్ట్ర కంట్రిబ్యూషన్ ఉండవలసింది ఉంటుంది మిగిలింది కేంద్రమే భరిస్తుంది,

## Restoration of Democratic Functioning of the Municipal Corporation of Hyderabad

696—

*3213 Q —Smt J Eshwari Bai and Sri M Nagi Reddy — Will the hon Minister for Municipal Administration be pleased to state

(a) whether the Government propose to restore the democratic functioning of the Municipal Corporation of Hyderabad, and

(b) if so, when the elections will be conducted ?

*The Minister for Municipal Administration (Sri Challa Subbarayudu) —(a) Yes, Sir

(b) The Government have decided to conduct election to the Municipal Corporation of Hyderabad in such a manner as to bring the newly elected council into office on 1-1-1975

శ్రీమతి జె ఈశ్వరీబాయి —ఇన్ సచ్ మానర్ అంటే ఏమిటో చెప్పాలి సూపర్ సీడ్ చేసినప్పుడు రెండు సంవత్సరాలు తీసుకున్నారు 1975 లో కండక్ట్ చేయటం ఏమిటి ? ఎన్నికలు కండక్ట్ చేయడానికి భయం ఏమైనా ఉందా ?

శ్రీ సిహెచ్ సుబ్బారాయుడు — ఈ సంవత్సరం లోపల ఎన్నికలు జరిపి 1975 జనవరి 1 వ తేదీ నాటికి కౌన్సిలు ఫంక్షన్ అయ్యేట్లు ఏర్పాటు చేసాము 1975 లో కండక్ట్ చేస్తామని చెప్పలేదు

Smt J Eswari Bai —Has the delimitation of wards taken place ? How many wards have been created and how many are reserved ?

Sri Ch Subbarayudu Delimitation is not completed The Act will have to be amended and in this session we are coming with an Amendment Bill and we will take necesary steps for delimitation and complete it and conduct elections.

శ్రీ సిహెచ్ పరశురామనాయుడు (పార్వతీపురం) —పాత కాబినెట్ వారు మొత్తం మీద మునిసిపాలిటీలకు, కార్పొరేషన్‌కు అన్నింటికి డైరక్ట్ ఎన్నికలు పెట్టాలని తీర్మానం చేసి ఉన్నారు అప్పట్లో కిడ్‌నాపింగ్, కరప్షన్ రెండూ ప్రివెంట్ చేయడానికి ప్రత్యక్ష ఎన్నిక అనేది ఒక మార్గం అని తలచారు అందుచేతనే పంచాయతీ సంస్థలకు ఎడాప్టు చేయడానికి నిర్ణయం చేసారు దానిని విడిచి పెట్టి మరల కండెమ్న్‌డ్ మెథడ్‌కు ప్రభుత్వం వారు రివర్ట్ కావడానికి కారణాలు చెప్పగలరా ?

శ్రీ సి హెచ్ సుబ్బారాయుడు —ప్రత్యక్ష ఎన్నికలు జరపాలని కాబినెట్ నిర్ణయం తీసుకున్న మాట నిజమే కౌన్సిలు, ఛేర్మెన్, కమిషనర్ వారి వారి ఫంక్షన్స్ ఏమిటో అప్పట్లో నిర్ణయం చేయలేదు దేశం మొత్తం మీద ఎక్కడా డైరక్ట్ ఎలక్షన్స్ లేవు వాటిని ఆలోచన చేసి నిర్ణయం చేయాలంటే మరొక సంవత్సరం పట్టేట్లు ఉంది ఇప్పటికే గౌరవసభ్యులు స్పెషల్ ఆఫీసర్ల రిజీం ఎంత కాలం అని అడుగుతున్నారు కనుక for the present we have decided to conduct elections on the old basis

Sri Syed Hasan (Charminar) -The Minister has just now said that on 1-1-75 the new Corporation will be installed Is it a commitment or a proposal The Special Officer is being continued all these years Are there any improvement of the Corporation's finances on account of this or is there any improvement in the conditions of the Corporation?

Sri Ch Subbarayudu — So far as finances are concerned there is a definite improvement not only in the Corporation but in other municipalities also

శ్రీ సి వి కె రావు — మంత్రిగారు చెప్పడం బట్టి ప్రత్యక్ష ఎన్నికలకు అభ్యంతరం కౌన్సిలు, ఛేర్మన్, కమీషనరు వారి వారి ఫంక్షన్స్ గురించి తెలియ

లేదు కాబట్టి ప్రత్యక్ష ఎన్నికలు అనుకున్నాం ఇప్పుడు తెలిసాయి కనుక పరోక్ష ఎన్నికలు అనుకుంటున్నాం అన్నట్లు చెబుతున్నారు ప్రత్యక్ష ఎన్నికలు పెడితే మీ కాండిడేట్స్ ఓడిపోతారని భయం ఉందా?

శ్రీ సిహెచ్ సుబ్బారాయుడు — ప్రత్యక్ష ఎన్నికలు పెట్టినా సి వి కె రావుగారి కంటె మేమే గెలుస్తామని నమ్మిక నాకు ఉంది అది కాదు ప్రత్యక్ష ఎన్నికల నిర్ణయం చేసినప్పుడు కౌన్సిల్, ఛేర్మన్, కమీషనర్ వారి వారి ఫంక్షన్స్ డిఫైన్ చేయలేదు

سری سلطان صلاح الدین اویسی - آپ کہہ رہے ہیں کہ ۱-۱-۱۹۷۵ ع کو الکشن کر رہے ہیں - لیکن مونسپل ایکٹ میں الکشن کا برانا طریقہ ہے - سیلر ریزرٹیس ایکٹ میں ووٹ دینے کے لئے بیلٹ پیپر پر اسٹامپ کرنے کا طریقہ ہے - لیکن کارپوریشن ایکٹ میں بیلٹ کا پرچہ ڈالا جاتا ہے - اسامپ کرنے کا طریقہ نہیں ہے - اس لحاظ سے الکشن کے طریقہ میں تبدیلیاں لانے کی ضرورت ہے - کیونکہ برانے طریقے سے الکشن ہوجانے کے بعد اگر کوئی رٹ داخل کردے تو آپ کا تمام الکشن رد ہوجاتا ہے - ان تمام باتوں کے مد نظر آپ کوئی کمیٹی بلاکر جائزہ کیوں نہیں لیتے -

మిస్టర్ స్పీకర్ — ఎలక్షన్ జరిగేటప్పుడు బాలట్ పేపరుపై ముద్రవేసే పద్ధతి ఉంది కార్పరేషన్‌కు సంబంధించి వేరే పద్ధతి ఉంది. మీరు ఏ పద్ధతి చేయబోతున్నారు; ఏ నిర్ణయం లేకుండా ఎన్నికలు జరిపితే ఎవరైనా రిట్ వేస్తే ఇంకా ఆలస్యం అవుతుంది కనుక దీనిగురించి ఏమిచేశారు—ఇది వారు అడిగింది

శ్రీ సిహెచ్ సుబ్బారాయుడు — దానిగురించి ఇంకా నిర్ణయం చేయలేదు మొదట చట్టం సవరణ కావాలి డిలిమిటేషన్ చేయాలి బాలెట్ విషయం—We will take a decision and we will take the suggestions of the members also,

9-30 a m శ్రీ ఎం నాగిరెడ్డి —అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ 1—1—75 నుంచి ఫంక్షన్ చేస్తుందంటున్నారు డీలిమిటేషన్ అయినదా అంటే అమెండుమెంటు జరగాలంటున్నారు డైరెక్టు ఎలక్షను పెట్టమంటే ఎవరి పవర్సు ఏమిటో తెలియలేదన్నారు ఒకటి రెండు మాసాలు ఆలస్యం అయినప్పటికి పవర్సు క్లారిఫై చేస్తూ మొత్తం ఆలోచించి సవరణలు తెచ్చి డైరెక్టు ఎలక్షను పెట్టడానికి ప్రభుత్వం సంసిద్ధముగా ఉందా?

శ్రీ చల్లా సుబ్బారాయుడు —అన్నీ ఆలోచన చేసే యిపుడుండే పద్ధతిలోనే చేయాలనే నిర్ణయం జరిగింది

శ్రీ ఎం. నాగిరెడ్డి — ఆక్టును అమెండు చేసేటప్పుడు డైరెక్టు ఎలక్షనుకు సంబంధించి పవర్సుకు సంబంధించిన అమెండుమెంట్సు కూడా తెచ్చి డైరెక్టు ఎలెక్షను ఎందుకు పెట్టకూడదు?

శ్రీ చల్లా సుబ్బారాయుడు —అధ్యక్షా, మునిసిపాలిటీస్‌కి సంబంధించినంత వరకు మొత్తం 84 మునిసిపాలిటీలలో 20—24 మునిసిపాలిటీలు తప్ప మిగతా

వాటికి డిలిమిటేషను కంప్లీటు చేయడం జరిగింది In so far as the Municipal Corporation is concerned, the necessary process is already initiated and I assure that necessary legislation will be passed in this sitting itself and everything will be completed by the end of December

డా వి చక్రధరరావు (నిజామాబాద్) —అధ్యక్షా, 1972 లో పురపాలక సంఘాలు సరియైన విధానంలో నడవడం లేదని గడువు యివ్వడానికి నిరాకరించి రద్దు చేసినారు డైరెక్టు ఎలక్షను పెట్టాలని క్యాబినెట్టు నిర్ణయం జరిగింది ఒక సంవత్సరం 9 మాసాలైనది 22 మునిసిపాలిటీలకు కావలసి ఉందన్నారు ఇప్పుడు మళ్లా పాత పద్ధతి ఎందుకు అనుసరించబోతున్నారు ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు —డీలిమిటేషను జరిగింది చాలవరకు అప్రూవ్ చేయడం జరిగింది 20—24 మునిసిపాలిటీలకు అప్రూవల్ చేయవలసిఉంది Necessary process is being completed and it will be done very soon

శ్రీ డి వెంకటేశం —ఇన్ సచ్ ఎ మేనర్ అనేదానికి క్లారిఫికేషన్ ఇవ్వలేదు ఏ రీతిగా ఉంటుందో సవిస్తరంగా చెబుతారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు —ఇప్పుడుండే విధానం ప్రకారమే జరుగుతుంది డైరెక్టు ఎలక్షను లేదు కౌన్సిలు నుంచి చైర్మను ఎలక్షను 1-1-75 నాటికి పూర్తి అయ్యేటట్లు చేస్తామనే మాట చెప్పాము

శ్రీ సి హెచ్ పరశురామనాయుడు —అధ్యక్షా, ఆక్టులో చైర్మను పవర్సు ఏమిటో కమిషనరు పవర్సు ఏమిటో కౌన్సిలు పవరు ఏమిటో డిఫైను అయే ఉన్నాయి అయితే డైరెక్టుగా ఎలెక్టు అయిన చైర్మను కౌన్సిలర్సునుంచి ఎలెక్టు అయినవాడు కాదుకనుక కౌన్సిలర్సుకు అతనికి కాన్ ఫ్లిక్టు వస్తే ఏమి పొజిషన్ అనే డిఫికల్టి ఉంది పాతపద్ధతి తప్పని మంత్రివర్గంకూడా యిదివరకు అంగీకరించింది డిఫైను చేసే పనిచేయడానికి కాంగ్రెసునుంచి యిద్దరు సభ్యులను ప్రతిపక్షంనుంచి ముగ్గురు సభ్యులను ఒక కమిటీగా వేయడానికి అంగీకరిస్తే 15 రోజులలో పూర్తిచేసి యిస్తాము సవరణ తేవచ్చును మంత్రిగారు అంగీకరిస్తారా ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు — అధ్యక్షా, ఇప్పుడుండే ఆక్టుప్రకారం చైర్మను ఫంక్షన్సు కౌన్సిలు ఫంక్షన్సు తెలియక కాదు డైరెక్టు ఎలెక్షను పెట్టిన సందర్భంలో ఎఫెక్టివ్ గా ఉండాలంటే ఇప్పుడుండే పవర్సు చైర్మనుకు ఉంటే మెజారిటీని కౌన్సిలులో కమాండుచేయలేకపోతే nothing useful will come and there will be no improvement from the existing system అనే దానిగురించి డైరెక్టు ఎలక్షన్సు పెట్టవలసి వస్తే అదనంగా ఏమి పవర్సు చైర్మనుకు యివ్వవలసి ఉంటుందనే యాస్పెక్టుపైన థాట్ బెస్టో చేయలేదని మనవిచేస్తున్నాను

శ్రీ సి వి కె రావు — అధ్యక్షా, మంత్రిగారిని ఒక ప్రశ్న అడుగుతున్నాను మునిసిపల్ ఆక్టును వారు చదివారా ? 76 వేల మంది వోటర్సు డైరెక్టుగా చైర్మనును ఎన్నుకోవడం వేరు కాకినాడవంటి మునిసిపాలిటీలో

38 మంది కౌన్సిలర్సు చైర్మనును ఎన్నుకోవడం వేరు చైర్మను చైర్మనుగానే ఉంటే ఏమీ ఇబ్బందులు కానేకాదు చైర్మను పవర్సు కౌన్సిలు పవర్సు ఆక్టులో స్పష్టంగా ఉన్నాయి ఒకసారి డైరెక్టు ఎలక్షన్సు పెడతామని యిప్పుడు తబ్బిబ్బు ఔతున్నారేమిటి?

శ్రీ చల్లా సుబ్బారాయుడు — తబ్బిబ్బు ఏమీ కాలేదు కాకినాడ గురించి వారు చెప్పారు విజయవాడలో చాల హెచ్చు జనాభా ఉంటుంది హైదరాబాదు-సికింద్రాబాదు కార్పొరేషనులో Mayor does not enjoy the powers of Chairman as envisaged under the Municipal Act It is the standing Committee which enjoys the power If we are going to have direct elections for the Mayor and Chairman what powers have to be bestowed on them, అటువంటి యాస్పెక్టు ఉంది మునిసిపాలిటీ యాక్టు నాకు క్షుణ్ణంగా తెలుసును

శ్రీ ఎ వి కె రావు —అరగంట చర్చ గ్రాంటు చేయండి We are going into a very vital matter of Municipal administration

శ్రీ జె వెంగళరావు —క్లియరుగానే ఉంది డైరెక్టు ఎలక్షను పెట్టదలచుకోలేదు అని డెసిషను తీసుకున్నాం మునిసిపల్ కార్పొరేషనుగురించి కొన్ని అబ్జెక్షన్సున్నాయి కార్పొరేషను ఆక్టుకి కొన్ని అమెండుమెంట్సు తీసుకవస్తున్నాం. రిజర్వుడ్ సీట్సుకు సంబంధించి ఉంది. సవరణలు వచ్చిన తరువాత కాన్స్టిట్యూయన్సీలను డిలిమిటేషను చేయడం కంప్లీటు చేసి డిసెంబరు లోపల ఎలక్షను పెట్టాలని డెసిషను తీసుకున్నాం

శ్రీ ఎ వి కె రావు —ముఖ్యమంత్రిగారు క్లియరుగా చెప్పారు కాని వారిమంత్రిగారు మాకు పవర్సు విషయంలో ఏమీ స్పష్టంగా లేదని చెప్పారు అందుచేత దీనిగురించి వారి ఉద్దేశ్యం స్పష్టంగా తెలుసుకోడానికి అరగంట చర్చకు అవకాశం యివ్వండి

(జవాబు లేదు)

Sri Syed Hassan,-Sir, keeping in view the previous commitment made by the Minister earlier, I am asking a specific question whether it is a commitment or a proposal that on 1-1-1975 the Corporation would come into existence Secondly, considering the Minister as straight-forward and honest person, I might say that the experiment of the present institution of special officer would have considerably failed but for the present special officer And the corporation has gone to dogs, is it a fact or not

Sri Ch Subbarayudu —The hon member is at liberty to come to whatever opinion he likes But, I know that to-day there is an improvement so far as the municipal resources are concerned So far as the conduct of elections are concerned, it is a commitment and we have taken a decision to conduct elections by the end of December

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) —అధ్యక్షా, 1-1-75నాటికి హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను వస్తుందంటున్నారు ఆ తేది మునిసిపాలిటీకి వర్తిస్తుందా?

శ్రీ చల్లాసుబ్బారాయుడు —మిగతా మునిసిపాలిటీలకు కూడా ఆ డేటు వర్తిస్తుంది

శ్రీ జె దామోదరరావు (బుగ్గారం) —డైరెక్టు ఎలక్షన్సు రాష్ట్రవ్యాప్తంగా పంచాయత్ రాజ్‌లో పెట్టేముందు మున్సిపాలిటీలలో ప్రయత్నము చేస్తే ఎట్లా ఉంటుందో తెలుస్తుంది దానిగురించి విచారణ చేస్తారా?

(జవాబులేదు)

శ్రీ సి హెచ్ పరశురాం నాయుడు —అధ్యక్షా చీఫ్ మినిష్టరుగారు ఆర్బిట్రరీగా అప్పుడు అది మాఇష్టం ఇప్పుడుఇదిమాఇష్టంఅనిచెబితే వారితోమాట్లాడవలసిన పనిలేదు మునిసిపల్ మినిష్టరు ఒక రీజను యిచ్చారు అది పవర్సు డిఫైను చేయడానికి సంబంధించినది పవర్సు డిఫైను చేయడం 15 రోజులలో అమెండింగ్ ఆక్టు తెచ్చేలోగా యిస్తాము అంగీకరిస్తారా? తెలియకపోతే ప్లెయిు చేస్తాము దట్ పార్ట్ ఆఫ్ యిట్

Sri C V K Rao —That is a challenge, Sir Let them accept

శ్రీ చల్లాసుబ్బారాయుడు —అన్ని విషయాలు ఆలోచించిన తరువాతనే 10 a m కౌన్సిల్సు ఫంక్షనింగ్‌లోకి, రావాలని, ఎక్కువ కాలము స్పెషల్ ఆఫీసరును పెట్టడము మంచిది కాదనే ఉద్దేశ్యముతో వున్న పద్ధతి ప్రకారమే ఎలక్షన్సు కండక్టు చేయడానికి నిర్ణయము తీసుకున్నాము

## Greater Hyderabad Development Authority

697—

* 3143 Q — Smt I Eshwari Bai, Sarvasri M Nagi Reddy, and Nallapareddy Srinivasul Reddy —Will the hon Minister for Municipal Administration be pleased to state

(a) whether the state Government is contemplating to create a Greater Hyderabad Development Authority for the development of Twin Cities and if so, what will be its composition and functions, and

(b) whether there is any proposal to have similar-bodies for the development of Vijayawada and Visakapatnam towns ?

* Sri Ch Subbarayudu —(a) Yes, Sir A Bill to provide for the planning and development of urban areas in the State, called the Andhra Pradesh Urban Areas (Development) Bill, 1974 has been introduced in the House on 25 1-1974 which is now under consideration of the Joint Select Committee

The proposed Authority consists of members as specified in Clause 3 (3) of the Bill The functions of the proposed authority are (1) planning and (2) development as specified in Clause 5 of the Bill

(b) Yes, sir

శ్రీమతి జె. ఈశ్వరీబాయి —జాయింటు సెలక్టు కమిటీ మెంబర్సు ఎవరు? జంట నగరాలకు ఎంత మొత్తమును కేటాయించారు?

Sri Challa Subbarayudu —On the Floor of the House the Members of the Joint Select Committee were announced ఇప్పుడే అలాట్‌మెంట్ వర్క్సును అరైజ్ కాదు

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి —డబ్బు యివ్వలేదని మంత్రిగారంటున్నారు జంట నగరాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వము ఒక కోటి రూ లు ఈ సంవత్సరం ఇస్తున్నదా ఇవ్వలేదని అంటున్నారు కారణమేమిటి?

శ్రీ చల్లా సుబ్బారాయుడు —ఆ ఇన్ఫర్మేషన్ నాకు లేదు Rs 1 00 crores has been provided for the implementation of the Master Plan in the city and we have made a provision

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి — పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్ 18 కోట్లు 3 ప్రాజెక్టు అని ఒక కోటి రూ లు జంటనగరాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వము ప్రత్యేకంగా యిచ్చినట్లు ముఖ్యమంత్రిగారు ఇదే సభలో ప్రకటించిన తరువాత ఈ మంత్రిగారు వారి ప్రకటనను ఖండిస్తున్నారు

శ్రీ జె వెంగళరావు —ఖండించలేదు డెవలప్‌మెంటు ఫండ్ డెవలప్‌మెంటు అథారిటీకి కేటాయించారా అంటే ఫండ్ కేటాయించడము ఎక్కడ వస్తుంది అన్నారు అది అభివృద్ధికి యిచ్చినది ఇది వేరు

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి —కోటి రూ లు యిస్తారా లేదా?

శ్రీ జె వెంగళరావు —అది ఏర్పాటు అయిన తరువాత ఆలోచిద్దాము

శ్రీ యమ్ నాగిరెడ్డి —విజయవాడ, విశాఖపట్టణములకు డెవలప్‌మెంటు అథారిటీస్ ఏర్పాటు చేసే ఆలోచన వున్నదన్నారు ఏర్పాటు చేశారా? గుంటూరుకు కూడా ఏర్పాటు చేసే ఆలోచన వున్నదా?

శ్రీ చల్లా సుబ్బారాయుడు — ఇంతవరకూ ఎక్కడా ఏర్పాటు చేయలేదు ఈ బిల్లు చట్టము అయిన తరువాత we are making it an Act Wherever there is rapid growth and potentialities we can constitute a Development authority whether it is Visakhapatnam, Guntur or Warangal or anywhere

కుమారి యం కమలమ్మ (నక్రేకల్) —సిటీలో ట్రాఫిక్ రోజు రోజుకు పెరుగుతున్నది రోడ్స్ ఇరుకుగా వుంటున్నవి అందువల్ల అండర్ గ్రౌండ్ రోడ్స్ వేయడానికి ఏమైనా ప్లాన్ వున్నదా? అఫ్జల్ గంజి ఏరియాలో లారీలు ప్రైవేటు బస్‌లు రోడ్డుకి రెండు ప్రక్కల నిలబడి వుండుటచే రెగ్యులర్ ట్రాఫిక్‌కి యిబ్బందిగా వుంటున్నది వాటిని అక్కడనుండి ఖాళీ చేయించి వేరే చోటకు మార్పించే ప్లాను వున్నదా?

శ్రీ చల్లా సుబ్బారాయుడు —గౌరవ సభ్యురాలు చెప్పినట్లు అఫ్జల్‌గంజి ఏరియాలో కంట్రాక్టు బస్‌లు వున్నవి వాటిని, ఫీల్‌ఖానాలో వున్న లారీలను అక్కడినుంచి చాదర్‌ఘాట్ బ్రిడ్జి దగ్గర వున్న జైలు స్థలములోనికి షిఫ్టు చేయాలనే ప్రయత్నములో వున్నప్పుడు వారు హైకోర్టుకు పోయి స్టే తీసుకు వచ్చారు అందువల్ల వారిని ప్రస్తుతానికి మూవ్ చేయలేకుండా వున్నాము

There is already a move and we are taking necessary measures to shift them to an area near Chaderghat bridge అండర్ గ్రౌండ్ రోడ్స్ ఆలోచన ఇప్పుడేమీ లేదు

శ్రీ వసంత నాగేశ్వర రావు — విజయవాడ, విశాఖపట్టణములు మొదలైన పట్టణములకు అభివృద్ధి నిమిత్తము డెవలప్ మెంటు బోర్డులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము సంకల్పించినదంటున్నారు వాటిని ఏ ప్రాతిపదిక మీద ఏర్పాటు చేస్తారు? వాటికి ఏ విధంగా నిధులను కేటాయించారు?

Mr Speaker —The Bill is coming up before the House

Sri Syed Hassan —The Minister has said that the Bill is under consideration of the Select Committee Is there any possibility of its coming before the House in this Session After passing of the Bill is there any time fixed for such Boards to come into existence ?

Sri Ch Subbarayudu —We want to get through this Bill in this Session itself and we want to go ahead

Tryout Report of S C E R T

698—

*3692 Q –Sri O Venkatasubbaiah (Venkatagiri) Will the hon Minister for Education be pleased to state

(a) whether the tryout report of New Science and New Mathematics (Pilot Project) has been prepared by the S C E R T,

(b) if so, the findings,

(c) whether it is a fact that the S C E R T has prepared curriculum for the Science collaboration with the Science Academy,

(d) if so, the amount spent on it, and

(e) the reasons for not supplying text books for the V and VIII classes of the Pilot Project so far?

The Minister for Education (Sri M V Krishna Rao) —

(a) Yes, Sir

(b) The overall reaction of the parents, students and Teachers was favourable

(c) The curriculum was prepared by the Andhra Pradesh Academy of Sciences The Officers of State Council of Educational Research and Training have been named as convenors of the various Syllabus Committee

(d) Rs. 10,334 60

(e) Government Text book Press expressed its inability to print the concerned text books However the following text books in the cyclostyled form were supplied to all the Pilot Project schools -

V Class —(i) Maths (Algebra, Geometry and Arithmatic)

VIII Class —Physics, Chemistry and Geometry.

శ్రీ డి వెంకటేశం — అధ్యక్షా, గవర్నమెంటు ప్రెస్ ఇన్‌ఎబిలిటీని ఎక్స్‌ప్రెస్ చేసినట్లు చెబుతున్నారు దానికి పర్యవసానముగా ఈ పాఠ్య పుస్తకాలను ముద్రించడానికి ఏ ప్రతిపాదనలు చేశారు?

శ్రీ యం వి కృష్ణారావు — పైలటు ప్రాజెక్టు పుస్తకాలు కాబట్టి ముందు నుంచి మేము ప్రింటు చేయిస్తాము

శ్రీ డి వెంకటేశం —అవసరమైన పుస్తకాలను సప్లయి చేయలేని పరిస్థితి వుంది ప్రైవేటు ప్రెస్‌లకు యిచ్చి ప్రింటు చేయించే ఆలోచన వున్నదా?

శ్రీ యం వి కృష్ణారావు —పరిశీలిస్తాము

## Vocational Courses

699-

* 3919 Q -Sri M Narayana Reddy (Bodhan) - Will the hon Minister for Education be pleased to state

(a) whether the Government have formulated any Schemes for starting vocational courses in our Schools on selective basis to provide work experience to the students

(b) if so, the details there of , and

(c) whether any working Group or Cell has been set up in the Education Depar ment to evolve Schemes for making students self-reliant and work-minded?

Sri M V Krishna Rao -(a) Yes, Sir

(b) Under the scheme of the Government of India, the 'District Education Project-Guntur' with special reference to vocationalisation of Education and Introduction of work experience, was launched during 1973-74 in the following U P Schools

1 P S U P School, Seetharamapuram Tanda of Piduguralla Panchayat Samithi

2 R C M U P School, Ravipadu of Narasrraopet Block

3 P S U P School, Anantavarapadu of Nallapadu Panchayat Samithi

4 R C M U P School, Pedaparimi of Tadikonda Block

5 P S U P School, Hanumanapalem of Emani Panchayat Samithi

6 P S U P, School, Atmakur of Mangalagiri Panchayat Samithi,

7 P S U P School, Mulpur of Amratalur Panchayat Samithi

(c) No, Sir

Sri M Narayana Reddy —Whether these schemes for starting vocational courses would be introduced in all the schools and Junior Intermediate Colleges if so, from this year or next year?

శ్రీ యమ్ వి కృష్ణారావు — కొన్ని జూనియర్ కాలేజీల్లో ఈ సంరం వొకేషనల్ కోర్సులకు సంబంధించిన వాటిని పెట్టాలని ఆలోచన చేస్తున్నాము దానికోసం ప్రయత్నములు జరుగుతున్నవి

శ్రీ విజయశిఖామణి (తిరుపతి) — మంత్రిగారు వృత్తి విద్య అంటే ఏమిటో నిర్వచించాలి దీనిని ప్రతి పాఠశాలలోను ప్రవేశపెట్టడానికి ఆలోచన చేస్తున్నారా?

శ్రీ యమ్ వి కృష్ణారావు — వృత్తి విద్య అంటే ఆయా వృత్తులలో ప్రావీణ్యత, పరిమేయము కల్గించడానికి ఏర్పడినది ఒక వృత్తి చేసుకొంటూ జీవించడానికి అవకాశము కల్గించేది దీనిని ఈ సంరం కొన్ని స్కూల్స్, జూనియర్ కాలేజీలలోను పెట్టడానికి ప్రయత్నము చేస్తున్నాము

శ్రీ డి వెంకటేశం — వొకేషనల్ కోర్సులను ప్రస్తుతము అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో ప్రారంభించామన్నారు, అక్కడ ఏ వృత్తి విద్యలను అవలంభింప చేస్తారు?

శ్రీ యమ్ వి కృష్ణారావు — నేను చెప్పిన పాఠశాలలో నేర్పబడుతున్నవి యివి Kitchen gardening, card binding work, wood work

శ్రీ ఎస్ వెంకటరత్నం (గుంటూరు-2), — మంత్రిగారు చెప్పిన లిస్ట్‌లో అనంతవరప్పాడు, పెదమద్ది అని రెండు వున్నాయి ఈ రెండూ గుంటూరు జిల్లాలోనివే, అక్కడ నేర్పబడే వృత్తు లేమిటి? 9-20 a m

శ్రీ ఎమ్ వి కృష్ణారావు — నేను చెప్పినవన్నీ గుంటూరు జిల్లాలోనివే, కిచెన్ గార్డెనింగ్ కార్డ్ బోర్డ్, బైండింగ్ వర్క్, వుడ్ వర్క్ అని చెప్పాను కదండి

శ్రీ సి వి కె రావు — విద్యార్థులను వర్క్ మైండెడ్, సెల్ఫ్ రిలయెన్స్ చేయాలని ఆలోచిస్తున్నామన్నారు విద్య పూర్తి అయ్యేప్పటికి వృత్తి కల్పించే విధానం ఏర్పాటు చేస్తే అని కలుగుతాయనే సంగతి ప్రభుత్వం ఎందుకు విస్మరించింది ?

శ్రీ యం వి కృష్ణారావు — ఈ ప్రయత్నాలన్నీ దానికొరకే

శ్రీ పి జనార్ధనరెడ్డి (కమలాపూర్) — సెకండరి స్కూల్స్‌లో విద్య నభ్యసించేటప్పుడే సైమల్టేనియస్‌గా ఇవి కూడా నేర్పితే ఇందులో కూడ నిపుణుడు అయివుంటాడు కనుక అటువంటి స్కీము వున్నదా ?

శ్రీ యం వి కృష్ణారావు — ఈ స్కీము గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అసిస్టెన్స్‌లో ఎక్స్‌పెరిమెంటల్ బేసిక్ మీద పైలట్ ప్రాజెక్ట్‌గా పెట్టింది దాని ఫలితాలను బట్టి సెకండరి ఎడ్యుకేషన్‌తో పాటు ప్రవేశపెట్టటం ఆలోచించ బడుతుంది

శ్రీ సిహెచ్ పరశురామనాయుడు — గ్రామాల్లో తమ వృత్తి మరచి 6వ క్లాసు చదువుకొనేవాడు అటు వృత్తి మర్చిపోతున్నాడు, ఇటు చదువులోనూ పాసు

కాదు కనుక అక్షరాలతో పాటే వృత్తి విద్య నేర్పిస్తే అతని జీవనోపాధికి పనికి వస్తుంది కనుక మామూలు విద్యతోపాటు దీనిని కూడ జోడించే అలోచన చేస్తారా?

శ్రీ యం వి కృష్ణారావు —అటువంటి స్కీము తీసుకురావాలనే ముందు పైలట్ ప్రాజెక్టుగా జరుగుతున్నది ఇది జయప్రదం అయితే పాఠశాలల్లో పెట్టటానికి ప్రయత్నం జరుగుతుంది

శ్రీమతి జే ఈశ్వరీబాయి —ఇది సెంట్రల్ స్కీమ్ అన్నారు కేంద్రం ఎంత కేటాయించింది ? మన ప్రభుత్వం ఎంత కేటాయించింది ? ఎప్పటినుంచి ప్రారంభించబోతున్నారు?

10 00 a m శ్రీ జిన్న మల్లారెడ్డి —అధ్యక్షా, నేను ఏమి మనవిచేస్తూ ఉంటిని అంటే, మీరు 602 డేటెడ్ 7-10-72 ఏదైతే బి పి ఎం ఎస్ తిసినారో అది టేబుల్ మీద పెట్టడము ప్రతి సభ్యునికి తెలియడం యింకా సమితి ప్రెసిడెంటుకు పంపడం తరువాత మీ అసిస్టెంటు ఇంజనీర్సురు కూడ పంపి ఆ ఫీల్డు వర్కర్స్‌కు పంపి మరి కనెక్టెడ్ లోడ్ మీద తీసుకోవాలి అనేది చేస్తేనే లాభము అవుతుంది గాని యీ మాత్రము సంతృప్తి పడితే బాగుండదు

శ్రీ జి రాజారాం —అధ్యక్షా, సభ్యులు చెప్పడంలో కాంట్రడిక్షన్సు ఉంటున్నాయి వారు చెప్తున్నారు, గ్రామానికి విద్యుచ్ఛక్తి రావాలి అనే ఆతృతతో ఎక్కువ గ్యారంటీ ఇచ్చారు రైతులు అని చెప్తున్నారు అందు కొరకు తన గ్రామానికి విద్యుచ్ఛక్తి రావాలని పథకము రెమ్యూనరేటివ్ కావాలని, పండ్రెండున్నర పర్సెంటు రిటర్న్ రావాలని లేకపోతే యివ్వడానికి వీలు లేదు అందుకని గ్రామాలలో సర్పంచ్‌లు గాని యింకా యితర గ్రామస్థులు అందరిని కూర్చోపెట్టుకొని మనము యింత గ్యారంటీ యిస్తేనే యిన్ని హార్స్ పవర్ యింత లోడు మన వరకు యిస్తేనే విద్యుచ్ఛక్తి వస్తుంది లేకపోతే లేదు అని చెప్పినప్పుడు రైతులు అగ్రిమెంటు యివ్వడం జరుగుతుంది పండ్రెడున్నర పర్సెంటు రిటర్న్ రావాలి, అప్పుడు ఒకటిన్నర లక్షలలో 2 లక్షలలో అక్కడ ఖర్చుపెట్టి విద్యుద్దీకరణ జరుగుతుంది ఆ అగ్రిమెంటులో 5 యేళ్లో పదేళ్లో ఉంటుంది మరి ఒకసారి విద్యుచ్ఛక్తి గ్రామానికి రాగానే మాకు తెలియకుండా పది హార్స్ పవర్ చేస్తున్నారంటే యిది ఎక్కడ అన్యాయము అయినా గాని అవన్నీ దృష్టిలో పెట్టుకొని ఒక ఆర్డర్ యిచ్చినాము కనెక్టెడ్ లోడ్ ఈనాడు ఎంత ఉండినా, కనెక్టెడ్ లోడు 5 హార్సు పవరు ఉంటే ఆ జి ఓ ప్రకారము దానిని సవరించమని చెప్పాము అధ్యక్షా, ఇది సుయోమోటో చేయడమో లేకపోతే రైతులు తమ అగ్రిమెంటు ప్రకారము చెప్పడమా మా దగ్గర వున్న పేపర్సులో 10 హార్సు పవరు అని వున్నది గనుక 10 హార్సు పవరు అనే పంపుతూ ఉంటాము, మాకు తెలియదు అక్కడ ఎన్ని హార్సు పవరు ఉన్నదో అంటున్నారు రైతుల యొక్క కర్తవ్యము ఏమిటంటే ఏదైతే కనెక్షన్సు యిచ్చినప్పుడు, వారు ఒక అప్లికేషన్ యివ్వాలి అసిస్టెంటు యింజనీరుకు గాని, జూనియరు యింజనీరుకు గాని—యీ విధంగా నేను ఆనాడు పది హార్సు పవరు గాదు, యీనాడు 5 హార్సు పవరు ఉన్నది, కాబట్టి ఆ అగ్రిమెంటు సవరణ చేయాలని ఆ విధంగా అప్లికేషన్ యిచ్చినప్పుడు తప్పకుండా జి ఓ ప్రకారము సవరణ చేయడం జరుగుతుంది అది మీరే చేయండి అంటే అది ఎట్లా సాధ్యము అవుతుంది? లక్షలాది కన్స్యూమర్సు మీరే చేయండి అంటే ఎట్లా సాధ్యమవుతుంది అందుకొరకు అప్లికేషన్ పెడితే సబ్ ఆఫీసులలో ఎక్కడైనా గాని తప్పనిసరిగా ఇన్‌స్పెక్షన్ చేసి కంట్రాక్ట్ లోడు ఎంత ఉన్నది, కనెక్టెడ్ లోడు ఎంత ఉన్నది, రెండూ చూచి సవరించడం జరుగుతుంది గాని సుయోమోటోగా చేయడం మాత్రం సాధ్యము కాదు

Mr Speaker —It is obvious there is no publicity for this Nobody knows about these things I think there should be more publicity about the decision of the Government

Sri G Rajaram -I will see that this G O is sent to all Panchayat Samithis, Zilla Parishads and other places

Sri Ch Kasaiah —The Electricity Board has lot of public relations You can also publish it in the press

Sri G Rajaram —I will see that it is published in the press also

శ్రీ ఎన్ వెంకటరత్నం నాయుడు —అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు స్టేట్‌మెంటు ఇస్తూ 72-73 కు వెయివ్ చేసినట్లుగా చెప్పినారు అది జరగలేదు బిల్స్ కూడా మే నెలలో పంపించినారు ఈ సంవత్సరానికి గత సంవత్సరానికి కూడ మరి మీరు ఈ మాదిరిగా చెప్పడం వారు ఆ విధంగా చెప్పడంతో అర్థం కావడంలేదు

శ్రీ జి రాజారాం —అధ్యక్షా, 1972-73 కు వెయివ్ చేసినాము మరి ఎక్కడైనా అటువంటిది ఉంటే నా దృష్టికి తెస్తే దానిని రీఫండు చేయిస్తాను

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —ఇప్పుడు నా అగ్రిమెంటు పీరియడ్ అయిపోయింది నాకు తగ్గించాలని అంటే అది ఎన్ని రోజులలో డిస్పోజ్ చేస్తారో దానికి కూడ ఇన్‌స్ట్రక్షన్సు ఇస్తారా ? కనీసం 15 రోజులలో డిస్పోజ్ చేయాలి, లేకపోతే, అక్కడ నెలలపాటు మరల తిప్పించే అవకాశము ఉన్నది అటువంటివి కొన్ని జరుగుతున్నాయి

శ్రీ జి రాజారాం —అధ్యక్షా, అప్లికేషను పెట్టిన తరువాత, తొందరగానే ఆ బోర్డుయొక్క సిబ్బంది పోయి అక్కడ మోటారు చూచి, ఆ మోటారు హార్సు పవరు చూచి అక్కడ రైతుల దగ్గర సంతకము తీసుకొని అగ్రిమెంటు తీసుకొని దానిని సవరణ చేస్తారు

## (ii) Re Decision of the Osmania University not to conduct Matriculation Examination in future

Sri Syed Hasan —Sir, the Osmania University has taken a decision that the Matriculation be abolished after the last examination proposed to be held in September or October. It is a very serious matter About 10,000 students 10,000 parents would be involved and they would be affected by this decision. Two other universities of our State are still continuing this examination, viz, Andhra, Venkateswara Universities Of course, from the Government side it would be said that those who would be deprived can appear for S S C examination But there is vast difference between the S S C and the Osmania Matriculation The minimum age limit for Matriculation is 14 year whereas for S S C it is 16 years Secondly

after passing the 7th class, one has to wait for years to appear for S S C whereas immediately after passing the 7th class one could appear for Osmania Matriculation. Thirdly, Telugu is a compulsary subject for S S C examination and to enable those who would like to get admission into professional courses after completing the minimum standard laid down by the Government for getting admission into those courses, it is but necessary that the Osmania Matriculation examination be retained

The financial condition of the Osmania University as we know is deplorable and this examination would naturally give finances to the University and abolition of this examination would deprive it of the finances which they could get by collecting the examination fees from 10 000 students Another point is that on account of the abolition of this examination those who want to appear for the Matriculation examination would have to go to other universities where such examinations are being conducted This involves a heavy expenditure for poor people, at the rate of Rs 250 to 300 per head

Education is a dry subject to those who are less interested in it, unfortunately those who are at the helm of affairs are least interested in what exactly should be done for education and what is being done in educational matters Osmania University consists of politicians who are least interested in the growth of the country and of the future generations Therefore I would request the Government to take this matter seriously A reply would perhaps be given that it is an autonomous body, but we pay from our State exchequer, we pay heavily to the University and as such we have a right to interfere when there are malpratices in the administration I request the Government to see that the examination would not stop and that it would continue

10-10 a m. శ్రీ మహమ్మద్ రజబ్ అలీ —అధ్యక్షా ఈ తీ. కొన్నటువంటి నిర్ణయం వల్ల అనేకమంది విద్యార్థులు కలతచెందుతున్నారు ప్రభుత్వం ఆ నిర్ణయం పునరాలోచించాలి 10 వేల మంది విద్యార్థులు ఆందోళన చేయటానికి స్కోప్ క్రియేట్ చేసినట్లు అవుతుంది కాబట్టి మంత్రిగారి ప్రకటన ఆ నిర్ణయం పునరాలోచన చేయటానికి దోహదం కలుగజేయాలని నేను అభిప్రాయపడుతున్నాను

శ్రీమతి జె ఈశ్వరీబాయి —అధ్యక్షా, ఇపుడు హసన్‌గారు చెప్పినది నిజము ఎందుకు యీ యూనివర్శిటీ యీ మెట్రిక్ తీసివేయవలసి వచ్చింది? 10 వేలమంది పిల్లలు 7 వ తరగతి చదువుకొని ఉస్మానియా యూనివర్శిటీకి వెళ్ళి ఆ ఎగ్జామినేషన్ ఇచ్చి పాసవుతున్నారు ఇపుడు మెట్రిక్ ఎగ్జామినేషన్ ఆంధ్ర యూనివర్శిటీలో ఉంది. శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీలో ఉంది అక్కడ తీయలేదు ఈ ఉస్మానియా యూనివర్శిటీలో ఎందుకు తీయవలసివచ్చింది? తీసివేస్తే—ఆ పిల్లల గతి అధోగతిపాలు అవుతుంది అందువల్ల దానిని అట్లాగే ఉంచాలని కోరుతున్నాను.

శ్రీ ఎం వి కృష్ణారావు —ఎస్ ఎస్ సి ఎగ్జామినేషన్‌కు ప్రయివేట్‌గా అప్పియర్ కావటానికి స్టేటు గవర్నమెంట్ పర్మిషన్ ఇవ్వటం జరిగింది ఉస్మానియా యూనివర్శిటీవారు

Sri Syed Hassan —Sir, can it be told in English so that I may follow?

Sri M V Krishna Rao —The State Government have permitted men and women candidates to appear for the SSC examinations by private study The Osmania University have therefore decided to discontinue the Osmania Matriculation Examinations from March-April 1976 They, however, took a decision to permit fresh candidates to appear for the X class Osmania Matriculation examinations to be held in September-October, 1974 Two more examinations will also be conducted, one in March or April in 1975 and another in September or October, 1975 for the failed candidates only

Sri Syed Hassan —Before I say something, I would like to get some clarification–Whether these two examinations are the same or different

Sri M V Krishna Rao —For failed candidates two more examinations will also be conducted

Sri Syed Hassan —Sir, you may kindly explain to him in Telugu so that

Mr Speaker —No, no The examinations as they existed will be continued till 1976

Sri Syed Hassan — No, Sir My question was the difference between the SSC examination and Matriculation examination Is it the same matriculation and SSC examination or there is difference as I explained in my explanation in the beginning If it is on that I will be saying

Sri M V Krishna Rao —Sir, we will examine that

Sri Syed Hassan —What is that, Sir ?

Mr Speaker —He does not know at the moment That is what it means

Sri Syed Hassan —This shows that it is a dry subject

Mr Speaker —Dry or wet, that is different

Sri Syed Hassan —And the Minister is least interested in this Whatever was written, he has read out without understanding It is very sorry affair and it is deplorable also, There is lot of difference between these two examinations The University has decided and the Government has decided If this is to be the answer because of the strength of the party, it is deplorable and no doubt the Minister has

to look in to this whether the 10,000 people and their families are being deprived and affected or not

Mr Speaker —Mr Hassan he will examine it and make a statement on this about the difference

## POINT OF ORDER

### re Delay in laying papers on the Table

Sri C V K Rao —Sir, yesterday, I raised a point that the papers that were laid on the table, were one year old and they have been laid on the Table throwing to the wind the provisions

Mr Speaker —Yes, yes Le us ask the Minister Let him explain, why it was delayed

Sri G Rajaram —Sir, in regard to G O Ms No 36, Revenue, dated 10-1-1974 amending the Andhra Pradesh General Sales Tax Rules that was placed on the Table of the House I have to submit that the amendment was issued to Rule 63 to the Andhra Pradesh General Sales Tax Rules, 1957 They have been published in the Andhra Pradesh Gazette, dated 7th March, 1974 Printed copies of the extract have been received from the Government Press only on 19-6-1974 Immediately action has been taken to place on the Table of the House The printed copies have not been received during March, 1974

Mr Speaker —What is it ? You please read

Sri G Rajaram —As printed copies have not been received during March, 1974, they could not be placed on the Table of the House in the last meeting of the Assembly in March, 1974 because that was published in March, 1974 in the Gazette dated 7th As the Session in March was very short, this could not be attended to After that this is the Session So, immediately action was taken

Mr Speaker —It was issued on 10th January, 1974 and you are saying that they were not printed till March

Sri G Rajaram —Sir, the notification was issued in G O Ms No 36, Revenue, dated 10th January, 1974 amending the Act They have been published in the A P Gazette dated 7th March, 1974 Printed copies of extracts of rules have been received from the Government Press only on 19-6-1974 In this respect there is no delay I think

As regards the other G O Ms No 621, Revenue, dated 12th July, 1973, it was published in the A P Gazette dated 16-8-1973 Printed copies of the G O were received in October, 1973, when there was no Session and the Presidential rule was in existence and vogue After that there was a short time March session

Mr Speaker —And then (Laughter)

శ్రీ జి రాజారాం —మార్చిలో 10 రోజుల సెషన్‌యే ఉంది. తక్కిన పీరియడ్ అంతా ప్రెసిడెంట్ రూలు ఉంది అప్పుడు వారు లేకుండిరి మేము లేకుంటిమి

శ్రీ సి. వి. కె. రావు —మంత్రిగారి సమర్థన చాలా విడ్డూరంగా ఉంది

Mr Speaker —That is right

Sri G Rajaram —After the receipt of the printed copies in January, 1974 the Assembly was in Session and in March, 1974 for a short period there was Session As the duration of the Budget Session is fairly long and the statutory period of 14 days could be covered in the Budget session, it was considered that it will be convenient to place the copy of the G O on the Table of the House in the current budget session However, Sir, I will assure that in future all such copies will be pleaced on the Table of the House immediately as far as possible and after they are published

Sri C V K Rao —It is a total flouting of the responsibitity involved on a Minister with regard to the presentation of papers on this Floor of the House And now if a G O was issued on 10-1-1974 what was it in the way of the Government being bound by rules and provisions and an obligation not to place it after the issue of the paper?

The Government itself is functioning in such a reckless manner 10-20 a m
He said it was published on 7th March, 1974 When once it is published, it becomes common property of the entire public who can purchase that Gazette Before its publication, it is the duty of the Government to place it before the House This shows in which manner the Minister is presenting this matter before the House There are several instances where the highest executive was flouted When your predecessor was there, in regard to submission of Annual Report of the Electricity Board, he hauled them up and that was the historic decision

Under the Rules, you please see Rule 333, "Treatment of papers laid on the Table —(1) A paper or document laid on the Table shall be duly authenticated by the member presenting it' Member presenting it is the Chief Minister and it is not duly authenticated and it also is a breach of privilege

In regard to second G O dated 1 'th July, 1973 there were already three Sessions took place and the Minister did not place the paper on the Table of the House He says that there was short duration Perhaps he wants a busy session for presentation

Sri G Rajaram —It was published on 16th August

Sri C V K Rao —It is a deliberate flouting of the provisions Therefore, the Minister has committed a breach of privilege According to Rule 194, "Question of privilege-A member may, with the consent of the Speaker, raise a question involving a breach of privilege either of a member or of the House or of a Committee thereof" Therefore, it is a breach of privilege of the House The rights and privileges of the House have got to be protected Here the right of privilege of the House is involved It is the bounden duty of the Minister to place the paper before the House at the appropriate time He has not honoured that,

Therefore, the hon Minister has committed a breach of privilege

Sri G Rajaram —It is very uncharitable on the part of hon ble Sri C V K Rao I am sorry he is unable to make distinction between the issuing of the G O and publishing of the G O in the Gazettee There is difference between them G O Ms No 36, Revenue was issued on 10-1-1974 and published in the Gazette on 7th March, 1974 After publication only, it becomes the public property Immediately after the receipt

Mr Speaker What about the other one ?

Sri G Rajaram —About other one, this was issued on 12-7-1973 and published on 16 8-1973 and on either of these days, the Assembly was not in Session

Mr Speaker — The Assembly was in Session in January Why it was not placed in January, 1974

Sri G Rajaram —The copies were received and after the receipt of them, as I was referring there are short periods

Mr Speaker —What does it matter ? రూపాయి దొంగతనం చేస్తే ఫరవాలేదు 100 రూపాయలు చేస్తే దొంగతనం అవుతుంది అన్నట్లు Whether short session or not we have transacted very important business

Sri G Rajaram — I am sorry, Sir ఫోర్ట్ సెషన్ కాబట్టి 14 రోజులు అనేది ఉన్నది పెద్ద సెషన్ లేదు కాబట్టి డిపార్టుమెంటువారు ప్లేస్ చేయలేదు అంత యిది అనుకోలేదు However, it will be ensured that copies will be plaed on the Table of the House immediately in the following Session

Mr Speaker —Any way, I will have to tell the House that here is the Minister who has raised a privilege motion on such a delay when he was not a Minister and when he became the Minister, Mr Rajaram himself (Laughter ) Not only this Minister, I appeal to all the Ministers to please make note of this These lapses are happening Let there be no such thing in future Certainly such matters had to be viewed seriously I hope this will satisfy hon Mr C V K Rao

Sri C V K Rao —I do not question your observation But here is the Minister who sitting on this side, raised the privilege motion You will appreciate my view point After all, when a man becomes a Minister, he forgets

Mr Speaker —Times change but rules would not change Now, let us go to the Agenda (Laughter)

## VOTING OF DEMANDS FOR GRANTS FOR 1974-75

**Demand No VII—Land Revenue-Rs 7,50,48,000**
**Demand No VIII—Stamps & Registration-Rs 1,42,07,000**
**Demand No X-Commercial Taxes Administration Rs 2,18,01,000**
**Demand No XXVI-Civil Supplies Administration Rs 2,89,49,000**
**Demand No XXXII- Administration of Religious Endowments Rs 88,74,000**

*శ్రీ పి వి రమణ (అనకాపల్లి) — అధ్యక్షా, ఈ రెవిన్యూ పద్దులో 10 30 a m
ముఖ్యంగా పరిశీలించవలసినది రెవిన్యూబోర్డుగురించి ఈ రెవిన్యూబోర్డు రద్దు కావాలి ఇది వైట్ ఎలిఫెంట్ అయి కూర్చున్నది ఇది బురోక్రసీకి, రెడ్ టేపిజమ్కు, డిలేస్‌కు గూడుకట్టుకునివున్నది, దీనిని రద్దుచేస్తామని కళా వెంకటరావుగారివద్దనుంచి చెప్పడమేగాని దానిని మాత్రం రద్దుచేయడం జరగలేదు రెవిన్యూబోర్డు సభ్యులుగా సెక్రటరీస్ స్థాయికిమించిన వారు వుంటున్నారు సెక్రటరీ రెవిన్యూబోర్డుకు వారిపైన యింక ఎలాంటి కంట్రోలు వుంటుంది? వారికే లేనప్పుడు మంత్రులుకూడా ఏరకమైన చర్య వారిపై తీసుకుంటారో అర్థం కావడంలేదు ఇక కొన్ని సంఘటనలుకూడా హౌస్ దృష్టికి తీసుకురావాలి ఒకసారి ఒక గెస్ట్‌హౌస్‌లో ఒక మినిస్టర్ వుండగా, ఒక రెవిన్యూబోర్డు సభ్యుడుకూడా అక్కడనే వుండడం జరిగింది ఈవెన్ ఫర్ ది కర్టెసీసేక్ ఆయన ఆ మినిస్టర్‌ను చూడడం జరగలేదు పైగా జిల్లాలోవున్న అధికారులంతా రెవిన్యూబోర్డు సభ్యుని వెనక వున్నారుతప్ప మినిస్టర్‌ను చూసిన పాపాన పోలేదు ఈ విధంగా యీ రెవిన్యూబోర్డు మెంబర్సును మన ప్రభుత్వమే ఏర్పాటుచేసింది, వారికి యీ అధికారాలు మన ప్రభుత్వమే యిచ్చింది ఇంకొక సంఘటనకూడా చెబుతాను ఈనాడు జిల్లాలలో కరువుపరిస్థితులున్నాయి రెవిన్యూబోర్డు సభ్యులు కొన్ని జిల్లాలు పర్యటించారు మంత్రులుకూడా వెళ్ళారు కాని, యీ మంత్రులు నామకః వెళ్ళినట్లుగావుందేగాని వారు చెప్పింది రెవిన్యూబోర్డు మెంబర్సు విన్నదిగాని అంగీకరించించిగాని లేదు ఈ విషయమై మంత్రివర్గం ఏమైనా చర్య తీసుకుంటుందా? అంటే, అదేమీలేదు వారు చేతులుకట్టుకుని కూర్చున్నట్లుగా వుందిగాని, వీరిపై ఎలాంటి చర్య తీసుకునే పద్ధతి లేదు ఈ పద్ధతి మార్చాలి ఈ పద్ధతి మార్చాలంటే రెవిన్యూబోర్డు రద్దు కావలసిందే, ఇప్పుడు రెవిన్యూబోర్డును రద్దు చేస్తే తరువాత ఏమిచేయాలి అలు దీనిని ఎట్లా రద్దు చేయాలి? వీరిని ఏమి చేయాలి? అని అడుగుతున్నారు మార్గం కావాలంటే కష్టంకాదు ఈ హౌస్‌నుంచే అన్ని పార్టీల ఎం ఎల్ ఏస్‌తో కమిటీ వేయండి మార్గం మేము చూపిస్తాం లేకపోతే, యునానిమస్ రిజల్యూషన్ కావాలంటే అందుకు లెజిస్లేటర్సు సిద్ధంగావున్నారు, ఇక్కడ రిజల్యూషన్ పాస్‌చేసి బోర్డు రద్దు చేయవచ్చు ఈ రెవిన్యూబోర్డు- 'it is incompatible with the spirit of democracy కరడుగట్టిన బురోక్రటిక్ వ్యవస్థకు యిది మారుపేరుగా కనిపిస్తున్నది ఈ సీనియర్ ఆఫీసర్సు హైదరాబాదులో గవర్నమెంటుయొక్క శిఖరాగ్రంపై కూర్చున్నారు Let them go to districts, or let them be in departments Seniority should not be the counter - productive కరప్షన్

పోవడానికి, డిలేస్ తగ్గడానికి, డెవలప్ మెంటల్ యాక్టివిటీ సక్రమంగా జరగడానికి, మనకు వారియొక్క అనుభవం తోడ్పడనప్పుడు వారి సర్వీసెస్ మనకు ఎందుకూ ఉపయోగ పడనప్పుడు. వారి సర్వీసెస్ మనం ఎందుకు వుంచుకోవాలో అర్థం కావడంలేదు ప్రెసిడెంటుయొక్క పరిపాలనలో చూస్తే ఈ పీపుల్స్ రెప్రజెంటేటివ్స్ యొక్క పాప్యులారటీ మరింత అధ్వానంగావుంది డెమొక్రటిక్ మెషనరీ వీరికి ఏమాత్రం తక్కువలేదు రెవిన్యూబోర్డుగురించి, సభ్యులగురించి మేము చెప్పడమేకాదు మంత్రులవిషయంకూడా చూస్తే ఈ రెవిన్యూబోర్డు సభ్యులతో పేచీ ఎందుకులే అని వారిని మంచి చేసుకునే స్థితికి మంత్రివర్గం దిగజారిన సందర్భాలున్నాయి పేర్లతోసహా, సందర్భాలతోసహా, సబ్జెక్టుతోసహా చెప్పడానికి సిద్ధంగావున్నాము కాని, టైముచాలదు కాబట్టి ఆ వివరాలలోకి పోవడంలేదు ఈ సందర్భంలో, ఒకటిమాత్రం చెబుతాను ముఖ్యమంత్రిగారు ఈనాడు ఎం ఎల్ ఏస్‌తో అధికారులతో సమావేశాలు జరుపుతున్నారు ఇది అభినందించదగిన విషయం దీని ఫలితాలు ఎలావుంటాయో ముందు ముందు వేచిచూడాలి

ఇంక బంజరుభూముల విషయమున్నది, 29 లక్షల ఎకరాల బంజరుభూమి ఎంచారు 12 లక్షలమంది హరిజనులకు, మొత్తం హరిజనులకు ఈ భూమియిస్తే ఒక సమస్య పరిష్కారం అయ్యేదేమో, కాని, సమస్యను మొత్తం పరిష్కరించే విధంగా చర్యలు ఏనాడు తీసుకోవడంలేదు ఈనాడు దున్నేవాడికి, రైతుకుటుంబాలకు భూమి యివ్వడం జరగడంలేదు దున్నేవాడికి భూమిహక్కు వుండాలని అంటూనే దున్నలేనివాడికి భూమియివ్వడం జరుగుతున్నది అందువల్ల, వారు ఆ భూములను దున్నకుండా అమ్ముకుంటున్నారు వారి చేతినుంచి యింకొకరిచేతికి, వారినుంచి యింకొకరికి పోతున్నది తప్ప, ఆ భూములు సాగులోకి వచ్చి ఆహారోత్పత్తికి వుపయోగపడడంలేదు నేను ఒక ఉదాహరణ చెబుతాను ఇందులోవున్న ఈ లెకూనాను తీసుకుని కొల్లేరు తాలూకాలో 99 సంవత్సరాలు లీజుకు తీసుకుని మార్టిగేజ్ చేసుకుంటూవుంటే గవర్నమెంటు ఏమిచేస్తున్నది ? పట్టా కాన్సిల్ చేస్తే రద్దు అవుతుందో, లేదో తెలియనిపరిస్థితిలో వున్నాం

ఇంక, రైతులకు పాస్‌బుక్స్ గురించి చాలమంది సభ్యులు చెప్పారు రైతు అడుగుతున్నది ఏమిటి ? నాకు వున్నభూమి ఎంత ? నేను ఎంతశిస్తు కట్టాలి ? నాకు ఒక కాగితం యివ్వండి అని అడుగుతూవుంటే ఈనాటికికూడా అది చెయ్యలేని పరిస్థితిలోవున్నాం ఇది ఉద్దేశపూర్వంగానే చెయ్యడం మానివేస్తున్నారా ? అనేది అర్థంకావడంలేదు

సివిల్ సప్లయిస్‌కు సంబంధించి ఒకవిషయం చెప్పాలి ఆంధ్రరాష్ట్రం అన్నపూర్ణ, ప్రజలుమాత్రం పరమదరిద్రులుగా వున్నారు మనది సర్‌ప్లస్‌రాష్ట్రం. ఇతరరాష్ట్రాలకు బియ్యం ఇస్తున్నాం కావలసిన యితర సరుకులు యిస్తున్నాం కాని మనవద్దమాత్రం ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి సర్‌ప్లస్ రాష్ట్రం అయివుండి మనదగ్గర ధరలుపెరగడం సరికాదు డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లో లోపంవుంది దాచేది, దోచేది ధనికుడు, వారిని చెకప్ చేయనంతకాలం

ఇది కంట్రోలు చేయడంకష్టం అంతవరకూ యిది ఇట్లాగే జరుగుతూఉంటుంగని మనవిజేస్తున్నాను

ఇకపోతే అర్బన్ సీలింగ్ విషయంలో ఒకటి సభాదృష్టికి తీసుకురావాలి అర్బన్ సీలింగ్ యాక్టు తీసుకువస్తామనిచెప్పారు ఇది అసలు తెస్తారా ? అయితే ఎప్పుడు తెస్తారు ? ఒక అభిప్రాయమైనా వుందా ? ఒక సెంటు భూమికూడా అమ్ముకోడానికి వీలులేకుండా ఆర్డరు వేశారు కాని, అర్బన్ సీలింగుమాత్రం తీసుకురావడంలేదు వారక్కడ అమ్ముకోవడంగాని, కొనుక్కోవడంగాని చేయడానికి వీలులేని స్థితిలో వున్నారు దీనిని వెంటనే తేల్చవలసిన అవసరమున్నది

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషను విషయంచెప్పాలి సీలింగు యాక్టు రాకముందు, చాలామంది స్టాంపుస్కొని సిద్ధంగా వుంచుకుని, రిజిస్ట్రారు ఆఫీసులో దాఖలుచేసినవారు వున్నారు మూడెకరాలవారు, రెండెకరాలవారుకూడా వున్నారు ఈ ఎలియనేషన్సు వస్తే సీలింగు తగ్గుతుందని అనుకున్నారు అది జరగలేదు ఎడ్వాన్సెస్ తీసుకున్నవారున్నారు ఈ విషయాలన్నీ ప్రభుత్వం దృష్టిలోకి తీసుకుని, తగుచర్యలు వెంటనే తీసుకోవలసిన అవసరమున్నదని తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను తరువాత, లాండ్ సీలింగు విషయంలో ముందు బినామీ ట్రాన్సాక్షన్స్ రద్దుచేయవలసిన అవసరం ఎంతయినా వున్నది లేకపోతే భూసంస్కరణలు విఫలమవుతాయి ఈనాడు నాలుగైదు లక్షల ఎకరాలున్నది అంటారు, కాని తీరా అమల్లోకి వస్తే వేలలోకూడా ఈ ఫిగర్ వుండదు పంచడానికి ఒక్క ఎకరంకూడా మిగలని పరిస్థితి వస్తుంది అందువల్ల, ముందు బినామీలు రద్దుచేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని విజ్ఞప్తిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను

شری سلطان صلاح الدین اویسی ( یاقوت پورہ ) مسٹر اسپیکر سر - اسوقت جو ڈیمانڈس ہمارے سامنے پیش کئے گئے ہیں اس تعلق سے بعض باتیں ایسی ہیں جن پر اس ایوان میں غور کرنے کی ضرورت ہے - سب سے پہلے میں سیول سپلائیز کے مسئلہ کو لیتا ہوں - اسبارے میں میں اتنا کہونگا کہ چیف منسٹر صاحب نے ایک اعلان کیا ہیکہ ایک روپیہ چالیس پیسے فی کیلو سے چاول سربراہ کرینگے - لیکن میں یہ پوچھنا چاہتا ہوں کہ آپ اسمبلی میں تو یہ اعلان کرتے ہیں کہ اس قیمت پر چاول دیا جائے گا مگر راشننگ کی دکانوں پر کہیں بھی ایک روپیہ چالیس پیسے کی نرخ سے چاول فروخت نہیں ہورہا ہے - لوگ راشننگ کی دکانوں پر دریافت کرتے ہیں تو وہ کہتے ہیں کہ اسکے کوئی احکام نہیں ہیں - اس سے لوگوں کو تکلیف ہو رہی ہے - 10 40 a m.

دوسری طرف آپ کہتے ہیں کہ ہم کرپشن کو ختم کرنا چاہتے ہیں - ایسے دکانات بتائے جہاں پر کرپشن ہو رہا ہے - پبلک اسکو بتلائی ہے - مثال کے طور پر چھاونی نادر علیبیگ اور مادنا پیٹھ میں جہاں لوگوں نے بتلایا کہ فلاں

فلاں دکان پر کرپشن ہو رہا ہے تو حوالے نادر علی بیگ میں بیس دکانیں بند کردیگئیں ۔ لیکن آج تین دن ہو رہے ہیں کوئی دوسری دکان نہیں کھولی گئی ۔ لوگوں سے کہا گیا کہ آپ سوپر بازار جائیے ۔ وہاں صبح سے شام تک پورا دن رائیگاں جاتا ہے پھر بھی چاول نہیں ملتا ۔ اسطرح کی بد نظمی کا تدارک ہونا چاہیے ۔ یہ حرکت کسطرح ہو رہی ہے ملک نے اتنا نقصان ہوتی جارہی ہے ۔ یہ ٹھیک بات نہیں ہے ۔ سٹی میں جھونپڑیوں میں رہنے والے لوگ ہیں ۔ انکے لیے شہر کے باہر تک کا انتظام نہیں ہے ۔ انکے لیے دل نہیں لگائے جائے اور یہ راشننگ کی دکانات ہیں ۔ میں چاہونگا کہ ایک لئے ان چیزوں کا انتظام کیا جائے۔

اسکے علاوہ انڈوومنٹس کے تعلق سے یہ ہے کہ وہاں کسی دوسرے فرقہ کے ایک مدد گار کو بھی نہیں رکھا جاتا تو پھر مکہ مسجد کو ہندو انڈومنٹ کے تحت رکھنا کیا عقلمندی کی بات ہے ۔ لہذا اسکو مسلم وقف بورڈ کے تحت دیا جائے ۔ چونکہ اب وقت کم ہے اور ایک محترمہ کرسی صدارت پر ہیں اسلیے عورت کا احترام کرتے ہوئے مجھے بہت سی چیزوں سے خاموشی اختیار کرنا پڑ رہا ہے ۔

* శ్రీ వై. సత్యనారాయణ (కామారెడ్డి) — అధ్యక్షా, నేను యీ డిమాండ్సును బలపరుస్తూ కొన్ని విషయాలను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను 1968 వ సంవత్సరంలో హైకోర్టువారు జాగీరిషిం సేల్సు టాక్సు కలెక్షను విషయంలో 10 వేల రూపాయల లోపు టర్నోవరు ఉన్నట్లయితే వసూలు చేయకూడదు అని జడ్జిమెంటు ఇచ్చారు కాని ఆ తరువాతకూడా మా కామారెడ్డి నియోజకవర్గంలో జాగీర్లపై దాదాపు 18–20 లక్షల రూపాయలు 68 నుంచి 70 వరకూ వసూలు చేయడం జరిగింది సేల్సుటాక్సు అనకుండా మినహాయింపు కాలాగారం అని వసూలు చేశారు రైతులకు ఆ డబ్బు తిరిగి ఇవ్వబడలేదు ఈ విషయంలో ఆర్థిక మంత్రిగారు 16-4–74 న ఏజెంట్సును, రైతుల రిప్రజెంటేటివ్సును అధికారులనూ పిలిపించి సమావేశం ఏర్పాటు చేశారు ఆ సమావేశంలో ఏమి నిర్ణయించారో ఇంతవరకూ తెలియతేదు ఇది పేద రైతాంగానికి సంబంధించిన 18–20 లక్షల రూపాయల పెద్ద మొత్తం కరువు కాటకాలున్న యీ రోజులలో యీ డబ్బు వాడికి తిరిగి యిచ్చేస్తే బాగుంటుంది ప్రభుత్వం అసెంబ్లీ ద్వారా ఒక కమిటీని వేసి ఇల్లీగల్ కలెక్షన్సు ఎంత ఉన్నాయో చూసి ఆ డబ్బు ఆరైతులకు ఇచ్చేటట్లు చేయాలని కోరుతున్నాను అక్రమంగా వసూలు చేస్తున్న సేల్సుటాక్సును రైతులకు తిరిగి ఇప్పించడానికి మార్కెటు కమిటీ యాక్టులో ప్రొవిజను లేదు ఆ డబ్బు తిరిగి ఇప్పించడానికి యాక్టులోని సెక్షను 17 ను సవరించాలని కోరుతున్నాను కామారెడ్డి ప్రాంతములో ఈ ఏజెంట్సు యీ డబున్బు దుర్వినియోగం చేస్తూ గవర్నమెంటుకు వ్యతిరేకంగా జులూసు తీయించడం, రైతులకు డబ్బు తిరిగి ఇవ్వాలని ఆర్డర్సు వస్తే సేల్సుటాక్సు రిటరన్సు కాన్సిల్ చేయించడం-కమర్షియల్ టాక్సు ఆఫీసర్సుకు చెప్పి కాన్సిల్ చేయించడంకూడా జరిగింది ప్రభుత్వం ఈ విషయంలో గట్టి చర్య తీసుకొని రైతాంగానికి డబ్బు ఇప్పించాలని కోరుతున్నాను

ఎండోమెంట్సు విషయంలో కామారెడ్డిలో 5-6 లక్షల రూపాయల విలువ గల ధర్మశాల భవనం వున్నది దానిని 25-26 సంవత్సరాల క్రిందట కట్టారు. అది ప్రజల చందాల ద్వారా నిర్మించబడింది సేల్సుటాక్సు కలెక్షను చేసిన వర్తక సంఘము వారి అధీనములో యీ బిల్డింగు పెట్టుకున్నారు దానిని ఎండోమెంటులో రిజిస్ట్రేషను చేయించడంకూడా జరిగింది కాని కమిషను ఏజంట్సు హైకోర్టుకు పోయి స్టే తెచ్చుకోవడం జరిగింది ఎండోమెంటు డిప్యూటీ కమీషనరు దగ్గర రెండు సంవత్సరాలనుంచి ఆ కేసు పెండింగుగా ఉన్నది దానిని పోస్టుపోన్ చేసుకొంటూపోతున్నారు. కారణం తెలియదు ఆ డబ్బు సేల్సు టాక్సు దుర్వినియోగం చేసి కోర్టునుండి స్టే ఆర్డరు తెచ్చుకోవడం-డిపార్టు మెంటులో కూడా రెండు సంవత్సరాలనుండి కేసును పెండింగులోనే ఉంచడం ఎందుకో అర్థంకావడంలేదు ప్రభుత్వం తగు చర్య తీసుకోవాలని కోరుతూ నేను విరమిస్తున్నాను

శ్రీ వి నాగేశ్వరరావు —అధ్యక్షా రెవెన్యూ, పౌర సరఫరా దేవాదాయ డిమాండ్లను పరిశీలించినమీదట మీద్వారా ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇవ్వాలనే ఆలోచన కలిగింది రెవెన్యూ డిపార్టుమెంటు అంటెనే క్రింది నుంచి పైవరకూ లంచగొండి డిపార్టుమెంటు దీనికి వేరే పేరు లేదు. గ్రామాధికారినుంచి రెవెన్యూ డిపార్టుమెంటులో పైన ఎంతవరకు వున్నారో వారందరికీ కూడా ఒక పద్ధతి వ్యవహారం లేదని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను కొన్ని విషయాలను వాస్తవంగా సవరించడానికి వీలుందా, వీలు లేకపోతే ఏమి చేయాలి అనే ఆలోచన వచ్చినప్పుడు-ఇందులో ఎదుగూ బొదుగూ లేని ఉద్యోగస్తులున్నారు నిత్యజీవితావసర ధరలు బాగా పెరిగిపోయి జీవితాలు గడపడమే కష్టంగా తయారయిన తరువాత గ్రామాధికారికి కేవలం 85 రూపాయలిచ్చి బ్రతకమంటే నీతిగా బ్రతకడం చాలా కష్టమైన విషయం. పేరు కస్తూరివారు ఇంట్లో ఏదో వాసన అన్నట్లుగా గ్రామాధికారికి అన్ని అధికారాలూయిచ్చామనడం జీతం మాత్రం 30-35 రూపాయలే నిర్ణయించడం, దానితో వారు బ్రతకడం కష్టమైపోయి లంచాలు తీసుకోడానికి తయారవుతున్నారు మొట్టమొదట గ్రామాధికారులకు వేతనాలు పెంచకపోతే యీ లంచగొండితనము యీ విధంగా పెరిగిపోతుందనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను ఈనాడు యీ ప్రభుత్వ యంత్రాంగములో యీ గ్రామాధికారులు రెండవది. పోలీసులు — సామాన్యంగా వీరే ప్రభుత్వాన్ని నిలిపేవారు. పోలీసు కానిస్టేబిల్సుకూ రెవెన్యూ డిపార్టుమెంటులోని విలేజి ఆఫీసర్సుకూ ఎప్పుడో బ్రిటిషు ప్రభుత్వంవారు నిర్ణయించిన జీతాలే తప్ప ఏమీ పెంచలేదు వీరి జీతాలు పెంచకపోతే ఇబ్బందులలో వుండి లంచగొండితనం పెరుగుతున్నదని మనవి చేస్తున్నాను ఈ శాఖలో 10-50 a.m
చాలా అవకతవకలు, జాప్యాలు జరుగుతున్నాయి ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయి మనం సామ్యవాదం గురించి చెబుతున్నాం కాని బంజరు భూములను పట్టాకు ఇచ్చే విషయంలో 15-20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇవ్వడంలో ఎంతో జాప్యం జరుగుతోంది క్రింది నుంచి కార్యాలయాల వెంబడి పోవాలంటే పేద ప్రజానీకానికి సాధ్యం కాదు ఒక్కొక్కడికొక్కడ బంధువులు

పెట్టుకుంటూ పోవాలి బరువులంటే తమకు తెలుసుననుకుంటాను బల్ల క్రింద ఎవరు చూడకుండా ఏదో పెట్టకపోతే తాలూకా ఆఫీసులో కాని మరెక్కడా కాని కాగితాలు కదలవు ఎకరమో అర్థ ఎకరమో పట్టా కోసం తిరిగే పేద వ్యవసాయ కూలీ బరువులు ఇచ్చుకోలేక 15-20 సంవత్సరాలుగా బి ఫారం మీదనే చేసుకుంటున్నాడు ప్రభుత్వ విధానం మారిన తరువాత కూడా బంజరు భూములకు పేదవారికి పట్టా రావాలంటే ఆలస్యం కావడం చాలా విచారంగా ఉంది గ్రామ కంఠంలో నివేశన స్థలాల విషయంలో కూడా ఇదే పరిస్థితి ఉంది ఈ విధమైన జాప్యాలు జరుగకుండా అరికట్టడం చాలా అవసరమని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను రివెన్యూ శాఖకు ఏ అధికారం ఇచ్చినా లంచగొండి తనంతో ప్రారంభం అవుతుంది కరువు అప్పులుగా ఇచ్చే తక్కావీ ఋణాలనే తీసుకుందాం రూ 100-150 లు రైతుకు ఇవ్వాలనుకుంటే అందులో సగం వరకు గ్రామాధికారికి రివెన్యూ ఇనస్పెక్టరుకు ఇతర అధికారులకు ఖర్చు ఐతేనే కాని రైతు చేతికి రాదు ఆ డబ్బు మొత్తం అంతా వడ్డీతో కట్టేసరికి రైతు పరిస్థితి మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు అవుతున్నది పెనాల్టీల విషయంలో కూడా అంతే పేద రైతాంగం సాగు చేసుకుంటున్న బంజర్లుంటాయి చెరువులో తట్టులుంటాయి ప్రభుత్వ భూములు ఉంటాయి, వాటిని సాగు చేసుకుని పిల్లలకు తిండి పెట్టుకుందామంటే 10-15 రెట్లు పెనాల్టీలు విధిస్తున్నారు వాటిని కట్టలేక క్రుంగిపోతున్నారు పేదలకు భూములు పంచుతామని అంటున్నాం పనికిరాని వేస్ట్ లాండ్ చేసుకున్నా 15 రెట్ల పెనాల్టీ విధిస్తున్నారు ప్రభుత్వం చెబుతున్న మాటలకు, విధానానికి, చేస్తున్న దానికి ఏమీ సంబంధం లేకుండా ఉందని చెబుతున్నాను ప్రభుత్వ ఆలోచనా సరళికి చెప్పే మాటలకు రివెన్యూ డిపార్టుమెంటు చేస్తున్న దానికి సంబంధం లేకుండా ఉంది నీటి తీరువు విషయంలో పంట పండేవరకు రివెన్యూ డిపార్టుమెంటు వారు ఆలోచించరు ఒక తడో రెండు తడులో ఇస్తారు వర్షాధారం వల్లనే రెండు మూడు తడులు వస్తాయి వర్షాధారం మీదనే పండించినప్పటికి రైతు బుద్ధి గడ్డి తిని ఒక తడి పెట్టుకుంటే 15-20 రెట్లు పెనాల్టీ విధించి రైతులను క్రుంగతీస్తున్నారు చవక దుకాణాల లైసెన్సు ఇవ్వడానికి కూడా లంచాలు తీసుకునే పరిస్థితి నేడు ఉంది సిమెంటు మార్కెటులో రూ 33 లు అమ్ముతున్నారు సిమెంటు పర్మిట్ల విధానం ఎత్తివేయవలసిన అవసరం ఉంది చాలినంత సిమెంటు ఫ్యాక్టరీలు తయారు చేస్తుంటే మనం పెట్టిన విధానంవల్ల రూ 16 లుండవలసిన బస్తా మార్కెటులో రూ 33 లు అమ్మే పరిస్థితి ఏర్పడింది సిమెంటు పర్మిట్ల విధానం ఎత్తివేస్తే తప్ప బ్లాక్ మార్కెటు తగ్గదని మనవిచేస్తున్నాను తిమ్మారెడ్డిగారు రివెన్యూ మంత్రిగా ఉండగా రైతులకు పాస్ బుక్స్ ఇస్తామని అన్నారు అందులో రైతుకున్న భూమి వివరాలు పూర్తిగా ఉంటాయని దానితో ప్రభుత్వం నుంచి కాని బ్యాంకుల నుంచి కాని ఋణాలు తెచ్చుకోడానికి ఎరువులు వంటివి తీసుకోడానికి సర్వవిధాలా ఉపయోగపడుతుందని చెబుతూ వచ్చారు సర్వ రోగ నివారిణివంటి ఈ పాస్ బుక్స్ ఇస్తామని గత మూడు ప్రభుత్వాలు చెబుతూ వచ్చాయి ఐతే నేటివరకు వానిని ఇవ్వలేదు వాటిని గురించి రైతులు కలలు కనడమే కాని తహసిల్దారువద్ద లంచాలు ఇవ్వకుండా రైతులకు గడవడం లేదు పాస్ పుస్తకాలు వెంటనే ఇప్పించాలని ప్రభుత్వానికి

మనవిచేస్తున్నాను ఏనాడో డివైడ్ ఐనప్పటికి జాయింటు పట్టాలవల్ల రైతులకు చాలా నష్టాలు కలుగుతున్నాయి రైతు పేరుతో పట్టా లేనందున కమర్షియల్ బ్యాంకులనుంచి రుణాలు దొరకడం లేదు రివెన్యూ బోర్డును రద్దు చేయాలని కూడా కోరుతున్నాను

శ్రీ అయ్యప్ప (వనపర్తి) –అధ్యక్షా మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్లను బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను 60 కోట్ల రూపాయిలతో 1972-73లో రిలీఫ్ కార్యక్రమం చేసినట్లు అందులో 51 50 కోట్ల రూపాయిలు కేంద్రం నుంచి వచ్చినట్లు ఇందులో చెప్పారు మొత్తం ఖర్చు చేసిన 60 కోట్ల రూపాయిలలో ప్రజలకు ఎంతవరకు అందుబాటులోనికి వచ్చిందనేది చూస్తే, నా అనుభవం దృష్ట్యా చూస్తే ఈ 60కోట్లలో సగం,30 కోట్లు, మాత్రమే అందిందని మిగతాది కంట్రాక్టర్లకు మిగతా ఖర్చులకు పోయిందని చెబుతున్నాను ఇటువంటి ఖర్చులు చేసేటప్పుడు ప్రజలకు నేరుగా అందేట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిది, మనది కూడా అప్పట్లో ప్రజా ప్రభుత్వం లేకుండె ఖర్చు పెట్టే డబ్బు ప్రజలకు అందడం లేదని నేను శరీన్‌గారి దృష్టికి తీసుకు వెళ్లాను ఆయనదానిపై పెద్దగా చర్య తీసుకోలేదు పర్ వర్క్‌కు 1000 ఘ అ లకు రు 40 లు ఇస్తారు లేబరుకు రు 2 లు రు 2-50 లు మాత్రమే ఇస్తున్నారు ఒక కూలీ 150 ఘ అ పని చేయగలడు అంటే అతనికి రు 6 లు వరకు ఇవ్వాలి కాని రు 2 లు రు 2-50 లు మాత్రమే ఇస్తున్నారు స్కిల్డ్ లేబర్ ఐతే 200 ఘ అ పని కూడా చేయగలుగుతాడు తప్పకుండా లేబరు రు 6 లు రావాలి తూర్పు గోదావరి, విశాఖపట్టణం జిల్లాలలో డ్రౌట్ రిలీఫ్ వర్క్స్ చేపట్టారు కాబట్టి ఎక్స్‌పెరిమెంటల్ బేసిస్ మీద డైరెక్టు పేమెంటు చేసేటందుకు ప్రయత్నం చేయాలి ఒక వేళ మస్టర్ రోలు పెట్టి పని చేసే రెండు మూడు రూపాయలు యిస్తే బోగస్ ఎన్‌రోల్‌మెంట్ అంటారు అట్లాకాకుండా ఒక మైలు రోడ్డు వేయడానికివర్క్ డే యూనిట్స్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది రష్యాలోను చైనాలోను ఈ పద్ధతి ఉంది ఒక మైలు రోడ్డు పని వర్క్ డే యూనిట్సుగా విభజిస్తారు ఎంత పని చేస్తే అంత డబ్బు యిస్తారు ఇకముందు అలాచేస్తే బాగుంటుందని అభిప్రాయ పడుతున్నాను సివిలు సప్లయిస్ గురించి మాట్లాడాలంటే చాలా ఘోరంగా ఉంది మనది సర్‌ప్లస్ స్టేటు అంటాం 7 లక్షల టన్నులు ప్రోక్యూరు చేశామంటాము ప్రతి రోజు ధరలు పెరుగుతున్నాయి లోపం ఎక్కడ ఉందంటే మిల్లర్సు లెవీ 50 శాతము తీసుకుని తక్కిన 50 శాతం వారి యిష్టం వచ్చిన ధరకు అమ్ముకోవచ్చునన్నాము అన్నప్పుడు ధరలు పెరగకుండా ఎట్లా ఉంటుంది ? దానిని అరికట్టాలి 50 శాతము లెవీ తీసుకున్నప్పుడు తక్కిన యాభై శాతనికి యింతకు మించి ధర ఉండ కూడదని ఫిక్సు చేసి సీలింగు పెట్టాలి అప్పుడే ధరలను అరికట్టగలుగుతాము ఫెయిర్ ప్రయిస్‌షాప్స్ వల్ల ఎంతమంది కూలి జనానికి ధాన్యం యివ్వాలో నిర్ణయించుకున్నాం అంతమందికి అందుబాటులో రావడం లేదు లేబరు యిండస్ట్రీస్ ఉన్నాయి విజయవాడలోను, విశాఖపట్టణంలోను ఉన్నాయి వారికి ఏమి చెప్పాలంటే 300 రూపాయలు జీతం ఉన్నవానికి 150 రూపాయల విలువైన ధాన్యం యిచ్చి తక్కినది డబ్బు రూపంలో యివ్వాలని చెప్పాలి అలా చేస్తే ధాన్యం ధరల పెరుగుదలవల్ల కూలీలకు యిబ్బంది ఉండదు ఫెయిర్ 11-00 a m

ప్రయిస్ షాప్స్‌కి యివ్వకుండా ధాన్యం ఇండస్ట్రీకే యిచ్చే కార్మికులకు జీతంలో సగభాగం ధాన్యరూపంలో యివ్వాలని చెబితే న్యాయం జరుగుతుందని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ డి వెంకటేశం — అధ్యక్షా దాదాపు 5 డిమాండ్సు పెట్టి దాని పైన మాట్లాడడానికి చాల తక్కువ టైము యిస్తున్నారు చాలదు, వ్యవధి ఎక్కువ యివ్వాలని ప్రప్రథమంగా మనవిచేస్తున్నాను రివిన్యూ డిమాండు పెట్టారు దానిలో ఫస్టు పేరాలో చెప్పారు 71 నుంచి 74 వరకు క్షామం ఉందని ఒప్పుకుంటున్నారు 60 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టామన్నారు సంతోషమే కాని 1973–74 లో విశాఖపట్టణం శ్రీకాకుళం, తూర్పు గోదావరిజిల్లాలలో డ్రాట్ యఫెక్టెడ్ ఏరియాస్‌లో లోన్సు యిచ్చామని చెప్పారు లాస్టు పేరాలో చివరకు it is stated 'Chittoor District is in the grip of famine and the situation is being watched' ఫేమిన్ వస్తే నెసిసరీ స్టెప్స్ తీసుకుంటామనే బదులు ఫేమిన్ రాకముందే కరువు రాకుండా ఉండడానికి తగిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను సీలింగ్ ఆన్ అగ్రికల్చరల్ హోల్డింగ్స్ 9వ షెడ్యూలులో ఇన్‌క్లుడ్ కావాలి కాన్‌స్టిట్యూషను అమెండు కావాలని కోరుతున్నారు అర్బన్ సీలింగు గురించి ఎంత ప్రచారాలుచేసినా ప్రస్తుతానికి అమలు జరగలేదు లాండ్ సీలింగు ఆక్టు చేశాము దానిప్రకారం 10 ఎకరాలు డబుల్ క్రాప్ వెట్ లాండుకంటె మించి ఉండ కూడదని ఉంది అదే ప్రకారం అర్బన్ సీలింగు ఆక్టును తయారు చేయాలని మనం సెంట్రల్ గవర్నమెంటుకి రికమెండు చేయాలి 10 ఎకరాలు పొలం ఉందనుకోండి ఎకరం 25 వేల రూపాయలు ఖరీదు చేస్తే పది ఎకరాలకు రెండున్నర లక్షల విలువ ఉంటుంది పట్టణాలలో అంతకు మించి ఆస్తి ఉండకూడదనే విధముగా అర్బన్ సీలింగు ఆక్టును చేవలసినదిగా సెంట్రల్ గవర్నమెంటుకు రికమెండు చేయవలసినదిగా కోరుతున్నాను అసైన్‌మెంటు ఆఫ్ లాండ్స్ 1971 లో సూర్యనారాయణరాజుగారు అటవీశాఖా మాత్యులుగా ఉన్నప్పుడు ఫారెసులాండు చూపించాము అక్కడ ఫారెస్టు లేదు ఏమీ లేదు రిజర్వులైన్సు పెట్టారు అటువంటి భూములను సాగుచేసుకొన డానికి పేదలకు యిస్తే బాగుంటుంది కలెక్షన్ ఆఫ్ లాండు రివిన్యూ 1973 వరకు ఫ్యామినే అన్నారు 1974 లో పంట పండిందన్నారు బకాయీలు రైతుల దగ్గర వసూలు చేశారు 30–6–74 దాటితే పీనల్ యింటరెస్టు వేస్తామన్నారు వచ్చే ఫసలీవరకు గడువు పెంచి పీనల్ యింటరెస్టును వెయివ్ చేయాలని కోరుతున్నాను అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్సు ఏమాత్రం తీసుకోలేదు గ్రామాధికారుల జీతం చాలా తక్కువ గ్రామాధికారుల పోస్టులను అబాలిష్‌చేసి నాలుగైదు విలేజిలకు ఒక రివిన్యూ యినస్పెక్టరును పెట్టి కలెక్షన్సు చేస్తే బాగుంటుంది ఈ ప్రతిపాదన అమలు చేయాలి లాండ్ రివిన్యూ యితర రష్ట్రాలతో అబాలిష్ చేశారు ఇక్కడ కూడా చేయాలి పట్టాదారు-కం-పాస్‌బుక్సు పొజిషన్ తేలలేదు రిజిస్ట్రేషను డిపార్టుమెంటులో వాల్యుయేషను కోసం కొంచెం స్టాఫ్ పెట్టారు వాల్యుయేషను రివిన్యూ లెక్కలలో ఎంత, లాండ్ మార్గేజి బ్యాంకులు ఎంత వాల్యుయేషను చేశారో

తెలియడం లేదు అయోమయపరిస్థితి ఉందని గమనించాలని కోరుతున్నాను కమర్షియల్ టాక్సెస్ ఎ సి టి వో వస్తున్నారంటే అంగళ్లు మూసివేస్తారు మామూళ్ల పద్ధతి ఎక్కువగా ఉంది తొలగించాలి సేల్సు టాక్సు ఎప్పుడు యింట్రొడ్యూస్ చేశారు ? ప్రొహిబిషను యింట్రొడ్యూసు చేసినప్పుడు సి రాజగోపాలాచారిగారు సేల్సు టాక్సు యింట్రొడ్యూస్ చేశారు ప్రొహిబిషన్ స్క్రాప్ చేశారు కాని సేల్సు టాక్సు స్క్రాప్ చేయలేదు భూతలింగం కమిటీ సేల్సు టాక్సుమీద ఇచ్చిన రిపోర్టు ఆధారంగా చేసుకుని ఫిబ్రవరి, 1974 లో చట్టం సవరించబడినది. సేల్సు టాక్సు అడ్వయిజరీ కమిటీ సీల్సు, నిరోధ్ తప్ప తక్కిన అన్నింటిపైన సేల్సుటాక్సు వేశాము చేతివృత్తులు గనీ అయిల్, హ్యాండ్ ప్రెస్డ్ ఆయిల్ మొదలైన చేతివృత్తుల మీద సేల్సు టాక్సు తీసివేయండి సివిల్ సప్లయిస్ బెల్టు ఏరియాస్‌లో ప్రపంచంతో ఏమీ సంబంధం లేకుండా పోయింది కావాలని చెక్ పోస్టులు పెట్టారు రాష్ట్రం అంతా ఫ్రీజోను బెల్టు ఏరియా 10 మైళ్ల విస్తీర్ణం ఉంటుంది అక్కడ కిరసనాయిలు లేదు గోధుములు లేవు చక్కెర లేదు ఫ్రీమార్కెట్టులో రావలసి ఉంటుంది అక్కడ మిల్లరు రేటుకి రిటేలు రేటుకి లెక్కవేస్తే పదింతలుంటుంది కాబట్టి బెల్ట్ ఏరియాస్‌ను ఫ్రీ జోన్సుగా చేయాలని కోరుతున్నాను రైస్ రీటెయిల్ సెల్లర్సు లెవీ పెట్టారు అది పొరపాటు ఈ ట్రేడును నేషనలైజు చేయాలి ఫ్రీ జోనుగా రికమెండు చేయాలి రిలిజియస్ ఎండోమెంట్సుకు గవర్నమెంటుకు ఖర్చు లేదన్నారు చాల మంచిది దేవాలయాల భూములను ట్రస్టు బోర్డు స్వాహా చేస్తున్నారని గమనించడం లేదు తిరుపతి దేవస్థానానికి సంబంధించిన చంద్రమౌళిరెడ్డి రాళ్లను సానబెట్టడానికి బొంబాయి తీసుకువెళ్లారు ఎంత విలువైన డైమండ్సో తెలియ లేదు గోల్డు ప్యూరిఫికేషనుకోసం ఎన్ని కిలోలు తీసుకుని పోయారో లెక్కలున్నాయా అని అడుగుతున్నాను

కాని అక్కడ జరిగిన తతంగము తెలుసు వాపసు ఎంత వచ్చినది అనే 11-10 a m.
దానిని అడిగేవారు లేరు ఎక్కువ ఆదాయము వస్తే యాత్రికుల సౌకర్యార్థము ఖర్చుపెడతాము అన్నారు తిరుపతిలో 26 మార్చినాడు బస్సు ప్రమాదము జరిగి నిజామాబాద్‌నుంచి వెళ్లిన యాత్రికులు చనిపోవడం జరిగింది మంత్రిగారు 28 వ తేదీన అక్కడకు వెళ్ళడం జరిగింది దారిలో కాళహస్తిలో కాళహస్తీశ్వరుని చూసుకొని, వారి వరప్రసాదముతో చనిపోయినవారిని బ్రతికించడానికి తిరుపతికి 28 వ తేదీనాటికి పోయారు హాస్పిటల్‌లో వున్నవారిని చూశారు చని పోయినవారి కుటుంబాలకు 500 రూపాయల చొప్పున గ్రాంట్ చేశారు 500 అడుగున లోతులో పడిపోయిన బస్ ఏమైపోయినదో తెలియదు జీర్ణోద్ధరణ అని చెప్పారు మన రాష్ట్రములో వున్న స్థితి అట్లాగే వుంది కాని అమెరికా లోని టెంపుల్‌కి 6 లక్షలు ఇచ్చారు మద్రాసులోని సత్రానికి 3 లక్షలు యిచ్చారు ఇక్కడ బోగస్ డిమాండ్స్ పెట్టి మమ్ము ఆమోదించాలని అడుగు తున్నారు మిరాసీదారులు పోలేదు కాని లడ్డు 3 రూపాయలకు అమ్ము తున్నారు లడ్డు ఖరీదును తగ్గించడానికి ప్రయత్నిస్తే బాగుంటుంది

శ్రీమతి యన్ విజయలక్ష్మి (తుని) — అధ్యక్షా, సభానాయకులు ప్రవేశ పెట్టిన రెవెన్యూ డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలను ప్రభుత్వదృష్టికి తీసుకురాదలచినాను అనావృష్టి ప్రాంతాలలో సౌకర్యార్థము మన ప్రభుత్వము ఎన్నో సహాయ కార్యక్రమాలను తీసుకొన్నట్లు బడ్జెటులో చూపించారు చాల సంతోష దాయకమైన విషయము కాని శ్రీకాకుళం, విశాఖపట్టణము జిల్లాల గ్రాంట్లతో మా తూర్పు గోదావరిజిల్లా గ్రాంట్లను పోల్చిచూస్తే ఎంతమాత్రము సమంజసముగా లేదనిపిస్తోంది మా తూర్పుగోదావరి జిల్లాలోకూడ క్రానిక్ డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాస్ అప్ లాండ్స్ ఏరియాస్ చాలవున్నవి అక్కడి పరిస్థితి విశాఖపట్టణం జిల్లా పరిస్థితికి ఏమాత్రము తీసిపోదు మా జిల్లాకు కూడ ఈ గ్రాంట్లను కొంచెము ఎక్కువ యిప్పించాలని కోరుతున్నాను మృగసిర చూశాము, ఆరుద్ర చూశాము పునర్వసులో వర్షాలు పడతాయో లేదో తెలియదు ప్రకృతి కరుణా కటాక్షముల మీద ఆధారపడి వున్నాము ప్రభుత్వము కూడ కొంచెము కటాక్షించాలని మనవి చేస్తున్నాను భూమి శిస్తు బకాయీల చెల్లింపుకు 30-6-74 వరకు టైము యిచ్చినట్లు ముఖ్యమంత్రిగారు ఇదివరకు చెప్పారు ముఖ్యమంత్రిగారు చాల ఉదారముగా ఆలోచించి, ధర్మ సంస్థాపనా యోగ్యత కలవారు కాబట్టి డిసెంబరు వరకు పొడిగిస్తామని చెప్పినట్లుగా వార్తాపత్రికలలో చూశాము చాల సంతోష కరమైన విషయం రైతుల తరపున కృతజ్ఞతాభివందనాలు ముఖ్యమంత్రిగారికి తెల్పుతున్నాను వెంటనే ఆర్డర్స ఇష్యూ చేయాలని కోరుతున్నాను గ్రామాధికారులకు కరువు భత్యము క్రింద 5 రూ లు హెచ్చించామని చెప్పారు ఇప్పటికైనా వారిని గుర్తించినందుకు సంతోషము వారికి ఇది ఏమాత్రము చాలదు కరప్షన్ ని ఎంకరేజి చేయకుండా డిస్కరేజ్ చేయాలంటే వీరియొక్క పే స్కేల్సును పెంచవలసిన బాధ్యత ప్రభుత్వముపైన వుంది గవర్నమెంటు ఉద్యోగులుగా వీరిని ట్రీట్ చేసి పే స్కేల్స యిప్పించాలని కోరుతున్నాను టాంక్ బెడ్ ఏరియాస్ మా ప్రాంతములో చెరువు గర్భాలను సేద్యము చేసుకొనే రైతులు చాలమంది వున్నారు వారు భూమి లేని వారై వుంటారు వీరిపైన రెవెన్యూ డిపార్టుమెంటువారు ఎక్కువ పెనాల్టీలను వేయడం జరుగుతున్నది ఆజుబాజుకి చెందిన డ్రై రేటు విధించడము కాకుండా 10 రెట్లు, 15 రెట్లు పెనాల్టీలు వేస్తున్నారు చెరువులలో నీరు లేనపుడు సాగు చేసుకొంటూ వుంటారు వేరుసెనగ, నువ్వు మొదలైన మెట్ట పంటలు పండించుకొంటారు రామచంద్రా రెడ్డిగారు రెవిన్యూ మంత్రిగా వుండగా ఒక జి ఓ ని ఇష్యూ చేశారు ఆ ప్రాంతానికి చెందిన డ్రై రేటు కలెక్టు చేయాలని, పెనాల్టీస్ ఎక్కువ వెయకూడదనివుంది రెవన్యూ డిపార్టుమెంటు దానిని అనుసరించక పెనాల్టీలు వేస్తున్నారు ఆ జి ఓ ని ఫాలో అవాలని మనవి చేస్తున్నాను పట్టాల విషయము నేను ఇక్కడకు వచ్చినప్పటి నుంచి చెబుతున్నాను కోన బెల్ట్ వుంది అక్కడ మత్స్య పారిశ్రామికులు, యాదవులు వున్నారు వారు ఎంతో కష్టపడి ఇసుక తిన్నెలలో వ్యవసాయము చేస్తున్నారు ఇప్పటికీ వారిని గుర్తించి వారికి పట్టాలను మంజూరు చేయలేదు కాలయాపన చేయకుండా వెంటనే పట్టాలు మంజూరు చేయాలని మనవిచేస్తున్నాను జాయింటు పట్టాలలో ఏ పేర్లు వున్నాయో వాటిని ట్రాన్సఫర్ చేయడం జరుగుతున్నది కాని పట్టాదారులు

మారినా పట్టాలలో పేర్లు మారడము లేదు రైతులు లోన్స్ తీసుకోనాలన్నపుడు యిబ్బంది కలుగుతున్నది మా తాలూకాలో పంటలు లేకపోయినప్పటికి మూడు వంతులకు పైగా లెవీ వసూలు చేశారు, పేరుకు మాత్రము ఫెయిర్ ప్రైస్ షాప్స్ వున్నవి అవి ఫంక్షను చేయడం లేదు సఫిషియెంట్ ప్రొక్యూర్ మెంట్ అక్కడవుంది కాబట్టి ఫెయిర్ ప్రైస్ షాప్స్ ద్వారా సరఫరా చేయించాలని కోరుతున్నాను మా ప్రాంతములో వసూలు అయిన ధాన్యము డి సి యమ్ యస్ లలో వున్నప్పటికి యఫ్ సి ఐ కి ట్రాన్స్ఫర్ చేయాలి, ఫెయిర్ ప్రైస్ షాప్స్‌కి విడుదల చేయడానికి అవకాశము లేదంటున్నారు ఇంకొక ప్రాంతమునుంచి ఇక్కడకు, ఇక్కడనుంచి ఇంకొక ప్రాంతానికి తరలించడమువల్ల ట్రాన్స్‌పోర్టు ఎక్స్‌పెండిచర్ వేస్టు అవుతుంది అందువల్ల డి సి యమ్ యస్ లలో వున్న ధాన్యమును ఎక్కడికక్కడే విడుదల చేసి ఫెయిర్ ప్రైస్ షాప్స్‌కి అందించాలి అర్బన్ సీలింగ్ విషయము పట్టణ ప్రాంతాలకు, పల్లె సీమలకు తేడా లేకుండా లాండ్ సీలింగ్ చేసినట్లే అర్బన్ సీలింగును కూడ అమలు చేయాలి ఎక్కువ యివ్వకూడదని మనవి చేస్తూ శలవు తీసుకొంటున్నాను

శ్రీ జి కొండప్పనాయుడు ( కావలి ) — అధ్యక్షా, రెవెన్యూ, డిపార్టుమెంటు ఆశ్రిత పక్షపాతమునకు, లంచగొండితనమునకు మారు పేరు అని మనందరకు తెలుసు ప్రజాసామాన్యము అదే అభిప్రాయమును కలిగివున్నది అసహ్యాకరమైన, జుగుప్సాకరమైన అభిప్రాయముతో ప్రజలు చూస్తున్నారు అటువంటి ప్రభుత్వానికి రెవెన్యూ డిపార్టుమెంటు అభిప్రాయము నమ్మకము ఈ కార్య భారము రెవెన్యూ డిపార్టుమెంటులో ఎక్కువగా వుంటున్నది నిత్య జీవితావసర వస్తువులను వీరి అధికారములో వుంచి తీసుకొనవలసిన అవసరాన్ని కలుగిచేశారు కార్యభారము ఎక్కువయినప్పుడు వారి కార్యకలాపాలలో జాప్యము సహజముగా పెరుగుతుంది కలెక్టరుకు అన్ని అధికారాలను దఖలుపరిచారు ప్రతి జిల్లా అధికారిని కలెక్టరుకు పి ఎ గా వేయడం జరిగింది

(మిస్టర్ స్పీకర్ ఇన్ ది చైర్)

జిల్లా అధికారులు తమ బాధ్యతలను విస్మరించి కలెక్టరే చేసుకొంటాడు అని వారిమీదకు త్రోసివేసి వారు తప్పించుకొనడానికి అవకాశము కలుగుతున్నది పి ఎ లుగా కాకుండా జిల్లా అధికారులు తమ సొంత ఆలోచన మీద కార్యక్రమాలను చేసుకొనడానికి అవకాశము కలుగచేస్తే బాగుంటుంది కలెక్టరులయొక్క కార్యభారమును తగ్గించాలంటే జిల్లా పరిషత్తు వ్యవహారములలో వారి జోక్యమును తగ్గించి జిల్లా పరిషత్తుల సెక్రటరీలుగా ఐ ఎ యస్ వారిని వేయాలి ఇక రాష్ట్ర జనాభా చూస్తే 4 కోట్ల 35 లక్షలు వుంది 21 జిల్లాలు వున్నవి మన జిల్లా జనాభా కన్న తక్కువ జనాభా వున్న కొన్ని రాష్ట్రాలు వున్నవి 8 కేంద్రపాలిత ప్రాంతాల జనాభా 25 లక్షలు గుంటూరు, గోదావరి జిల్లా, శ్రీకాకుళం జిల్లా జనాభా కన్న తక్కువ వున్న రాష్ట్రాలు వున్నవి తూర్పు గోదావరి జిల్లా జనాభా చూస్తే కొన్ని దేశాల యొక్క జనాభా కన్న ఎక్కువ వున్నట్లు తెలుస్తుంది ఎక్కువ జనాభా వున్నప్పుడు

ఎక్కువ కార్యక్రమాలను ఏర్పాటు చేయవలసిన పరిస్థితి వుంటుంది అందువల్ల జిల్లాలను పునర్విభజన చేయడం మంచిది అని మనవి చేస్తున్నాను

11 20 a m ఇక ఒక జిల్లాకు డి ఆర్ వో కలెక్టరు ఇద్దరూ వుండటం అనవసరం పదిలక్షల జనాభాకు ఒక జిల్లానుచేసి డి ఆర్ వోలను కొత్తగా ఏర్పాటు అయ్యే జిల్లాలకు వేస్తే బాగుంటుంది

ఇక గ్రామాధికారుల విషయంలో ఎప్పుడో బ్రిటిషువారు ప్రవేశపెట్టిన పద్ధతే ఇంకావుంది పెద్ద పెద్ద భూస్వాములు, జమీందారులు వున్న కాల పరిస్థితులు వేరు అప్పుడువున్న గౌరవం ఇప్పుడు కరణాలకులేదు ఈనాడు ఎవరూ గ్రామాధికారులుగా వుండటానికి వుత్సాహం చూపడంలేదు అందువల్ల వారికి తమ పనిపట్ల అభిలాష లేకుండావుంది వారు పట్టణాలలో తప్ప పల్లెలలో వుండటంలేదు అటువంటప్పుడు చదువుకున్నవారికి ఉద్యోగ సదుపాయం కలుగచేసి ప్రభుత్వ జీతాలు అమలుచేస్తే బాగుంటుంది నిరుద్యోగసమస్యకూడా కొంత తగ్గుతుంది ప్రభుత్వానికి కొంత వ్యయమైనా పొదుపుద్వారా కొంత రాబట్టటానికి అవకాశం వుంటుంది కనుక ఇదికూడా ఆలోచించాలని మనవిచేస్తున్నాను

ఇక, ప్రతిజిల్లాకు రెండు ప్రభుత్వాలు వున్నాయి ఒకటి రివెన్యూ ప్రభుత్వం, రెండోది పంచాయితి ప్రభుత్వం బి డి వో ఒక గ్రామానికి వెడితే తహసిల్దారు అక్కడికే వస్తారు బి డి వో పంచాయితి అధ్యక్షుని ఇంట్లో దిగితే తహసిల్దారు గ్రామ కరణం ఇంట్లో దిగుతాడు ఇలా ఒకరికి ఇంకొకరికి పొంతనలేకుండావుంది. ప్రతి కార్యక్రమంలో ఇద్దరూ వుండటం జరుగుతున్నది కనుక ఈ రెంటిని కలిపి ఒక డిపార్టుమెంటుగాచేసి సమన్వయంచేస్తే బాగుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీమతి ఎస్ పగడాలు —అధ్యక్షా, మా పాతపట్నం తాలూకాలో బియ్యం దొరకడంలేదు ప్రజలు చాలా బాధపడుతున్నారు ఆప్రాంతంలో ప్రతి గ్రామంలోనూ చౌకడిపోలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను తహసిల్దారు పంచదారను సరిగా పంచడంలేదు, సరిగా పర్మిట్ ఇవ్వడంలేదు ఇదికూడా సక్రమంగా పంపిణీ చేయించాలి పాతపట్నం తాలూకాలో పేదలకు పోరంబోకు భూములకు తహసిల్దారు పట్టాలు ఇవ్వడంలేదు తహసిల్ ఆఫీసుచుట్టూ తిరగడంతప్ప పనులుమాత్రం కావడంలేదు వారికి ఆ సౌకర్యం కలుగచేయాలని, బియ్యం పంచదార మా ప్రాంతప్రజలకు అందజేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ సి హెచ్ పరశురాంనాయుడు — అధ్యక్షా, తక్కువకాలంలో ముఖ్యమైన సబ్జెక్టును ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో తమర్ని అడిగి ఈ అవకాశము తీసుకున్నాను శ్రీకాకుళం జిల్లాలో సర్వేకు సంబంధించి చాలా ఘోరమైన పొరబాట్లు జరిగి హరిజనులు రైతులు పోలీస్ స్టేషన్‌కు, సివిల్, క్రిమినల్ కోర్టులకు వెళ్లే పరిస్థితి ఏర్పడింది ఏనాడో ఎస్టేట్స్ తీసుకున్న కాలంలో సర్వేచేశారు వచ్చిరాని వాళ్ళచేత ఆనాడు సర్వేచేయించారు. ఆ భూముల్లో 60 సంవత్సరాల వయస్సుగల చెట్టువున్నాయి తోటవుంది

కంటిం స్థూలంగా [illegible] సెటిల్మెంట్లు చెప్పు [illegible] సర్వే రికార్డులో వ్రాశారు విజయనగరం [illegible] అనంతరామన్‌గారు ఎస్టేట్ మేనేజరుగా వున్నప్పుడు [illegible] పెట్టి 30 సంవత్సరాలుగా సాగుచేస్తున్న [illegible] చూపించారు పల్లపు భూములు [illegible] సాగు చేస్తున్న [illegible] రికార్డులో వ్రాశారు డిపార్టుమెంటువారు [illegible] సెక్షన్ 3 డి ఎంక్వయిరీ చేసి [illegible] భూమి [illegible] కావాలంటారు [illegible] కొట్టుకుంటున్నారు [illegible] కనుక ప్రత్యేకంగా ఒక ఆఫీసర్‌ను పెట్టి [illegible] అని మనవిచేస్తున్నాను అగ్రికల్చరల్ సీలింగ్ [illegible] చేశారు [illegible] కావాలంటే అలా పాస్ అయింది [illegible] 1972 [illegible] చేస్తామని ఆనాడు పి వి నరసింహారావుగారు ముఖ్యమంత్రిగా [illegible] చెప్పారు 1977 డిసెంబరు వచ్చినా మీరు చే[illegible] నేను [illegible] దానిని చదివివున్నాను ఆ ప్రొవిజన్సు [illegible] వల్ల [illegible] కోర్టు చక్రవలయంలో పడవేట్టుకుంటు [illegible] చేయ[illegible] మనవి చేస్తున్నాను పది ఎకరాలపైన [illegible] భూమిని [illegible] పెట్టుకొనటానికి కాని అమ్మటానికి [illegible] వారి కార్యక్రమాలన్నీ కుంటుపడుతున్నాయి [illegible] పాస్ చేసి, యాక్టు చేశారు వేయి స్క్వేర్ మీటర్స్ కంటె [illegible] అమ్మకూడదని, మునిసిపాలిటీలలో ఎది [illegible] మీటర్స్ వలయంలో సేల్ [illegible] వీలు లేదని అన్నారు అలాగవుంచి ఏదీ నిర్ణయం తీసుకోలేకుండా వున్నారు మునిసిపాలిటీలలో రైతులు, వ్యవసాయదారులు వున్నారు వారి భూములను అమ్ముకోటానికి, తనఖా పెట్టుకోటానికి వీలులేకుండా వుండటం వల్ల వ్యవసాయానికి భగ్నం కలుగుతున్నది

శ్రీకాకుళం జిల్లాలలో చౌక దుకాణాలు ప్రారంభం కాలేదు. లేబరు ఎక్కువగా వున్నచోట ఓపెన్ చేస్తామని [illegible] మా జిల్లాలలో 90 శాతము లేబర్ వున్నారు ముఖ్యముగా [illegible] పంచాయితీలన్నిటిలో చౌక దుకాణాలు ఏర్పాటుచేయాలని మనవి [illegible] సెలవు తీసుకుంటున్నాను

శ్రీమతి జె ఈశ్వరీబాయి — అధ్యక్షా ! ఈ డిమాండ్సుకు సంబంధించిన శాఖల్లో కరప్షన్ ఎక్కువగా వుంటున్నది వాటిని పరిశీలించడానికి ఒక కమిటి వేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను మినిష్టర్సుకు ఎన్నో ఎనానిమస్ లెటర్స్ వస్తున్నాయి స్టాంప్స్ విషయం చూస్తే లక్షలున్నవారు స్టాంప్స్ కొని వుంచుకొంటున్నాడు అవసరమైనవాడికి ఎక్కువ ధరకు అమ్ముతున్నాడు, అక్కడ కూడ కరప్షన్ ఎక్కువగా వుంది రిజిష్ట్రారు ఆఫీసులో ఒక డాక్యుమెంటు రిజిష్టరు కావాలంటే సబ్ రిజిష్ట్రారుకు డబ్బు ఇస్తే కాని రిజిష్ట్రేషను జరగదు ఎసైన్‌మెంటు ఆఫ్ ల్యాండ్ అన్నారు రెవెన్యూ ఆఫీసర్స్ డబ్బు ఇస్తేకాని ఎసైన్‌మెంటు చేయరు ప్రతి డిపార్టుమెంటులోనూ కరప్షను ఎక్కువగా వుంటున్నది కనుక దాని విషయంలో గట్టి చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

11 30 a m లాండు సీలింగు ఎప్పుడో రావలసింది, యింతవరకు దానిపైన యినిషియేటివ్ తీసుకోవడంలేదు కాబట్టి, I am afraid that much amount of land has been passed on to others It is hoped that the Chief Minister would impress on the Centre on the need to introduce a parliamentary legislation in the current Session of Parliament పోతే రెవెన్యూ కలక్షన్స్ వసూలు చేస్తున్నారు రైతులు వర్షాలు లేక బాధపడు తున్నారు ఒకేసారి 5 సంవత్సరాలకు సంబంధించి వసూలు చేస్తున్నారు మనము సోషలిస్టు పేటర్న్ ఆఫ్ సొసైటి మెథడ్స్‌పైన పోతున్నామంటారు రెండవ వైపున అట్లా వసూళ్ళుచేయాలని కలక్టర్లకు, తహశిల్దార్లకు చెబుతున్నారు యెల్లా రెడ్డి నా నియోజకవర్గము, కామారెడ్డిలోని 45 గ్రామాలు కూడ నా నియోజక వర్గములో వున్నాయి. ఎక్కడికి పోయినప్పటికి రైతులు ట్యాక్స్ కట్టలేని స్థితిలో వున్నారు వారిమీద భారం పెరిగిపోయింది పోతే విలేజి ఆఫీసర్లు డబ్బు తీసు కున్నా రసీదులు యివ్వడం లేదు, రైతులకు అసిస్టెన్స్ ఎంకరేజ్‌మెంటు ఇవ్వాలని కోరుతున్నాను బడ్జెటు డిమాండు చూస్తే యిప్పటి విషయము తెలిపారు గాని లాస్టు టైము డిమాండులో ఎంత యిచ్చారు, ఎంత ఖర్చు పెట్టారు, ఏమి పనులు చేశారు అనేది తెలుపలేదు, ఆ విధంగా తెలిపే ప్రొసీజరు పెట్టినట్లయితే బాగుం టుంది మనము రైతులకు, కూలీవారికి, పేదవారికి రిప్రజంటు చేస్తున్నాము, అటు వంటప్పుడు వారికి మనము ఏ విధంగా సహాయం చేస్తున్నామనేది అర్థం గాకుండా వుంది, అందుకని మంత్రులు లాస్టుటైము వారి డిపార్టుమెంటుకు యిచ్చింది వారు చేసిన పనులు యివన్నీ దృష్టిలో పెట్టుకొని డిమాండు ప్రవేశపెట్టాలని చెబుతున్నాను కమ్మర్షియల్ ట్యాక్స్ భాగము చీఫ్ మినిస్టరు గారి దగ్గర వుంది The Chief Minister has to get the report of the entire work done in the Department, its functioning, activities, complaints against them and whether the income coming is justified or we can get more if corruption is not there, etc దీని విషయములో, ముఖ్యమంత్రిగారు వచ్చేదేదో వస్తుంది అని వుండకూడదు దీనిలో టాప్ టు బాటమ్ కరప్షన్ వుంది దీని మీద 130, 140 కోట్లు రావచ్చు, అది వచ్చేలాగా ముఖ్యమంత్రి గారు చూడాలి ఆఫీసర్సు ఎసెట్సు తీయాలి ఒక్కొక్కరికి లక్షల రూపాయల బిల్డింగ్సు వున్నవి ఆస్తులు వున్నవి, బంగారం వుంది డిపార్టుమెంటును పెంచి రైతుల ప్రాణాలు తీయడం జరుగుతున్నది ఒకప్పుడు అన్నారు బ్రిటిష్‌వారు మన రక్తం త్రాగుతున్నారని యిప్పుడు మీరు ఏమి చేస్తున్నారు, ఎముకలలోని రసం తీసేస్తున్నారు డిపార్టుమెంటు మీద యాక్షన్ తీసుకోవాలి పోతే టెంపుల్స్ విషయం, అవి కండిషన్‌లో లేవు, మేనేజ్‌మెంటు సరిగా లేదు, అవి అన్ని చక్కదిద్దాలి ముఖ్యంగా తిరుపతి దేవస్థానము కూడా యింప్రూవ్ చేయాలి, అక్కడ పోలీసును గట్టిగా పెట్టాలి, రాత్రుళ్లు పోయినప్పుడు యాత్రికుల నుండి బంగారం, డబ్బు దోచుకుంటున్నారు అటువంటిది జరుగకూడదు ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి అంతేగాకుండా యాక్సిడెంట్సు జరుగుతున్నాయి మనుష్యులు చస్తున్నారు యాక్సిడెంట్సు ఎలా జరుగుతున్నవి అంటే ఏదో చెప్పి కూర్చుంటున్నారు టెంపుల్స్‌కు పోయినప్పుడు దొంగతనం ఏమిటి? అక్కడవుండే ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు మీద కంప్లైంట్సు వస్తున్నాయి ఆ విషయాలు అన్ని

చూడాలి As regards Mecca Majid and Public Gardens Mosque, it is not stated as to how much amount has been spent on maintenance and what steps have been taken to maintain these places of worship in an excellent manner, because these are the Mosques meant for the prayers of Muslims What has happened to the extension scheme to Macca Masjid and repairs? I would also like to know as to why these two Mosques have been singled out of maintenance by the Endowments Department inspite of Muslim Wakf Boards request The entire Report of the Muslim Wakf Board should have been placed on the Table of the House I also request the Minister to inform the House as to how many temples are under renovation and how many need renovation

డి శంకరయ్య (కొండపి) —అధ్యక్షా, రెవిన్యూ డిపార్టుమెంటు డిమాండు గాని దేవాదాయశాఖ డిమాండు గాని సివిల్ సప్లయిస్ డిమాండు గాని చాలా లోపభూయిష్టంగా వున్నాయని నా అభిప్రాయము ఇవి సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించే పద్ధతిలో లేవని చెప్పదలచుకున్నాను సివిల్ సప్లయిస్ చూస్తే ధాన్య సేకరణ 7 లక్షలు, అందులో కేంద్రము వాటా 3 లక్షలు. మనము వినియోగించుకునేది 4 లక్షలు, యిది చాలా తక్కువ ఈ ధాన్య సేకరణను ఎక్కువ చేసి మామూలు ప్రజానీకానికి అందుబాటులో వుండేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను చౌక డిపోల విషయము చూస్తే కొన్ని గ్రామాలలో అవి వున్నాయి, కొన్ని గ్రామాలలో లేవు ఆ వున్న గ్రామాలలో కూడా ధాన్యం లేని పరిస్థితి వుంది లేని గ్రామాలలో చౌక డిపోలు పెట్టి అన్ని డిపోలలో ధాన్యం దొరికి అందరికీ అందుబాటులో వుండేటట్లుచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను దేవాదాయాల విషయము చూస్తే, కాంప్రమైజింగ్ పద్ధతి అమలు జరుగుతున్నది, చాలా గ్రామాలలో అమలు జరగడం లేదు, అమలు జరగనిచోట కూడా అమలు చేయాలనివిజ్ఞప్తి చేస్తున్నాను కొన్ని గ్రామాలలో అర్చకులకు జీతాలుయివ్వడం జరుగతున్నది నెలల పర్యంతం వారికి జీతాలు ఇవ్వని పరిస్థితి ఉన్నది ప్రతి నెల జీతాలు ఇవ్వాలని కోరుతున్నాను, రెవెన్యూ వ్యవహారం చూస్తే, ప్రతిపక్షం ప్రభుత్వ పక్షంలో వున్న వారుకూడా పాసు బుక్సు ఇవ్వాలని డిమాండు చేస్తున్నారు ప్రభుత్వం వెంటనే వాటివిషయం చర్య తీసుకొని ఇప్పించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను పది రూపాయల లోపు శిస్తు రైతులకు మినహాయించారు అనేక గ్రామాలలో డబ్బు వసూలు చేస్తున్నట్లు రిపోర్టు వున్నవి అలా వసూలు చేయకుండా చూడాలని కోరుతున్నాను రీసర్వే చేయించి జాయింటు పట్టాలు ఇవ్వాలని చెప్పారు, కొన్ని గ్రామాలలో జరుగుతున్నది, మరికొన్ని గ్రామాలలో జరగడంలేదు, అన్ని గ్రామాలలో జరిగేటట్లు చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను గ్రామాధికారుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది గ్రామ మునసబుకు 50 రూపాయలుఇస్తే చాలదు, పరోక్షంగా లంచాలను ప్రభుత్వమే ప్రోత్సహించినట్లు అవుతున్నది అందుకని వారిని ఎన్ జి ఓ కేడరుగా గుర్తించి ట్రాన్స్‌ఫర్ చేసే పద్ధతి పెట్టాలని చెబుతున్నాన 25 సంవత్సరాలు అయినా ఇంతవరకు బంజరుభూముల సమస్య పరిష్కారం కాలేదు ప్రభుత్వ లెక్కల ప్రకారం 5 లక్షల పైచిల్లర వుందని చెబుతున్నారు వెంటనే ఆ సమస్యను పరిష్కారం చేయాలని కోరుతున్నాను

ప్రకారం జిల్లాలో నాగార్జునసాగరు ఆయకట్టు క్రింద బంజరు భూములకు ఏక్సాల పెట్టుచున్నారు, ఆ భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాను, భూ సంస్కరణల చట్టం కేంద్రమునకు పంపినారు కేంద్రముపై ఒత్తిడి తెచ్చి వెంటనే వాటిని అమలు జరపాలని కోరుతున్నాను రిజిస్ట్రేషను ఫీజు విషయము రిజిస్ట్రేషను ఎంత అయితే అంత లంచం తీసుకొనే పరిస్థితి ఈనాడు ఉన్నది దానిమీద ప్రభుత్వము యొక్క ప్రాపర్ చెక్ ఉండాలి ఇవి అన్ని విష
11 40 a m యాలు ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ అనంత వెంకటరెడ్డి (అనంతపూర్) — అధ్యక్షా, మా అనంతపురం జిల్లా కరవు జిల్లా మా జిల్లాలో ఆహార కొరత ఎక్కువగా ఉంది ప్రభుత్వం ఎక్కువగా షాపు డిపోలు తెరిపించి ఎక్కువగా బియ్యం సప్లయిచేసి ప్రతిపంచాయితీలోను ఉన్న గ్రామాలలో యీ షాపు డిపోలను తెరిపించడానికి పూనుకోవాలని కోరుతున్నాను తరువాత త్రాగే నీటి కొరత పట్టణాలలో కాకుండా పల్లె ప్రాంతాలలో కూడా ఎక్కువగా ఉంది అక్కడికి రిగ్సు పంపించారు ఆ రిగ్గులు వేరే జిల్లాలకు తరలించారు రిగ్సుద్వారా బోర్ వెల్స్ త్రవ్వించారు కానీ అవి రిపేరులో వున్నాయి ప్రభుత్వం వెంటనే యీ బోర్ వెల్స్‌ను రిపేరు చేయించాలని కోరుతున్నాను

తరువాత లోన్సు విషయంలో ప్రభుత్వం ఉదారంగా జూను ఆఖరువరకూ పీనలు ఇంటరెస్టు యీ లోన్సు పయిన లేకుండా చేశారు మా జిల్లాలో కొన్ని లక్షలు రూపాయలు ప్రజలు చెల్లించారు ఈ సౌకర్యం డిసెంబరు 1974 ఆఖరు వరకూ పొడిగించాలని కోరుతున్నాను ఈ లోన్సు వసూలు ఇంకా ఉన్నప్పటికి క్రాప్ లోన్సుకూడా మంజూరు చేయాలని ప్రభుత్వమును కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

Sri C V K Rao —Mr Speaker, Sir The statements on these most important Demands are more scanty That shows how much responsibility the Ministries attach to their own Demands Under those circumstances, how are we to believe that the functioning is alright ?

With regard to the Revenue, the arrears are accumulating very heavily What is it due to? I have been saying that this is a Government which favours the rich This is a Government adminis tration which is only serving the purposes of the rich It is the rich man who is being benefited That is my charge They want to deal with the subject in a meagre way Is the Government sincere in collecting revenue arrears ? No What is it due to ? If you analyse the whole of the situation, it dispenses away in about 20 lines Every time the Government says 'no money' At the same time it is keeping at its disposal all the rich The common man is put to hardships The Board of Revenue was an age-old one formed under 1803 Act It is an anarchic institution The Britishers then had created it Its purpose is on behalf of the ruling power, to collect and squeeze the money Every Government knows it, what is the psychology of it As such it is doing nothing On the other hand, the people who could be used in services, just before their retirement,

are dumped into it The rich are benefited but not the poor Therefore, I feel that the Revenue administration should be overhauld At the lower level District Collector is there who is the agent of the ruling power He has to deal with that institution I know pretty well, in olden times they are dealing with sincerity To-day the type of men and the type of action, I know very well, excepting their exhibition The type of men there represent the company of the rich They seek that company much more That is the element I am not saying this with jealosy for those gentry But I am saying that this institution has crept a certain element, an instrument of repression an instrument of domination over the people How could this Government overhaul this wretched machinery? Therefore it is not for me to say If the Government wants to win the favour of the people, the democracy should function well After 25 years of democratic rule by able men and also by incompetent men as well, we know who it is pushing It has produced scrap reports On this also I want to raise But time is also not much what are these scrapy reports? Take the legislation on the Ceiling on Agricultural Holdings, Where is that law? They had the land among themselves It was the exercise to dupe the people and nothing short of it Therefore, the Government should come with a policy statement, saying that so much of land is available and so much was distributed to the poor, in each district and such could be done There is no policy of that sort It is only to win certain favour, it is doing Where did they do land assignments? We have huge arrears on record The people are harassed The Collector delegates powers to R D. O and deputes him the R D O to Tahsildar the Tahsildar to the Deputy Tahsildar May I put a question to the Chief Minister what the Deputy Tahsildar will be doing? This is the state of affairs Unless the land is nationalised, there is no salvation for the people

In the name of God and in the name of associations, the endowments have become corruptive dens

ఇక ఎండోమెంట్సు విషయం చూస్తే దేవుని పేరుతో ఎండోమెంట్సు డిపార్టుమెంటులో కరప్షను ఎక్కువగా వుంది వారు ముసలాయన ఏమి చేస్తారో తెలియదు ఆయనను సౌఖ్యంగా వున్నచోట పెట్టాలి కాని ఆయనను బాధపెట్టరాదు రాజాగారు రాజాధిరాజులు ఉన్నచోట్ల ఉండకుండా యీ కామన్ మేన్ ఉండేచోట్ల ఎందుకని ఉండాలో తెలియదు కాకినాడలో చూస్తే ఆ డిపార్టుమెంటు కరప్షన్ డెన్స్ వారయితే ఎక్కడయితే కరప్షను ఎక్కువగా ఉందో వారి వెనక వెడతారు ఈ డిపార్టుమెంటును పూర్తిగా ఓవర్‌హాల్ చేయాలి

పోతే సివిల్ సప్లయి విషయం చూస్తే ముఖ్యమంత్రిగారికి వ్రాశాను, కలక్టరుకు చెప్పాను తహశీలుదారుకు చెప్పాను విజిలెన్సు సెల్ వారికి కూడా టెలిగ్రాము ఇస్తున్నాను, ఎందుకంటె మా ప్రాంతంలో ఇచ్చే సరుకులో సగం బ్లాకు మార్కెట్ లోకి పోతున్నది పేద ప్రజలకు అసలు ముట్టడమే లేదు కలెక్టరుకు చెప్పాను మీరిచ్చే బస్తాయో అరబస్తాయో బియ్యం పేద ప్రజలకు ఇవ్వాలంటే పేద ప్రజలు వున్నచోట షాపు పెట్టాలని చెప్పాను కలక్టరుకు పెత్తనం ఉంది ఏమంటే కాంట్రాక్టరుతో కలిసి డబ్బు సంపాదించడమే కాని

పేదలకు బియ్యం సరఫరా చేయడానికి పెత్తనంలేదు. చల్లా సుబ్బారాయుడు గారు ఇక్కడున్నారు. వెంటనే బియ్యం పంపుతారు అన్నారు. కాని పంచలేదు. కరప్షను డిపార్టుమెంటువారు అటువంటి అక్రమాలు జరిగితే పట్టుకుంటారని చెప్పారు, కాని ఎక్కడా పట్టుకున్నట్లుగా లేదు. కాకినాడలో చూస్తే కొన్ని పట్టుకున్నారు. పట్టుకున్నవి ఎవరికి పంచారో చెప్పాలంటే సిగ్గుగా ఉంది. కనుక వెంటనే యీ డిపార్టుమెంటును ఓవర్ హాల్ చేసి నూతన పంథాలో యీ డిపార్టుమెంటును నడిపించాలని మనవి చేస్తున్నాను.

11 50 a.m. శ్రీ కె. అప్పలదొర (భోగాపురం) — అధ్యక్షా, రెవిన్యూ డిమాండును నేను బలపరుస్తూ కొన్ని విషయాలు తమ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. పాస్ బుక్కు విషయంలో ఎన్నో సంవత్సరాలనుంచి అసెంబ్లీలో నిర్ణయాలు తీసుకొంటున్నారు. ఇవి రైతులకు చాలా సౌలభ్యంగా—భూమి సర్వే నంబర్లుతో విస్తీర్ణముతో ఉంటాయని అన్నారు. వీటివల్ల ఋణాలు తీసుకునేందుకు కాని ఇతర సౌకర్యాలలో కాని రైతుకు సౌలభ్యంగా ఉంటుందని నిర్ణయాలు చేసారు. నిర్ణయాలు మిగిలాయి కాని ఆచరణలో ఏమి లేదు. గౌరవ సభ్యులందరూ దీని విషయం స్పష్టంగా చెప్పారు. వచ్చే ఫసలీకి అయినా ఇది ఆచరణలో పెడతారని ఆశిస్తున్నాను. రెవిన్యూ శిస్తుల పెంపు విషయంలో తమకందరికి తెలుసు. దేశానికి రైతు వెన్నెముక అనడమే కాని రైతుకు కావలసినటువంటి సౌకర్యాలు ఏమి కలిగించడం లేదు. శిస్తును ఏ విధంగా రద్దుచేయాలనే విషయం గురించి ఆలోచించడంలేదు. సేల్సు టాక్సు విషయంలో ఏ రూపేణా దీనిని ప్రవేశపెట్టారో కలెక్షను క్రింద ఎంత వస్తుందో, లంచాలు క్రింద ఎంత పోతున్నదో అంచనా తెలియదు. ప్రభుత్వానికి వచ్చేది ఒక వంతు, లంచాల క్రింద పోయేది రెండు వంతులు. దీనిని ఏ రకంగా అరికట్టాలో ప్రభుత్వం ఆలోచించాలి. లంచాల క్రింద పోయేదానిని ప్రభుత్వానికి ఏరకంగా రాబట్టాలి అనే విషయం నేటికీకూడా ఆలోచించలేదని మనవిచేస్తున్నాను. ఏనాడో సబ్ రిజిస్ట్రారు ఆఫీసులు నెలకొల్పారు. పెంచినటువంటి స్టాంపు డ్యూటీనుగురించి కూడా తమకందరికి తెలుసు. ఇప్పుడు 10 రూపాయలు స్టాంపు డ్యూటీ పెంచారు. రిజిస్ట్రేషను ఫీజులు పెరిగాయి. స్టాంపు డ్యూటీ, ప్రభుత్వానికి చెల్లించే రుసుము ఇవన్నీ చెల్లిస్తే కాని రిజిస్ట్రేషను జరగడంలేదు. ప్రభుత్వం మార్కెట్టు వాల్యూమీద నిర్ణయాలు తీసుకొంటున్నది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు తాలూకా స్థాయిలో ఎందుకు ? అవి సౌకర్యంగా లేవు. గ్రామ పంచాయితీ లెవెల్‌లో నెలకొల్పితే గ్రామాలలో ఉన్న రైతులకు ఎంతో అనుకూలంగా ఉంటుంది. బ్యాంకులలో లోన్సు కొరకు భూములు హామీ ఇచ్చేటప్పుడు పట్టాలు రిజిస్ట్రేషను చేయవలసిన అవసరం వస్తున్నది. అటువంటప్పుడు పేద రైతులు ఎన్నో ఖర్చుల లోనవుతున్నారు. అందుచేత సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు రద్దుచేసి గ్రామ పంచాయతీ లెవెల్‌లో ఈ రిజిస్ట్రేషను పెడితే ప్రజానీకానికి చాలా సౌకర్యంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. మైనర్ ఇరిగేషను విషయంలో పదేపదే మనవి చేస్తున్నాను. విశాఖపట్టణం జిల్లాలో 4 లక్షల 80 వేల ఎకరాల వెట్ లాండు ఉన్నది. అక్కడ మేజర్ ఇరిగేషను ప్రాజక్టు ఒకటి కూడా లేదు. స్వాతంత్ర్యం వచ్చి 25

సంవత్సరాలైంది వ్యవసాయ పర్పస్‌కు ఒక ప్రోజక్టు అయినా తీసుకున్నారా అంటే ఒకటి కూడా కనిపించదు ఇప్పుడైనా ఆ జిల్లాకు మోక్షం ఇస్తారని ఆశిస్తున్నాను ఎరువుల సంబంధం విషయంలో రకరకాలుగా ప్రభుత్వం నిర్ణయం తీసుకొంటున్నది ఇప్పుడు కార్డు సిస్టమ్ పెట్టి వేరుగా రైతులకు ముట్టేట్లు చేస్తామని నిర్ణయం తీసుకున్నందుకు సంతోషం అందుచేత ఆ కార్డులు త్వరగా రైతులకు ఇప్పించాలని మనవి చేస్తున్నాను రెవిన్యూ బోర్డు నిజంగా రైతుకు సంబంధించింది కాదు రైతులు అప్లికేషన్స్ పెడితే సంవత్సరాల కొలది పెండింగులో ఉంటున్నాయి అలాంటి బోర్డు ఉండడవల్ల ప్రయోజనమేమున్నది ఈ సమస్యలు సెక్రటేరియట్ లెవెల్‌లో పెట్టి చేయాలి అలాగే సమితి బి డి ఒ, లెవెల్‌లో పెట్టి ఈ సమస్యలన్నీ పరిష్కారం చేయాలి, జిల్లాలలో కలెక్టర్సు ఉంటారు, ఇక్కడ సెక్రటేరియట్ ఉంటుంది అవన్నీ ఈ లెవెల్‌లో చేస్తే త్వరగా పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుంది సర్వే సెటిల్‌మెంటు వచ్చినప్పుడు జాయింటు పట్టాల విషయంలో ఎన్నో అవకతవకలు జరిగాయి గ్రామాలలో రైతులకు పరపతి పుట్టాలి అంటే ఏనాడో ఇక్ష్వాకుల నాటి ఉన్న పేరు అడంగల్‌లో ఉంటుంది సాగు చేసుకునే రైతు పేరు ఆ రిజిష్టరులో ఎక్కడా కనిపించదు అందుచేత ఆ విషయాలు కూడా గుర్తించి గ్రామ రికార్డ్సులో యాక్చువల్ సాగుదారుని, ప్రయందారుని భాగస్వామిని వ్రాయవచ్చు అలాగ చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వు చేయాలని మనవి చేస్తున్నాను ముఖ్యమంత్రిగారు సెక్రటేరియట్ లెవెల్‌లో అన్ని శాఖల అధికారులతో జిల్లాలవారిగా సమావేశం జరిపించినందుకు చాలా సంతోషం అందులో నేను కొన్ని విషయాలు మనవి చేసాను ఫలితాలు ఎలాగ ఉంటాయో చూడాలి మా జిల్లాలో పశువులకు గడ్డి లేక మట్టితిని చచ్చి పోతున్నాయి ప్రభుత్వం ఉచితంగా ఇవ్వనక్కరలేదు ప్రభుత్వం సమితి లెవెల్‌లో తూర్పు గోదావరి జిల్లా శ్రీకాకుళం జిల్లాలలో కొనిపించి రైతులకు సప్లయి చేస్తే 4 మాసాలు పశువులను నిలబెట్టుకొనడానికి అవకాశం ఉంటుంది పంచదార విషయం చెప్పాలంటే పరిస్థితులు తెలియడం లేదు విశాఖపట్టణం నుంచి తీసుకొని వెళ్ళి అస్సాములో ఇస్తారు అస్సాంనుంచి తీసుకొని వచ్చి విశాఖపట్టణంలో ఇస్తారు ట్రాన్స్‌పోర్టు ఛార్జెస్ ఎంత అవుతుంది సెంట్రల్ గవర్నమెంటుకు తెలియపరచకూడదా ? అలాగ చేయకుండా ఎక్కడిది అక్కడ సప్లయి చేయకూడదా ? అధ్యక్షా ఇక రేషను విషయం చెప్పాలంటే చాలా దౌర్భాగ్యంగా ఉన్నది సామాన్య ప్రజలకు రేషను సమపాయం లేదు ఒక పేద కుటుంబానికి నెలకు 2 కిలోల బియ్యం ఇస్తున్నారు అవి వారికి ఎట్లా సరిపోతాయి ? అటువంటప్పుడు వారు ఏ రకంగా ఉంటారో అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. మా ప్రాంతములో కోనేడులో ఒకే దేవాలయము ఉన్నది ఆ దేవాలయానికి 12-00Noon
తిరుపతి దేవస్థానమువాళ్లు 25 వేల రూపాయలు శాంక్షన్ చేశారు అది ఈనాటికి కూడ ఖర్చుపెట్టలేదు ఆ మొత్తము స్టేట్ బ్యాంకులో వేయబడివున్నది ఆ విషయము దేవాదాయ మినిష్టరుతో 1, 2 సార్లు మనవిచేశాను, ఆ ఏరియా కమీషనరుతో చెప్పి చక్కగా ఒక కమిటీ ఏర్పాటుచేసి కంట్రాక్టరుకు ఇవ్వకుండా

ఆ డబ్బు సద్వినియోగము అయ్యేటట్లు చూడమని చెప్పి నేను తమ ద్వారా వారిని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ కె రంగదాస్ (కొల్లాపూర్) —అధ్యక్షా, నాలుగు డిమాండ్సు కలిపి ఈ రోజు ఒకేసారి పెట్టడం జరిగింది ముఖ్యంగా 1971–72 లో మనకు అనావృష్టి ఏర్పడి ఏ పరిస్థితులైతే రాష్ట్రములో వుండెనో, బహుశా 1974–75 లో కూడ అదే పరిస్థితి వున్నట్లు కనబడుతున్నది మన రాష్ట్రములో చాలా ప్రాంతాలలో ఇంత వరకు విత్తనాలు వేయలేదు వేసిన ప్రాంతాలలో అవి వాడిపోయి ఎండిపోయే పరిస్థితులు ఏర్పడనాయి సర్వసాధారణంగా ఆరుద్ర కార్తిలో మా తెలంగాణా లో గాని రాయలసీమలో కొన్ని ప్రాంతాలలోను మెట్ట భూములలో విత్తనాలు వేసే ఆచారము వున్నది తరువాత, రబీకి పనికి వస్తుంది తప్ప ఖరీఫ్ పంటకు పనికివచ్చే సీజను కాదు ఒక వేళ వేసినా తెగుళ్లు పట్టే పరిస్థితి వున్నది అదేమి దురదృష్టమో మన రాష్ట్రానికి 1971–72 లో అనావృష్టివల్ల దుర్భరమైన పరిస్థితులు ఏర్పడి చాలా బాధపడినాము గత సంవత్సరము ఏదో కొంత ఊపిరి త్రిప్పుకో గలిగినాము అంటే మరి ఈ సంవత్సరం అదే పరిస్థితి వస్తున్నది దైవికంగా ఈ పరిస్థితులలో మనకు ఏర్పడిన ప్రభుత్వము మరి కొంతైనా దీన్ని గురించి ఆలోచించి రైతులకుగాని, ప్రజలకుగాని ఏదైనా సహాకారము చేద్దామనే వుద్దేశములో కలిగి వున్నదా అంటే అది మాత్రము కనపడడంలేదు నిజంగా 1971–72 లో మనము కష్టపడుతున్నప్పుడు కేంద్ర ప్రభుత్వము 51 కోట్లు 50 లక్షలు రూపాయలు మనకు గ్రాంటుగా యిచ్చింది స్టేట్ ప్రభుత్వము 20 కోట్లు రూపాయలు ఇచ్చింది ఈరకంగా 71 కోట్లు 50 లక్షలు రూపాయలు మనము డ్రౌట్ పరిస్థితులలో ఖర్చుపెట్టుకోగలిగాము తెలంగాణాను అమ్ముకోవలసిన పరిస్థితి ఆనాడు కలుగ లేదు మనకు ఈ రోజు తెలంగాణాను అమ్ముకొని సిక్స్ పాయింట్ ఫార్ములా మీద 90 కోట్లు రూపాయలు కేంద్ర ప్రభుత్వము ఇచ్చిందంటే దానికి చాలావరకు తృప్తి పడుతున్నాము ఆ 90 కోట్లు రూపాయిలలో ప్రతి సంవత్సరము 18 కోట్లు రూపాయలు యిస్తున్నాము ఆ 18 కోట్లు రూపాయలలో 5, 3, 2 నిష్పత్తిలో ఖర్చుపెట్టుకొంటున్నాము అని ఏదైతే చెప్పారో, మరి ఏమీ లేకుండా బాధపడిన రోజులలో 51 కోట్లు రూపాయలు ఇచ్చినప్పుడు అది మనకు చాలక, చివరకు 1973 లో పని ఆపివేయవలసిందని ఉత్తరువులు ఇస్తే, కొన్ని సగము కొన్ని మూడు వంతులు జరిగి ఆగిపోయినాయి ఏ ఒక్క వంద కోట్ల రూపాయలు ఖర్చు పెడితే పూర్తి కావలసిన ఆ పనులు మళ్లీ స్టేట్ గవర్నమెంటుగాని, సెంట్రల్ గవర్నమెంటుగాని ఆ పనులను పట్టించుకో లేదు కొన్ని బిల్సు, లక్షలకు, ఇప్పటికీ ఇవ్వవలసి యున్నది వాటిని గురించి రిప్రజెంటేషను ఇచ్చినప్పుడు ఏ శాఖ పట్టించుకోవడం లేదు కాబట్టి ఈ రకంగా ప్రజల విషయంలో ప్రభుత్వము నిర్దాక్షిణ్యంగా ప్రవర్తిస్తూ ఉంటే ఈ ప్రభుత్వము ప్రజలకు బాధ్యత వహిస్తున్నదా లేదా చెప్పవలసిందిగా తమ ద్వారా నేను మంత్రి వర్గాన్ని కోరుతున్నాను మరి ఈ దుర్భరమైన పరిస్థితులలో బహుశా కేంద్రము తృప్తిపడవచ్చు, 18 కోట్లు రూపాయలు ఇస్తున్నాముకదా బ్యాక్‌వర్డు ఏరియాసుకు ఖర్చు పెట్టడానికి, ఈ 18 కోట్ల రూపాయలతో అంతా తీరుతుందని మా హైదరాబాదులో మహానుభావుడు పాపము ఒక జిందా తిలిస్మాత్ కనిపెట్టాడు

అన్ని రోగాలకు అది ఒకటే మందు దాని మాదిరిసే ఈ కేంద్రము కూడ సమి సహాయం చేసినా ఇది అన్నిటికి సరిపోతుంది, బ్యాక్ వర్డు నెస్ కు సరిపోతుంది కరువుకు సరిపోతుంది అనుకొని తృప్తిపడే పరిస్థితి బహుశా రావచ్చు కాబట్టి ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమిటంటే ఏవైతే పనులు ఇదివరకు చేసి ఆగిపోయి నాయో, ఏవైతే 1973 లో ఆపివేయవలసిందని ఉత్తరువులు ఇచ్చారో ఆ పనులు వెంటనే పూర్తి చేసేదానికి ఎంత డబ్బు అవసరం ఉంటుందో ఆ లెక్కలు సేకరించి ఆ పనులు టేకప్ చేసి కాస్త కూలి జనాన్ని బ్రతికించే దానికి ప్రయత్నం చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను

అధ్యక్షా ఈ సంవత్సరం ముఖ్యమంత్రిగారు చాలా ధైర్యముతో పీనల్ ఇంటరెస్ట్ వేసి 60 కోట్లు రైతుల నుంచి వసూలు చేయించగలుగుతాము అని అన్నారు ఈ 60 కోట్లు రూపాయలు నిజంగా ఏ సంవత్సరములో వసూలు కాలేదు ఇదంతా వసూలు చేశారంటే కొన్ని సంవత్సరాల నుంచి పేరుకొని పోయిన ఈ అప్పులు ఒక పర్యాయము చెల్లించవలసిన దుర్భరమైన పరిస్థితి రైతుల మీద పడి ఉన్నప్పటికి తన ఆస్తులన్నీ చర స్థిరాస్తులన్నీ విక్రయించి ఏదో కొంత రిలీఫ్ దొరుకుతుంది అనే భావము ఉన్నందున ప్రభుత్వానికి చెల్లించి వేశారు కాని ఇంకా ఇవ్వవలసి ఉంటే మళ్ళీ ఇప్పుడు నిర్బంధము చేసి రైతు ఇప్పుడు పెట్టుబడి పెట్టుకొని, అప్పులకొరకు షావుకార్ల చుట్టు తిరిగి డబ్బు తెచ్చి వ్యవసాయము నడిపించుకొంటున్న ఈ పరిస్థితులలో ఇప్పటికీ జప్తులని ఇంటిలో ఉన్న గింజలు, చరాస్తులు బయటికి వేసి నానా ఇబ్బందులు పెడుతూ ఉంటే ప్రభుత్వము పట్టించుకోక ఊరుకోవడం చాలా శోచనీయమైన విషయము కాబట్టి నేను ప్రభుత్వాన్ని సవినయంగా కోరుతున్నది, ఇప్పటి నుంచి డిసెంబరువరకు ఈ కలెక్షన్సు ఆపివేయాలని, ఎవరైనా ఇవ్వగలిగితే వాళ్లదగ్గర మాత్రము తప్పకుండా వసూలు చేయండి, సామాన్య రైతులు, మధ్యతరగతి రైతులు వాళ్ళు కట్టుకోలేకుండా బాధపడుతున్న పరిస్థితులలో మళ్లీ గోరిచుట్టు మీద రోకలిపడినట్లు, వాళ్ళ వద్దనుంచి బలవంతముగా చేయడం మంచిది కాదు, దయచేసి ఆ వసూళ్లన్నిటినీ వెంటనే ఆపుదలచేయవలసిందని, ఈ పీనల్ ఇంటరెస్టు 1974 డిసెంబరువరకుగాని మార్చి 1975 వరకుగాని పొడిగించి పీనల్ ఇంటరెస్టు లేకుండా వసూలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వముపైన ఉన్నదని నేను సవినయంగా మనవి చేస్తున్నాను

అధ్యక్షా, జాగీర్దార్లను మనము 1949 లో తీసివేసినాము, రద్దు చేసినాము మనము 975 మంది జాగీర్దార్లను తీసివేసినాముగాని దానికి రెట్టింపు, మూడింతలు మరల ఈ ప్రజాస్వామిక ప్రభుత్వములో మనము సృష్టించుకొన్నాము ఆ జాగీర్దారకంటె ఈ జాగీర్దార్లు ఎక్కువైపోయినారు ఎన్ని రంగాలలో చూచినా నాటికంటె నేటి పరిపాలన బాగుంది అనుకొంటే —నేనూ ఒక జాగీరుదారు ప్రాంతములో ఉన్నాను గనుక — నేను మాత్రము ఆ విధంగా అనుకోను ఎంత జాగీర్దార్లుఎంతమంది దయాదాక్షిణ్యాలు కావాలి, ఎంతమంది ప్రేమ మనకుఉండి ఎంతమందికి పైరవీలు చేస్తే ఏ పనులు అవుతాయి అనేది అర్థము చేసుకొన్నాను కాబట్టి ఆ జాగీరుదారు పరిపాలన, నిజాం పరిపాలన బాగులేకుండెను ఈ పరిపాలన

గవర్నమెంట్ వుత్తరువు యిచ్చింది ఆ డబ్బు ... ఖజానాలో జమఅయి వుంది ఆ డబ్బును ... చేయటానికి ... 50 వేల రూ లు రొక్కము అడుగుతున్నారు తమకు 50 వేల రూ లు ... డబ్బు తీసి ఇవ్వటానికి అనుమతి యిస్తామని అంటున్నారు దీని ఏమి అనాలి ? దీనిని కరప్షన్ అనాలా ? ఏమి అనాలి ?

శ్రీ జె వెంగళరావు —గౌరవ సభ్యులు అట్లాంటి సంఘటన ప్రభుత్వ దృష్టికి తెచ్చినపుడు చర్యలు తీసుకోకపోతే అనండి

శ్రీ కె రంగదాసు —దానికి పైరవీచేసే కొంతరు ఇప్పటి వచ్చిపోయారు ఆ 50 వేలు యివ్వలేక బ్రతికి వున్న వారిచేత రేపే పిటీషన్ యిప్పిస్తాను సివిల్ సప్లయీస్ విషయంగురించి సుబ్బారాయుడుగారు బహిరంగంగా అబద్ధమో, నిజమో చెప్పి కొట్టిపారేస్తారు దానిని గురించి మేము ఏమి చెప్పినా లాభం లేదు వారిచ్చిన నోట్ ఉంది మేము బ్లాకుమార్కెట్ చేయము చేయనివ్వము అంటారు కేంద్ర ప్రభుత్వం ధర నిర్ణయించింది మేము నిర్ణయించలేదు అంటారు ఒకటవ రకం వడ్లు 85 రు లు నిర్ణయిస్తే యీ రోజు మార్కెట్ ధర 130 రు లు ఉంది తేడా 60 రు లు ఉంది రెండవరకం వడ్లు 77 రు లు ధర నిర్ణయిస్తే 120 రు లు ధర మార్కెట్‌లో ఉంది తేడా 58 రు లు మూడవరకం ధాన్యం పొడుగు రకం 70 రు లు నిర్ణయిస్తే మార్కెట్‌లో 110 రు ఉంది 57 రు లు డిఫిరెన్స్ ఉంది పొట్టి రకం రు 67 నిర్ణయిస్తే మార్కెట్‌లో 10- రు ఉంది తేడా 49 రు ఉంది వీరు ప్రొక్యూర్‌మెంట్ చేసే రైస్‌మీద ఎఫ్ సి ఐ ఎంత హెచ్చింపు చేస్తున్నారో చూడండి ఒకటవ రకం రు 28 15 పై హెచ్చింపు చేసి క్వింటాల్ అమ్ముతున్నారు రెండవ రకం సన్నాలు 27 రు 19 పైలు, పొడుగు దొడ్డు రకము 22 రు 81 పైలు, పొట్టి దొడ్డురకము 22 రు ల 85 పైలు హెచ్చింపు చేసి అమ్ముతున్నారు ఇంత బ్లాక్‌మార్కెట్ ఏ వ్యాపారస్థుడైనా చేసినట్లు ధైర్యంగా చల్లా సుబ్బారాయుడు గారు చెప్పగలరా? రైతుల దగ్గర కొనేదానికంటె ఇంత హెచ్చింపు ధర వేసి ఎఫ్ సి ఐ వారు అమ్ముతుంటే అది బ్లాక్ మార్కెట్ కాదా అని అడుగుతున్నాను అందులో క్వింటాల్‌కు 10 రు లు కమీషన్ ఖర్చులకు తహశీల్ దార్ అంచాల క్రింద పోతున్నది మీరు ఇచ్చే బియ్యం పల్లెటూళ్లలో కొనేవాడు లేడు ముక్కిపోయిన బియ్యం, మురిగి పోయిన బియ్యం చల్లా సుబ్బారాయుడుగారు ఇచ్చే బియ్యం మంచి స్టాక్ ఫ్రెష్ స్టాక్ బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముకొని మురిగిపోయిన, ముక్కిపోయిన బియ్యం ప్రభుత్వానికి ఇస్తున్నారు ఈ బియ్యం విధిలేక హైదరాబాదులో ఇక్కడివారు కొంటున్నారుగాని, పల్లెలలో కొనటంలేదు 10 రు లు ఎక్కువ అయినా,మంచి బియ్యంబ్లాక్‌మార్కెట్‌లో కొనుక్కొంటున్నారు సుబ్బారాయుడు గారు ఉగాది పండుగకు ప్రజలు భక్ష్యాలు చేసుకొనటానికి గోధుమపిండి, మైదా ఇవ్వనందువల్ల వారు పూర్ణాలు చేసుకొని తిన్నారు ప్రొక్యూర్ చేస్తున్న బియ్యం మీద ధరలు పెంచి ఎఫ్ సి ఐ అమ్ముతుంటే మన ప్రభుత్వం మరొకసారి కేంద్రానికి చెప్పి, ఆ ధరలు తగ్గించే ప్రయత్నం చేయాలి చక్కెర కిరసనాయలు, డీసిల్ ప్రభుత్వం మాకే అందించటంలేదు ఇక పబ్లికుకు ఏమి అందిస్తుంది? నేను ముఖ్యమంత్రిగారికి స్పెసిఫిక్ కేస్ ఇచ్చాను

శ్రీ కె వెంగళరావు :—మా ప్రెయారిటీ ఆహారధాన్యాలు సక్రమంగా అందచేయటం, చక్కెర కావలసింది మీలాంటి పెద్దవారికి

శ్రీ కె రంగదాస్ :—చక్కెర కంట్రోల్డు కమోడిటీ వారి అధికారులు బాగా సంపాదించుకోవటమే వారికి యిష్టమయితే—అది వేరు సంగతి ఇవి కంట్రోల్డ్ కమాడిటీస్ పేదవారికి ధనికులకు కూడ లభించేవి వాటి పల్లెటూళ్లకు సప్లయి చేస్తున్న కంట్రోల్డ్ కమోడిటీస్ వేరే అమ్ముకొని వేలకు వేలు గడిస్తున్నారు ధాన్యం లెవీ చెల్లించినప్పటికీ—అనేక చోట్ల అంతా వాళ్లకు ముడుపులు ముట్టలేదని కొందరి యిండ్లు జప్తు చేశారు పోలీసును పిలుస్తున్నారు ఒక ప్రొక్యూర్‌మెంటు సిస్టమ్ ప్రకారం మీరు సేకరించదలచుకొన్న దానికంటె ఎక్కువ సేకరించినా—కనీసం యీ నిర్బంధాలను ఎందుకు తీసివేయరు ? మీరు మిల్లర్సు నుండి—ఎక్కువ ధాన్యం వున్నటువంటి పెద్దవారి నుండి వసూలు చేయండి అంతేగాని—"మేము లెవీ నోటీసు యిచ్చాము కాబట్టి నీవు కొని అయినా తెచ్చి యివ్వాలి లేకపోతే డబ్బు అయినా యివ్వాలి" అని చెప్పడం సరైనది కాదు అది యీ ప్రభుత్వానికి అప్రతిష్ట తెచ్చే విషయం కాబట్టి అట్లా జరగకుండా ప్రభుత్వం చర్య తీసుకోవాలి కమర్షియల్ టాక్సెస్ విషయంలో ప్రభుత్వమునకు సక్రమంగా టాక్సు డబ్బు రావాలి లీకేజ్ తొలగించాలనేది యీ ప్రభుత్వం మనసులో వున్నట్లయితే—కొందరు శాసనసభ్యులతో ఒక కమిటీ వేస్తే—యీ సంవత్సరం 100 కోట్ల రూ లు వస్తాయని అనుకొంటున్నది—వచ్చే సంవత్సరం కనీసం 200 కోట్ల రూ లు వచ్చే పద్ధతులు సూచిస్తాయని నేను మనవి చేస్తున్నాను వారు ఆ విధంగా కమిటీ వేసి, ఆ కమిటీ చేసిన నిర్ణయాలను అమలు జరిపితే—వచ్చే సంవత్సరం కనీసం 200 కోట్ల రూపాయలైనా వచ్చే అవకాశాలు ఉంటాయని తెలియజేస్తున్నాను ఈ కమర్షియల్ టాక్సెస్ విషయంలో చాలా లీకేజ్ వున్నదని మేము పదే పదే వారి దృష్టికి తీసుకువచ్చినా, వారు శ్రద్ధ వహించటం లేదు హైదరాబాదుకు కొన్ని లక్షల రూపాయలు సరుకు వస్తే—అది టాక్సు లేకుండా విక్రయించుకొంటున్నారన్నది వారికి కూడ తెలుసు కాని తెలిసి కూడ తెలియనట్లు ఉంటారు స్పెసిఫిక్ కేసెస్ చెప్పమంటారు ముఖ్యమంత్రి గారు ఒక కమిటీ వేసి మా సలహాలు తీసుకొని—ఆ విధంగా లీకేజ్ నిర్బంధించే దానికి ప్రయత్నం చేస్తే 200 కోట్ల రూపాయలు తప్పకుండా మీకు వచ్చేటట్లు చేస్తామని హామీ యిస్తున్నాను ఇక దేవాదాయ శాఖకు సంబంధించి—ఆ మంత్రిగారికి నేను ఏమి చెప్పాలి ? శ్రీమద్ రమారమణ గోవిందో గోవిందో

12 20 p m శ్రీ ఎమ్ వి కృష్ణారావు :—అధ్యక్షా, దాదాపు 80 మంది సభ్యులు చర్చలో పాల్గొని సూచనలు చేశారు ఎక్కువ మంది అడ్మినిస్ట్రేషన్ రిఫారమ్ చేయాలి అనే దానిలో సూచన చేయడం జరిగింది విలేజ్ అడ్మినిస్ట్రేషన్ కూడ మార్చాలి దానిని స్ట్రెన్‌గ్తెన్ చేయాలి ఎల్ డి సి కావరులో విలేజ్ ఆఫీసరు ఉండాలని చెప్పడం జరిగింది విలేజ్, తాలూకా, డిస్ట్రిక్ట్, స్టేట్ అని నాగిరెడ్డి గారు సూచన చేశారు తాలూకాలు చాల చిన్నవిగా ఉంటే బాగా ఉంటుంది. అక్కడ అధికారులు పని చేసే దానికి అవకాశంగా ఉంటుందని చెప్పారు రెవెన్యూ బోర్డును అబాలిష్ చేయమన్నారు అనేక సూచనలు చేశారు ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు పదవీ స్వీకారం చేయగానే ఒక

విషయం చెప్పారు సామాన్య ప్రజలకు యీ పరిపాలన అందుబాటులో ఉండే టట్లు చేస్తామని, సమస్యల సత్వర పరిష్కారానికి తోడ్పడతామని వారు చెప్పడం జరిగింది గత రెండు మూడు రోజులుగా శాసనసభ్యులను ఆహ్వానించి, అధికారులతో కూర్చోపెట్టి ఆయా జిల్లాలలో ఉండే సమస్యలను సత్వరంగా పరిష్కారం చేయడానికి కృషి చేస్తున్నారు వారు చెప్పిన మాటను ఆచరణలో పెట్టి సాధించడానికి ప్రయత్నం చేస్తున్నారు అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించినంతవరకు యిప్పుడున్నటువంటి అడ్మినిస్ట్రేషన్‌ను మార్పు చేయాలనే ఉద్దేశ్యంతో విమర్శించడం జరిగింది బ్రిటిష్ వారు మనకు రెండు యిచ్చేసి వెళ్ళిపోయారు ఎడ్యుకేషన్‌లో క్లెరికల్ ఎడ్యుకేషన్, రెండవది రెడ్ టేప్ అడ్మినిస్ట్రేషన్ యిచ్చారు, వారు వెళ్ళిపోయారు కాని ఆ రెండు మాత్రం మన దేశంలో మిగిలిపోయి ఉన్నాయి ఇన్ని సంవత్సరాలుగా ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా సరైన పద్ధతిలో తీసుకురాలేక పోయాము మన ఆశయానికి అనుగుణంగా యీ రెండు మార్పులు చేసుకోవాల్సిన అవసరం యున్నది ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా, మన జాతీయాశయాలకు సాధనకు తోడ్పడేపరిస్థితులలో పరిపాలనఉండాలనేది ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం కూడ ఈ పరిపాలన గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఏ విధంగా ఉంటే మన ఆశయాలకు అనుగుణంగా తోడ్పడుతుంది, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటుందనీ, యివన్నీ ప్రభుత్వం పరిశీలన చేస్తున్నది అందుచేత అడ్మినిస్ట్రేషన్ చేంజ్ కావాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి కూడ ఉన్నదని మనవి చేస్తున్నాను

శ్రీ ఎమ్ నాగిరెడ్డి —ఇప్పటికి 26 ఏళ్లు అయింది ఇంకా 26 ఏళ్లు అయినా అవుతుందా ?

శ్రీ ఎమ్ వి కృష్ణారావు —గౌరవసభ్యులు సూచించిన విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని పరిపాలనలో మార్పులు చేసేటప్పుడు వాటినన్నిటిని తప్పని సరిగా పరిశీలన చేస్తామని ఈ సందర్భములో మనవి చేస్తున్నాను

చాలామంది సభ్యులు లాండ్ రిఫారమ్స్ గురించి మాట్లాడడం జరిగింది ఇంప్లిమెంట్ చేయకుండా ఎవాయిడ్ చేయడానికి ప్రభుత్వం చేస్తున్నట్లుగా విమర్శ చేశారు ఎంతమాత్రం కాదు భూ సంస్కరణల చట్టం మనం ఆమోదించడం జరిగింది రాష్ట్రపతి ఆమోదముద్ర యివ్వడం జరిగింది కేంద్రప్రభుత్వం సూచించిన ప్రకారం అమెండ్ చేయడం జరిగింది ఇప్పుడు దీనిని అమలు జరపడంలో వచ్చే చిక్కులను, కోర్టులకు వెళ్లి దావాలు వేసే పరిస్థితి తప్పించుటకుగాను, 9 వ షెడ్యూల్‌లో చేర్చమని కోరడం జరిగింది పార్లమెంట్‌లో పెట్టడం జరిగింది రేపు జరగబోయే సమావేశాలలో ఆ బిల్లు ఆమోదిస్తారని ఆశించబడుతున్నది ఇది ఆమోదించబడగానే ఈ చట్టాన్ని అమలు పరుస్తామని చెబుతున్నాను ఈ బడ్జెట్‌లో కోటి రూపాయలు కాంపెన్‌సేషన్ క్రింద కేటాయించబడింది ఎవరు అపోహపడవలసిన అవసరం లేదు ఏ పరిస్థితులలోను భూసంస్కరణల చట్టాన్ని అమలుపరుస్తామని సభవారికి తెలియజేస్తున్నాను

బంజరు భూముల విషయం మాట్లాడారు ఇప్పటికి 12,79,696 ఎకరాలు పంపిణీ చేయడం జరిగింది ఇప్పుడు పంపిణీ చేయదగిన భూమి మిగిలిన భూమి

5,68,845 ఎకరాలు అని అంచనా వేయబడింది దీనికి ప్రత్యేకమైన సిబ్బందిని శాంక్షన్ చేయడం జరిగింది మొత్తం ఈ సంవత్సరంలోగా ఈ భూములన్నీ పేదవారికి పంచిపెట్టడం జరుగుతుంది పెద్ద భూస్వాములు ఆక్రమించిన ప్రభుత్వ భూములు వున్నాయి వారందరిని తొలగించి పేదవారికి యివ్వడం జరుగుతుంది 76,279 మందిని భూముల నుంచి తొలగించి 1,53,000 ఎకరాల భూమి పేద వారికి పంచిపెట్టడం జరిగింది అనేకమంది జాయింట్ పట్టాల గురించి మాట్లాడారు 30 లక్షల జాయింట్ పట్టాలు మన ఆంధ్రప్రదేశ్‌లో వున్నాయి న్యూ సబ్ డివిజన్ చేస్తే 90 లక్షలు అవుతాయని అంచనా 13 లక్షల జాయింట్ పట్టాలు న్యూ సబ్‌డివిజన్ అయింది 4, 5 సంవత్సరాలలో ఈ కార్యక్రమం పూర్తి అవుతుందని మనవి చేస్తున్నాను పాస్ బుక్స్ గురించి మాట్లాడారు పాస్ బుక్స్ 30 లక్షల పుస్తకాలు జిల్లాలకు సప్లయి చేయడం జరిగింది 17 లక్షల పాస్‌బుక్స్ పంపిణీ చేయడం జరిగింది రైతులకు త్వరలో యిప్పించమని అధికారులందరికి యిన్‌స్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది సత్వరంగా చేస్తారు పట్టణ ఆస్థుల పరిమితులు గురించికూడ సభ్యులు ప్రస్తావించడం జరిగింది

శ్రీ డి వెంకటేశం —30 లక్షల పాస్‌బుక్స్ తయారు చేశాము పంచాము అన్నారు ఆ పాస్ పుస్తకాలు పనికి రావని వాపస్ చేశారు పట్టాదారుకు కావలసిన అనేక కాలమ్స్ లేవని ప్రింటు చేసిన పుస్తకాలు వేస్ట్ చేశారు మేము పంచినాము అనడంలో ఎవరికి పంచారో, ఏమి చేశారో వివరాలు తెలియ జేస్తారా ?

శ్రీ ఎం వి కృష్ణారావు —మరువాట తెలియజేస్తాను పట్టణ ఆస్థుల పరిమితి గురించి చట్టం చేయాల్సినదని కేంద్రప్రభుత్వాన్ని కోరడం జరిగింది కేంద్రమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ యిచ్చివున్నారు ఈ బిల్లు పెడతామని పార్లమెంటులో ఆ బిల్లు వచ్చిన తరువాత అమలు జరపడం జరుగుతుంది పీనల్ ఇంటరెస్ట్ గురించి కూడా సభ్యులు ప్రస్తావించారు శిస్తులో రాయితీలు ఇవ్వడం జరిగింది నీటి తీరువ విషయంలో కూడా రాయితీలు ఇవ్వడం జరిగి ది అన్‌సీజన్ కాబట్టి కట్టలేరని వాయిదా వేయవలసిందని కోరారు ఇప్పటినుంచి డిశంబరు వరకు వాయిదా వేయడం జరిగింది రాయితీలు ఇవ్వమని, 31 డిశం బరు వరకు పొడిగించమని కోరివున్నారు ఈ విషయం పరిశీలనచేస్తుందని మనవి చేస్తున్నాను రిజిస్ట్రేషన్ స్టాంప్స్ విషయంలో నాగిరెడ్డిగారు 37 లక్షల రూపాయలు ప్రింటింగ్, వీటికి సంబంధించిన ఖర్చులు అవుతాయని చెప్పారు ప్రింటింగుకు రు 5 66 000 అవుతుంది కాని concession కు రు 15 లక్షల దాకా అవుతుంది దీనిలో సేవింగ్సుకోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది పశ్చిమ గోదావరి జిల్లాలో కొత్తగా పైలట్‌స్కీమ్ పెట్టారు సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో పబ్లిక్ కౌంటర్స్ పెట్టి అమ్మిస్తున్నారు అదికూడా చక్కగా నడు స్తున్నది దానిని ఇతర ప్రాంతాలకు విస్తరింపచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తు న్నది బ్యాంకుల ద్వారా, సహకార సంస్థలద్వారా ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది పోస్టు ఆఫీసులద్వారాకూడ ఇప్పించడం జరుగుతుంది నైకలూరు తాలూకా బంజరు భూముల గురించి చెప్పారు వాటిని ఇండివిడ్యువల్‌గా

చెప్పిన వాటిని గురించి ప్రభుత్వం చర్య తీసుకుంటుందని మనవిచేస్తూ ఈ డిమాండ్సును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను

Sri D Venkatesham —In the note, it is said "There are apprehensions of drought conditions setting in some areas of the State like Chittoor district The position is being watched and appropriate measures will be taken" కాబట్టి ప్రస్తుతం చేయదలచిన కార్యకలాపాలు ఏమిటో తెలియచేస్తారా ?

శ్రీ ఎం వి కృష్ణారావు — నెల్లూరు జిల్లా శాసనసభ్యులను అధికారులను పిలవడం జరిగింది ఆరోజు ఈ విషయం డిస్కస్‌చేసి ఏమిచర్యలు తీసుకోవాలో ఆ meeting లో తేలుస్తారు

శ్రీ ఎం ఓంకార్ (నరసంపేట) — భూ సంస్కరణల చట్టం దాని పరిమితులు ఏమి వున్నా ఈ రోజున విపరీతంగా గ్రామాలలో భూస్వాములు భూములు అమ్ముతున్నారు దానిని అరికట్టడానికి నిర్దుష్టంగా ఏమి చర్యలు తీసుకుంటారు ? మేము అధికారుల దృష్టికి తీసుకవచ్చినప్పుడు కూడ ఏమీ పట్టించుకోవడంలేదు జరిగిపోతోంది గవర్నమెంటు లాండ్సు విషయంలో నర్సంపేట తాలూకాలో నాలుగు వేలమంది పేదజలకు పట్టాఫారాలు ఉన్నాయి గాని భూమి రాలేదు ధనికుల క్రింద భూస్వాముల క్రింద ఉన్నది ఆ విషయంలో నిర్దుష్టంగా ఏమి చర్యలు తీసుకుంటారు ? కైకలూరు తాలూకా విషయంలో లావోని పట్టాలు అయిన భూమిని కొనడం చట్టవ్యతిరేకమని 99 సంవత్సరాలు లీజుకు తీసుకొని ఆ భూములను కాజేసి ఎరువులను ఎత్తుకొని ఇప్పటికి కొన్ని వందల వేల బస్తాలు బ్లాక్ చేసుకొన్నారు ఇంకా ఎత్తుకుంటున్నారు దానిని గురించి వివరంగా చీఫ్ మినిస్టరుకు 20 వ తారీఖున మెమొరాండం ఇచ్చినాము నిన్న రిఫరెన్సు సందర్భంలో కాపీ కూడా యిచ్చాము వారికి దానిని గురించి ఏ చర్యలు తీసుకుంటారు ? నరసంపేట తాలూకాలో లంబాడీలు, యితర పేద హరిజనుల ఖబ్జా భూములను రాజకీయబాధితుల పేరుతో వారికి యిస్తే, వాళ్లు యింకొకరికి అమ్మితే వాళ్లు యింకొకరికి అమ్ముతున్నారు ఇప్పుడు అక్కడ వారిని పోలీసు సహాయంతో బేదఖలు చేస్తున్నారు వాటి గురించి ఏమి చేయదలచుకున్నారు ?

శ్రీ జె వెంగళరావు —భూముల మార్పిడి గురించి ఓంకార్ గారు చెప్పారు. ప్రభుత్వం చట్టం తీసుకువచ్చింది ప్రభుత్వ భూములు పెద్దవారు స్వాధీనంచేసుకున్నారని, బైఫోర్స్ పేదవారిని ఎవిక్ట్ చేస్తున్నారని, కైకలూరు తాలూకాలో వారు చెప్పినవి ప్రభుత్వ దృష్టికి వచ్చాయి ఇప్పుడే కృష్ణాజిల్లా కలెక్టరు ఎవిక్షన్ స్టార్ట్ చేశారు నరసంపేట తాలూకాలో ప్రభుత్వభూములలో వారిని తొలగించడం, వాటిని ట్రైబ్స్‌కు యివ్వడం జరుగుతుంది

ఇంక, సీలింగుయాక్టు విషయంలో తమకందరికీ తెలుసు జనరల్ డిస్కషన్‌కు రిప్లయ్ సందర్భంలో నేను చెప్పాను, కేంద్రప్రభుత్వం నైన్త్ షెడ్యూలుకు రేపు

వచ్చే సెషన్‌లో అమెండుమెంటు తీసుకువచ్చిన వెంటనే యిక్కడ అమలు ప్రారంభ మవుతుంది ఇప్పుడు యిబ్బందిరాకుండా రీజనబుల్ కేసెస్‌కు ఎగ్జంప్షన్ యిస్తు న్నాము

* శ్రీ చల్లా సుబ్బారాయుడు :—అధ్యక్షా, గౌరవసభ్యులు 35 మంది యీ డిమాండ్సుపైన మాట్లాడారు చాలా సలహాలు యిచ్చారు చాలా విమర్శలు చేశారు ప్రధానంగా సభ్యులు మాట్లాడిన వాటి సారాంశం తీసుకుంటే, మన రాష్ట్రం మిగులు రాష్ట్రం అయినప్పటికీ కూడా ధరలు ఎందుకని యిక్కడ యింత ఎక్కువగా పెరిగాయి అనేది ఒకటి రెండవది చాలినన్ని ఫెయిర్ ప్రైస్ షాప్స్ పెట్టలేదని, పెట్టిన వాటికికూడా చాలినంత ధాన్యం అందజేయలేదని, డిస్ట్రిబ్యూషన్‌లోకూడా అక్కడక్కడ లోపాలు వున్నాయని, అలాగే ప్రొక్యూర్ మెంటుగురించి కావచ్చు డిస్ట్రిబ్యూషన్ గురించి కావచ్చు, మెయిన్‌గా యీ విషయాలగురించి చెప్పారు మీకు తెలుసు ఈ సంవత్సరం, గత రెండు సంవత్స రాలకంటే కూడా ఎక్కువ పంట పండింది, నిజమే పండినప్పటికీ, ఈ ధరల పెరుగుదల అనేది కేవలం మన ఒక్క రాష్ట్రానికే వర్తిస్తున్నది కాదు, ఇది ఆలిండియా ఫినామినా ఇన్‌ఫ్లేషన్ ప్రభావం మొత్తం దేశంమీద వుంది కాబట్టి రాష్ట్రప్రభుత్వం చేయగలిగినది ఒక్కటే మన రాష్ట్రంలో పండిన వాటిలో ధరలు అదుపులో పెట్టడానికి పండిన ధాన్యమంతా ప్రభుత్వం తీసుకుని, ఒక ఏజెన్సీ ద్వారా అవసరమయినంత డిస్ట్రిబ్యూట్ చేయడమొక్కటే పద్ధతి, రెండవది అది చేయలేనప్పుడు బఫర్ స్టాకు ద్వారా ధరలు పెరిగినప్పుడు, మార్కెట్‌లో రిలీజ్ చేయడం ఫెయిర్ ప్రైస్ షాప్స్‌ద్వారా, ఓపెన్ మార్కెట్ ద్వారా ప్రజలకు అందజేయడం, ఇంక, యిప్పుడు మన రాష్ట్రమేగాక, యితర రాష్ట్రాలు కూడా యీ హోల్‌సేల్ ట్రేడ్ టేకోవర్ చేయాలని సూత్ర ప్రాయంగా నిర్ణయం చేసినా, దానిని కొంతవరకు వీట్‌కు సంబంధించినంతవరకు అమలు జరిపిన తరువాత, దాని సాధకబాధకాలు దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సఫిషియెంట్ బఫర్ స్టాక్ లేని కారణంచేత, వాటి అనుభవాన్నిబట్టి వీట్‌ను టేకోవర్ చేయడం, ప్రాక్టికల్ డిఫికల్టీస్‌ను దృష్టిలో పెట్టుకుని వారు సవరించడం జరిగింది ఇటువంటి పరిస్థితిలో మన రాష్ట్రంలో రైస్ విషయంలో టేకోవర్ చేసి, సరఫరా చేయడానికి ప్రస్తుతం అవకాశాలు లేవు అందువల్ల, రైస్ ట్రేడ్ టేకోవర్ చేసే ప్రసక్తి ప్రస్తుతం లేదు మీకు తెలుసు, ప్రొక్యూర్‌మెంటు 7 లక్షల టన్నులు చేయడం జరిగింది ఇందులో మూడు లక్షల టన్నులు సెంట్రల్ గవర్నమెంటు పూల్‌కు యివ్వడం, మిగతాది మన రాష్ట్రంలో ఫెయిర్ ప్రైస్ షాప్స్‌ద్వారా చేయడం జరుగుతుంది రాబోయే నాలుగు మాసాలు గడ్డు మాసాలు కాబట్టి, యింకా అవసరమైన చోట్ల యీ షాప్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది రిలీజ్ చేయడం జరుగుతుంది ధరలు పెరగడానికి యింకొక కారణం కూడా వుంది గత సంవత్సరం కోర్సు గ్రెయిన్ పండడం, ఇంటర్ డిస్ట్రిక్టు మూవ్‌మెంట్ లేకుండా స్టేట్ గవర్నమెంటు చర్యలు తీసుకున్నది ఈ సంవత్సరం స్టేట్ గవర్నమెంటును కన్‌సల్ట్ చేయకుండా కోర్సు రైస్ సెంట్రల్ గవర్నమెంటు లిఫ్ట్ చేసినది ఇతర రాష్ట్రాలకు కొంత పోయినది

దీనివలన రైస్ ధర పెరిగింది. అంతేగాక, ధరల పెరుగుదల ఆలిండియా ఫిగర్ 28 పర్సెంట్ అయితే మన రాష్ట్రంలో 17 పర్సెంట్ వరకు వుంది. ఇది ఆలిండియా ఫినామినా.

శ్రీ డి. వెంకటేశం :—అలాగే పర్ కాపిటా ఇన్‌కం గురించి కూడా చెప్పండి.

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—దానికీ, దీనికీ సంబంధం లేదు. ధరలు పెరగడానికి కన్‌స్యూమర్స్ కూడా కొంతవరకు కారణం. టు సర్టెన్ ఎక్స్టెంట్ దె ఆర్ ఆల్‌సో రెస్పాన్సిబుల్. అవసరమైన దానికంటే ఆరు మాసాలకు కావలసినది, ఏడు మాసాలకు కావలసినది ఒక్కసారే కొనుక్కొని దాచుకోవడం జరుగుతున్నది.

శ్రీ యం. నాగిరెడ్డి :—దాచుకోగలిగినది మామూలు కన్‌స్యూమర్ కాదు, భూస్వాములు మాత్రమే దాచుకోగలరు. ఒక ఉద్యోగి, వర్కర్ వీళ్ళు ఏమి దాచుకోగలరు ?

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—ఎవరయినాసరే, తమకు అవసరమైన దానికంటే ఎక్కువ దాచుకొనడంవలన కూడా దీనికి కారణమవుతున్నది. దాని ప్రభావం కూడా ధరలు పెరగడంపై ఉంటుందని మనవిచేస్తున్నాను. ఇదివరకు ఎప్పుడూ లేనంతగా 7 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగింది. మొత్తం ఫుడ్‌గ్రెయిన్స్ అంతా స్టేటే తీసుకోవాలని వారు చెబుతున్నారు. గౌరవ సభ్యులకు కూడా తెలుసు. ఇందులో ప్రధానంగా ఒక విషయం దృష్టిలో పెట్టుకోవాలి. కేంద్ర ప్రభుత్వం కూడా నిర్ణయం చేసింది. ఎక్స్‌పెరిమెంటుగా ఒకటిన్నర సంవత్సరాలు చేసింది. ప్రాక్టికల్‌గా డిఫికల్టీస్ ఎదుర్కోవడం అయినా ఆ నిర్ణయాన్ని పూర్తిగా వదలుకోలేదు. దానిని సమన్వయించి—తాత్కాలికంగా యీ పరిస్థితులలో ప్రజల అవసరాలను తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వానికి వున్నది కనుక మిల్ లెవీ కానీ, ప్రొడ్యూసర్ లెవీగానీ చేసి ధాన్యం సేకరించి బఫర్ స్టాక్స్ పెట్టి—సెంట్రల్ పూల్‌గానీ—స్టేట్‌పూల్‌గాని పబ్లిక్ డిస్ట్రిబ్యూషను సిస్టం ద్వారా చేయడం తప్ప యింకొక పద్ధతి వీలు కాదు. ఓవర్ హెడ్ ఛార్జస్ ఎక్కువవుతున్నాయనేమాట చెబుతున్నారు. అందువల్లనే సివిలు సప్లయి కార్పొరేషను స్థాపన చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రాక్టికల్‌గా డిఫికల్టీస్ ఉన్నాయి. హంస అనే వెరైటీ ఉన్నది. దానిని ఒక ప్రాంతంలో సూపర్ ఫైన్ రైస్‌గా ట్రీట్ చేస్తే తెలంగాణాలో యింకొక విధంగా ట్రీట్ చేయడం—వాస్తవంగా డిఫికల్టీస్ వున్నాయి. వారి స్పెసిఫికేషన్సు ప్రకారం లెంగ్త్ యింత, బ్రెడ్త్ ఇంత ఉండాలనేది వున్నది. సాయిలును బట్టి, క్లయిమాటిక్ కండిషన్సును బట్టి వేరియేషన్సు ఉండడంవల్ల ఒకే వెరైటీకి, ఒకే జాతికి సంబంధించినది అయినప్పటికీ కూడా వేరువేరు ప్రాంతాలలో వేరువేరు కేటగిరీస్‌గా చేయడం జరిగింది. ప్రాక్టికల్ డిఫికల్టీస్ అనుభవంలో వుండబట్టే సివిలు సప్లయిల కార్పొరేషను ఏర్పాటు చేసి యీ సమస్యలు తీర్చడానికీ, ఓవర్ హెడ్ ఛార్జస్ తగ్గించడానికీ ఉద్దేశించి యీ ఏర్పాటు చేయడం జరుగుతున్నది. గ్రాడ్యువల్‌గా

ఫుడ్ కార్పొరేషన్ చేసే ఫంక్షన్సు యీ స్టేటు కార్పొరేషను ద్వారా చేయించే ప్రయత్నం ఉన్నది డిస్ట్రిబ్యూషన్ గురించి ఫెయిర్ ప్రైస్ షాపులున్నాయి పరశురామనాయుడుగారు శ్రీకాకుళం జిల్లాలో ఫెయిర్ ప్రైస్ షాపులు లేవు అన్నారు జిల్లావారీగా ఎన్ని దుకాణాలున్నాయో నా దగ్గర లిస్టు ఉన్నది

(పలువురు ప్రతిపక్ష సభ్యులు లేచిరి)

శ్రీ జె వెంగళరావు —నేను నా సమాధానంలో కూడా చెప్పాను ఈ నెల నుంచి అన్నిచోట్ల కూడా క్వాంటిటి ఎక్కువ చేస్తున్నాము ఎక్కడెక్కడ దుకాణాలు పెట్టాలనేది కూడా నిన్న శ్రీకాకుళం విశాఖపట్టణం కలెక్టర్సు వచ్చినప్పుడు మాట్లాడడం జరిగింది విశాఖపట్టణం జిల్లాలో యిదివరకు 4 వెల టన్నులు యిస్తుండేది యిప్పుడు 4,500 టన్నులు, శ్రీకాకుళం జిల్లాలో వేయి టన్నులిచ్చే దానిని 1500 టన్నులు కావాలంటే యిచ్చాము ఎక్కడ ఎక్కువ అవసరమైతే అక్కడ యివ్వడానికి వీలున్నది హైదరాబాదుకు కూడా 8,500 టన్నులు యిస్తున్నాము, అవసరమైతే దానిని యింకా పెంచడానికి కూడా అభ్యంతరం లేదు గౌరవసభ్యులు కూడా యీ దుకాణాలు ఎక్కడ యింకా కావాలో చెప్పవచ్చును ఈ చర్చతో సంబంధం లేకుండా—ఎక్కడ కావాలంటే అక్కడ యిస్తామని నేను యిదివరకే హామీ యిచ్చాను

శ్రీ డి. వెంకటేశం —కోర్సు రైసు ప్రొక్యూర్ చేయడం లేదని మంత్రి గారు చెబితే కోర్సు రైసు కిలో 1 40 చొప్పున జులై మొదటి తేదీనుంచి విక్ర యిస్తామని ముఖ్యమంత్రిగారన్నారు, దీనికీ దానికీ ఎట్లా పొసుగుతుంది ?

శ్రీ జె వెంగళరావు - మంత్రిగారు చెప్పినది కోర్సు రైస్ గురించి కాదు కోర్సు గ్రెయిన్—అంటే జొన్నలు, సజ్జలు, మొక్క జొన్నలు మున్నగు వాటికి కేంద్ర ప్రభుత్వం ఫ్రీ మూవ్‌మెంటు ఎలా చేసింది, ప్రొక్యూర్ చేయడం లేదు అని ఉద్దేశం కోర్సు రైస్ గురించి నేను చెప్పినది అక్షరాలా అమలు జరుగుతుంది

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ —ముఖ్యమంత్రిగారు లిస్టు చదివించినంత మాత్రాన ప్రయోజనం లేదు సరిపడునంతగా సప్లయి లేదనేది యిక్కడ వాదన

శ్రీ జె. వెంగళరావు —ఒకటవ తేదీనుంచి ఎక్కడెక్కడ కావాలో, అక్కడక్కడ సరిపడునంతగా యిస్తామని చెప్పాను ఇంకా ఎక్కడ కావాలో చెబితే కూడా యిస్తాము

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ —హైదరాబాదు, విశాఖపట్టణంవంటిచోట్ల నాలుగువేలో పదివేలో ఇస్తాలిచ్చే మాటలు వదిలి చట్టబద్ధమైన రేషనింగు అమలు చేయాలని యిక్కడ వాదన ఉన్నది ఈ సమస్య పరిష్కారం కానంతవరకూ

శ్రీ జె వెంగళరావు —ఇంకా అటువంటి ప్రమాదకరమైన పరిస్థితి రాలేదు. ఈ నాలుగు మాసాలూ పేదవారికి సరిపడా యిస్తే సరిపోతుంది ప్రస్తుతం పరిస్థితి బాగానే ఉన్నది

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ —గ్రామాలలో బస్తా ధాన్యం వంద రూపాయలమ్ముతోంది

శ్రీ జె వెంగళరావు —ఇండస్ట్రియల్ లేబరుకు, వ్యవసాయ కూలీలకూ కావలసినంత సప్లయి చేస్తాము ఎక్కడ అదనంగా షాపులు కావాలో చెప్పాలని కోరుతున్నాను

శ్రీమతి జె ఈశ్వరీబాయి —ఫెయిర్ ప్రైయిస్ షాపులు పెట్టి లాభం ఏమిటి? బియ్యం సప్లయి చేయాలి కదా,

శ్రీ సి హెచ్ సుబ్బారాయుడు — నెలసరి సప్లయి చేస్తున్నాము ఇంకా దుకాణాలు పెంచుతాము, ఎలాటుమెంటు కూడా పెంచుతాము అని చెబుతున్నాను

శ్రీ జె వెంగళరావు —సమస్య వుంటే పల్లెటూళ్ళతో వున్నవారికికానీ సిటీలో—హైదరాబాదు సిటీలో 8 500 టన్నులు యిస్తున్నాము సిటీలో వున్నవారికి పెద్ద గ్రీవెన్సు లేదు

శ్రీమతి జె ఈశ్వరీబాయి —పల్లెటూళ్ళలో షైముకు సప్లయి కావడం లేదు

శ్రీ సి హెచ్ సుబ్బారాయుడు —ఇక, గౌరవ సభ్యులు కొన్ని ఇండివిడ్యువల్ కేసులగురించి చెప్పారు వాటిని గురించి పరిశీలన చేసి చర్యలు తీసుకుంటాము చక్కెరకు సంబంధించి ఒకరిద్దరు చెప్పారు మన స్టేటులో షుగర్ ప్రొడ్యూస్ అవుతోంది, మనకు సరిగా ఎలాటుమెంటు రావడం లేదనే మాట చెప్పారు కేంద్ర ప్రభుత్వంవారు ఎలాటు చేయాలి అయితే ఏ ఫ్యాక్టరీనుంచి ఏ స్టేటుకు అనే విషయమున్నది దీనిని గురించి మేము రిపీటెడ్‌గా కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది వారి ఎలాటుమెంటును బట్టి మనం చేయక తప్పింది కాదు శ్రీకాకుళం నుంచి నిజామాబాదు రావడం, నిజామాబాదునుంచి యింకొక స్టేటుకు పంపించడం—యిది స్టేటు గవర్నమెంటు ఆధీనంలో లేదు కేంద్ర ప్రభుత్వం

శ్రీ వి చక్రధరరావు —మార్పు తేవడానికి మనం ప్రయత్నం చేయవచ్చు కదా

**Sri Ch Subbarayudu** —For the last two years we are repeatedly bringing to the notice of the Government of India In spite of this, it is their policy

శ్రీమతి జె ఈశ్వరీబాయి —నిజామాబాద్ షుగర్ మదరాసుకు పోతోంది, మదరాసుది యిక్కడకు వస్తుంది పల్లెటూళ్ళలోగానీ, సిటీలలోగానీ సరిగా దొరకదు

శ్రీ జె వెంగళరావు —బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీ రెండేళ్లనుంచి పని చేయడం లేదు అక్కడనుంచి ఎక్కడకు పోతుంది?

శ్రీ ఎం నాగిరెడ్డి —రాములవారికి హనుమంతునివలె కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్ర ప్రదేశ్ బంటుగా ఉంటున్నది కదా అటువంటప్పుడు మనకు వారు ఎందుకు యివ్వడం లేదు ?

శ్రీ సిహెచ్ సుబ్బారాయుడు —కేరళలోకూడా యిదే పరిస్థితి ఉన్నది కదా

శ్రీ ఎం నాగిరెడ్డి —వారి టీ తోటలన్నీ స్వాధీనం చేసుకున్నారు వారికి లేని ఆహార పదార్థాలగురించి ఎందుకు చెబుతారు ?

శ్రీ జె వెంగళరావు —వారు ఎన్ని స్వాధీనం చేసుకున్నా మనం బియ్యం పంపిస్తేనే వారు తినె స్థితిలో వున్నారు

శ్రీ ఎం నాగిరెడ్డి —సివిలు సప్లయిల మంత్రిత్వం ఒక నెల రోజులు మాకు యిస్తారా

శ్రీ జె వెంగళరావు —ఇటువస్తే—యిస్తాము

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ —చల్లా సుబ్బారాయుడుగారు మంత్రిగాక పూర్వం ప్రజలమీద ప్రేమ ఒలకబోసేవారు వారి స్థానం మారిన తరువాత వారు పడే ఆందోళన మరచిపోయారు

శ్రీ సిహెచ్ సుబ్బారాయుడు —ప్రాక్టికల్‌గా పరిమితులనుబట్టి ఎంత వరకు, ఏమి చేయడానికి అవకాశమున్నదనేది చూచి వున్న పరిమితులలో చేయడానికి ప్రయత్నం నేను సభ్యునిగా వున్నప్పుడూ యిప్పుడుకూడా అదే ప్రయత్నంలో వున్నాను వారు అపొజిషనులో ఉన్నారు గాలరీ వారి పార్టువారు ప్లే చేస్తున్నారు

ఇక గోధుమకు సంబంధించి 80 వేల టన్నులు అవసరముంటే 10 వేల టన్నులు ఎలాటు చేసిన కారణంచేత—ఫ్లోర్ మిల్సుకు నాలుగువేలు పోతుంది, మిగతాది పల్లెకు డిస్ట్రిబ్యూషను ద్వారా యిస్తున్నాము రంగదాసుగారు కిరోసినుగురించి చెప్పారు పరిమితమైన ఎలాటుమెంటు వున్నది కనుక వున్న దానినిబట్టి పంచడం జరిగిందని మనవి చేస్తున్నాను కోర్సు గ్రెయినుకు సంబంధించినంతవరకు ప్రొక్యూర్ చేయలేదు క్రిందటిసంవత్సరం చేయడం జరిగింది వారు లిఫ్టు చేసినందువల్ల ధరలు పెరిగాయి రంగదాసుగారు టార్గెట్స్ ఎచీవ్-చేశారు కదా, యింకా ఎందుకు ప్రొక్యూర్ చేస్తున్నారు,
12-50 p m యిప్పుడైనా వదిలిపెట్టవచ్చుకదా అన్నారు నాగిరెడ్డిగారు ఇంకా కొంతమంది ఎక్కువ చవక దుకాణాలు పెట్టాలని చెప్పారు వీలైనంతవరకు ధాన్యాన్ని సేకరించి రాబోయే నాలుగు మాసాలలో అదనంగా దుకాణాలు పెట్టి అవకాశం ఉన్నంతవరకు ధరలను అదుపులో పెట్టే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని గౌరవ సభ్యులకు చెబుతూ ప్రతిపాదించిన కట్ మోషన్స్ విత్‌డ్రా చేసుకుని డిమాండును పాస్ చేయాలని కోరుతున్నాను

శ్రీ డి వెంకటేశం —బెల్ట్ ఏరియాలలో చెక్ పోస్టులు పెట్టారు ఇటీవల 10 మైళ్ల రేడియస్‌లో డి ఆర్ వో పర్మిషన్ లేకుండా మూవ్‌మెంటు లేకుండా రిస్ట్రిక్షన్స్ పెట్టారు ఇదివరలో ఐదు మైళ్లవరకే ఉండేది చెక్ పోస్టులను పెంచిన తరువాత బెల్ట్ ఏరియాలను ఎందుకు ఫ్రీ జోన్‌గా చేయకూడదు?

శ్రీ ఎమ్ ఓంకార్ —ఆహార సమస్యపై మేము ఒక ప్రతిపాదన చేసాము ఐదెకరాలు లోపల ఉన్న వారిపై లెవీ మాఫీ చేసి ఆ పైన 10 ఎకరాల లోపల ఉన్న వారినుంచి వారి వ్యవసాయ అవసరాలు, కుటుంబ అవసరాలు పోను తక్కువ ధరకు తీసుకోవాలని ఆ పైన నిర్బంధంగా తీసుకోవాలని ఆ విధంగా సేకరించిన కిలో రూపాయి చొప్పున అమ్మకానికి ఏర్పాటుచేయాలని కోరాం దీనిని కేబినెటులో ఆలోచిస్తారా? మరొకటి-గ్రామాలలో చవక దుకాణాలను పెడతాం అంటున్నారు ఇప్పుడైనా ఆ మాట అంటున్నందుకు సంతోషం ఈ రేటులో ఇస్తే పేదవారు కొనలేరనే విషయం దృష్టిలో పెట్టుకుంటారా?

శ్రీ పి జనార్ధనరెడ్డి —రైతులకు ఉత్పత్తి ఖర్చులు పెరిగాయి అందరికి తెలుసు నూటికి నూరుపాళ్లు పెరిగాయి ప్రొడ్యూసర్ లెవీ పెట్టి రైతులను ఇబ్బంది పెడితే ఉత్పత్తి పడిపోతుందని మనవిచేస్తున్నాను ఈ సమావేశంలో రేటు పెంచే ప్రకటన చేయాలని కోరుతున్నాను

శ్రీ మహమ్మద్ రజాబ్‌అలీ —మధ్య దళారీలపై ఆధారపడడమే ఆహార ధాన్యాల ధరలు పెరగడానికి కారణం దీనిని అరికట్టడానికి టోకు వ్యాపారాన్ని చేపట్టాలనే విషయంలో మంత్రిగారు ప్రస్తావించలేదు కిలో 115 పైసలకు అమ్మించాలని ఈ రోజున ప్రజలు అబాలగోపాలం కోరుతున్నారు

శ్రీ జె వెంగళరావు —ఓంకార్ గారు రూపాయి అన్నారు ఆయన ఇంకా ప్రొగ్రెసివ్

శ్రీ మహమ్మద్ రజాబాలీ —ప్రొక్యూర్మెంటు ధర తీసుకుని అంతా లెక్కలు వేసుకుని మేము చెబుతున్నాం

శ్రీ జె వెంగళరావు —రైట్ కు లెఫ్ట్‌కు తేడా అదే

శ్రీ ఎమ్ నాగిరెడ్డి —మీరు ఇచ్చే ప్రొక్యూర్మెంటు రేటు ప్రకారం మిల్లింగ్ ఖర్చులు, ట్రాన్స్‌పోర్టు ఖర్చులు కలుపుకుని మేము 115 పైసలు అంటున్నాం

శ్రీ సిహెచ్ సుబ్బారాయుడు —వెంకటేశం గారు అడిగినది - ఇంతకు ముందు 5 మైళ్లు ఉంది తమిళనాడులో 10 మైళ్లు ఉంది ఇండియా గవర్నమెంటు 10 మైళ్లు చేయాలని ఇన్‌సిస్ట్ చేస్తున్నది ఈ మధ్యనే ఎక్స్‌టెండ్ చేయడం జరిగినది స్మగ్లింగ్ పట్టుకోవాలంటే స్పాట్‌లో పట్టుకోవాలి ఐదు మైళ్ల లోపల అంటే అంతకు ముందు క్రైం చేసినట్లు కాదు లిమిటేషన్స్ పెట్టి 10 మైళ్లు చేయడం జరిగింది స్మగ్లింగ్ పట్టుకోడానికి ఆ విధంగా చేయడం జరిగింది అక్కడ పర్మిట్లు ఇచ్చి కొంత ఉదారంగా వ్యవహరించాలని చెప్పడం జరిగింది అక్కడనుండి ఇతర రాష్ట్రాలకు పోవడానికి వీలులేకుండా కొన్ని కట్టుదిట్టాలు చేయడం జరిగింది టోకు వ్యాపారం తీసుకోవడం విషయం—ప్రిన్సిపల్ విషయంలో

ఇండియా గవర్నమెంటు నిర్ణయం తీసుకున్నది దేశంలో చాలినంత బఫర్ స్టాక్స్ లేకపోతే, గోడౌన్ సౌకర్యాలు లేకపోతే ట్రాన్స్‌పోర్టు అవకాశాలు లేకపోతే గ్రామస్థాయి వరకు డిస్ట్రిబ్యూషన్ సిస్టం లేకపోతే ఆహారం అంటే అవకాశం ఎక్కువగా జరిగే అవకాశం ఉంది గోధుమకు సంబంధించి ఇబ్బందులు వాటు ఫేస్ ఐనారు ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదురో, ఇలాగే ఉంది ఇతర దేశాల నుంచి ఇంపోర్ట్ చేసుకోడాని పరిస్థితులు అనుకూలంగా లేవు అందువల్ల ఇప్పుడుండే పద్ధతులనే ఇండియా గవర్నమెంటు అనుసరిస్తున్నది రు 1-15 లకు కిలో అమ్మాలంటే ప్రొక్యూర్మెంటు ధర దానిపై గోడౌన్ రెంట్ ఇంటరెస్ట్ ట్రాన్స్‌పోర్టు ఖరులు కలుపుకోవలసి ఉంటుంది ఇవన్నీ చూసి ఇప్పుడు పైన నిర్ణయం చేయకుండా రూపాయికి కిలో అంటే చాలా సబ్సిడీ ఇవ్వవలసి ఉం మద్రాసులో కూడా అన్నా రైస్ అని అమ్మారు స్టేటు గవర్నమెంటు భరించవలసి వచ్చింది మన ఆర్థిక పరిస్థితులు బాగుంటే రూపాయికి కిలో కాదు ఇంకా తక్కువకే అమ్మాలని ప్రభుత్వానికి ఉద్దేశం ఉంది మన ఆర్థిక పరిస్థితులనుబట్టి ఇంతకంటే తక్కువగా ఇవ్వడానికి ప్రస్తుతం వీలు కాదు జనార్ధనరెడ్డిగారు ఇప్పుడు కూడా విన్నారు కదా ప్రొక్యూర్మెంటు ధర పెంచాలని అన్నారు మార్కెటు ప్రైస్‌కు ప్రొక్యూర్మెంటు ధరకు ఎక్కువ వేరియేషన్స్ ఉండడంవల్ల ప్రొక్యూర్మెంటు ఎక్కువగా లేనందువల్ల ఈ గాప్ పెద్దగా కనిపించవచ్చును ఒక జిల్లాకు మరొక జిల్లాకు, ఒక జోన్‌కు మరో జోన్‌కు వ్యత్యాసాలు ఉండడంవల్ల చెక్ పోస్టులు తీసివేయడం జరిగింది రాష్ట్రం మొత్తం మీద ట్రాన్స్‌పోర్టు డిఫరెన్స్ తప్ప ఒకే ధర ఉండే అవకాశం కలుగచేస్తాం ప్రొక్యూర్మెంటు ధరను ఇండియా గవర్నమెంటు పెంచాలి తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేతులలో లేదు

శ్రీ డి వెంకటేశం — మంత్రి గారి యాక్షన్‌తో ఒక డాక్యుమెంటరీ ఫిలిం తీసి చూపిస్తే బాగుంటుంది

*శ్రీ సాగి సూర్యనారాయణరాజు — అధ్యక్షా, ఎప్పుడూ లేనిది ఎండోమెంటు డిమాండు సభ వారు చర్చించే అవకాశం వచ్చింది

శ్రీ సి వి కె రావు - మీ శాఖ ధర్మాదాయ కాదా

శ్రీ సాగి సూర్యనారాయణరాజు — రావు గారు పత్రవారు, నేను ముసలి వాణ్ని ఓల్డ్ ఈజ్ గోల్డ్ అని మీకు తెలియును నాగిరెడ్డి గారు నిన్న రెంటచింతల నివేశన స్థలాలుగురించి మాట్లాడారు కొంత డబ్బు తీసుకుని ఇచ్చారని అన్నారు ఇంకా ఎక్కువ డబ్బు వచ్చేటప్పుడు ఆగి డబ్బు మాత్రమే ఇవ్వడం సబబా? దేవాదాయ సొమ్మును మన ఇష్టం వచ్చినట్లు కాక దాతలు ఏ విధంగా ఇచ్చారో ఆ విధంగా చేయాలి కదా మత సంబంధమైన పనులకు దేవాలయాల రినొవేషన్‌కు ఖర్చు చేయాలని దామోదరం రావు గారు, సూర్యనారాయణ గారు చెబితే ఏమిటి సెక్యులర్ స్టేటు కదా అని వీరు అన్నారు సెక్యులర్ స్టేటు అంటే వారికి అర్థం తెలుసునా అంటున్నాను ఇతర మతాలను గౌరవించాలనే కాని మన మతాన్ని బాగు చేసుకోవద్దని ఎక్కడ ఉంది?

శ్రీ సి వి కె రావు — స్పెక్యులర్ కాదు, సెక్యులర్ —

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— వారు లండన్ కో రెండు పరీక్షకు పోయి వచ్చారు కనుక వారికి బాగా ఫైనాన్సియల్ తెలుసు

శ్రీ సి వి కె రావు :— అది స్లాండర్ — నేనే పరీక్షలు చప్పలేదు

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— నేను మనవిచేసేదేమిటంటే—ఎక్కువ డబ్బు రాబట్టడం అవసరం దేవాదాయలకు చెందినది కదా అని మనం అపహారం చేయడం ధర్మం కాదు అన్నీ కూడా బీదలకు పంచమంటారు కొంత 1-00 p m
డబ్బు యిస్తారట డబ్బు ఇచ్చేవారు బీదలు ఎట్లా ఔతారు ?

శ్రీ ఎం నాగిరెడ్డి :— మొత్తం సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు కట్టడానికి స్థోమతు లేదంటున్నారు కనుక ఎకరానికి వేయి రూపాయలు అలడు యిస్తారు తక్కినది గవర్నమెంటు యిస్తుంది

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :— దేవాలయాలలో యిప్పటికే దీపాలు వెలగడం లేదంటున్నారు

శ్రీ ఎం నాగిరెడ్డి :— లాండ్ సీలింగ్ యాక్టు పరిధిలోకి దేవాలయాల భూములను కూడా తెస్తామని చెప్పారు

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :— అన్నారు గాని చేయగలరా అని అడుగుతున్నాను

శ్రీ ఎం నాగిరెడ్డి :— అన్నీ అనడం అనవాయితి అయిపోయింది అన్న దానికి భిన్నంగా పోవడం అనవాయితీ అయిపోయింది అన్న వాటిని అమలు జరపాలని మేము అడగడం తప్పా ?

శ్రీ కె రంగదాసు :— మాటలు చెబుతూంటారు

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :— ఓంకార్ గారు చాలా విషయాలు శలవిచ్చారు అసలు ఓంకారం సృష్టికి ముందు పుట్టింది ఓంకార్ గారు చెప్పిన దానిలో రెండు విధాలుగా మాట్లాడితే ఎట్లా ? మొత్తం భూములన్నీ పేదలకు యివ్వాలని చెబుతూ రామప్ప దేవాలయం భూములు మాత్రం వేలం వేస్తే ఎక్కువ డబ్బు వచ్చేది అన్నారు ఆ భూములను తీసి పేదలకు యిమ్మన్నారు దేవాలయాల భూములను ఆదాయం వచ్చే విధముగా చేయాలి గాని ఎవరికో యిచ్చి వేయడం చేస్తే దేవాలయ నిర్వహణ ఎట్లా జరుగుతుందో వారే శలవివ్వాలి అప్పన్న దొరగారు మాట్లాడారు చాలా తక్కువ ఆదాయం వచ్చే భూములకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సును వేశారన్నారు న్యాయమే, నిజమే ఒప్పుకుంటాను అది కూడా ఆఫీసర్సును పిలిచి మీటింగు పెట్టి ఎనిమిది వేలు, పది వేలు, నాలుగు వేలు మూడు వేలు ఆదాయం ఉన్న వాటికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సును వేసి తక్కిన వాటి విషయం ఆలోచిస్తాము ఏదైనా నిర్ణయం తీసుకున్న తరువాత మనవి చేస్తాను చక్రధర రావుగారు మూడు సంవత్సరాలు

చేయాలన్నారు ఆరు సంవత్సరాలుంటేనే సరిగా వసూలు కావడం లేదు ఇట్లా మాట్లాడుతున్నారు మూడు సంవత్సరాలు చేయడం ఎట్లా? కంటిన్యూవస్‌గా శిస్తులు చెల్లించేవారిని తొలగించకుండా వారి కన్‌సెంటుతోనే ఎక్కువ చేసుకోవాలనుకుంటున్నాము అది కూడా ఆలోచించి మా ఉద్యోగులతో మాట్లాడి

శ్రీ సి వి కె రావు —వారు మా ఉద్యోగులు కారా?

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు — మీరు మా పార్టీ అంటున్నారు కాబట్టి మా ఉద్యోగులు అంటున్నాం

శ్రీ డి వెంకటేశం —మీ ఉద్యోగులే అనండి

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు —ఎన్ వెంకటరత్నంగారు అర్చకులకు జీతాలు సరిపోవడం లేదు, జీతం పెంపుదల చేయాలని పిన్న విస్తూ 30 వ సెక్షను క్రింద చర్య తీసుకోవాలని, పరీక్షా నియమాలు సరి చేయాలని ఆగమశాస్త్ర పాఠశాలలు ఏర్పరచాలని, లంచాలను అరికట్టాలని చెప్పారు పూజార్ల విషయంలో పాఠశాలలున్నాయి ఆగమశాస్త్ర పాఠశాలలు తిరుపతిలోను సింహాచలంలోను ఉన్నవి ప్రయివేటువి మహానందిలోన, విజయవాడలోను, రాజమండ్రిలోను యితర చోట్ల చాలా ఉన్నాయి వారికి తెలియక ఏమీ లేవనుకున్నారు అవి సరిగా నడిపడంలో వారుకూడా సహకారం చేయవలసిన బాధ్యత వారి పైన ఉంది బసప్పగారు శలవిస్తూ పెద్ద ఆస్థులున్న దేవాలయాలలో సరిగా జరగడం లేదని చెప్పారు ఇండివిడ్యుయల్‌గా చెబితే ఈ విషయమై తప్పకుండా కలుగచేసుకుని ఎంక్వయిరీ జరిపించడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను

శ్రీ బి బసప్ప (ఉరవకొండ) -ఆస్థిలేని దేవాలయాలలో దీపనైవేద్యములు సరిగానే జరుగుతున్నవి ఆస్థి ఉన్న దేవాలయాలలో దీపాలు వెలగడం లేదు

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు — శ్రీనివాసులురెడ్డిగారు చాలా ఉపన్యాసం చెప్పారు ఏమిటంటే అన్ని మతాలవారిని దేవాలయాలలో ఉద్యోగులుగా వేయాలట దేవాలయాలలో ప్రవేశించనివ్వాలట ఆయా మతాల వారు వారి యిష్టం వచ్చినట్లు చేసుకుంటున్నప్పుడు మన మతంవారు పద్ధతి ప్రకారం చేయవచ్చు కదా

శ్రీ ఎం నాగిరెడ్డి — మన మతం అంటున్నారేమిటి?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు — మతమే వద్దనేవారికి మన మతం అంటే ఏమిటి, వారు యిలా శలవిస్తున్నారా. రష్యావారు కూడా మతం కావాలనుకుంటున్నారు దేవుడున్నాడనుకుంటున్నారు రష్యా నుంచి మినిష్టరుగారు వచ్చారు నేను భోజనానికి వారితో కూర్చోవలసిన పరిస్థితి వచ్చింది మీ పోర్టుఫోలియో ఏమిటని అడిగారు రెలీజియస్ ఎండోమెంట్స్ అని చెప్పాను ఇట్ ఈజ్

యింపార్టెంట్ అన్నారు హౌ ఈజ్ యిట్ యింపార్టెంట్ హౌ యు సే దేర్ ఈజ్ నో గాడ్ అన్నాను యస్ ఇట్ ఈజ్ యింపార్టెంట్ అన్నారు వాట్ ఈ దిస్ నేర్చుకోండి

(హర్షధ్వానాలు)

శ్రీ సి వి కె రావు — ఏమి పాయింటు స్కోరు చేశారు

శ్రీ సాగి సూర్యనారాయణరాజు – శ్రీనివాసులు రెడ్డిగారు చెప్పింది చాలా శిథిలావస్థలో ఉన్న దేవాలయాలను పునరుద్ధరణ చేయడం గురించి వేసిన ప్రశ్న వారికి వారికి పార్టీలుంటే ఉండవచ్చు గాని యివతల ప్రశ్న వేసి 24 గంటలలో 15 గంటలలో చెప్పవలసి వచ్చేసరికి యిక్కడ లేకుండా ఉన్నారు తమరు ఆ రోజు అడ్డుకోకపోతే మా పరువు తీసేవారు నేను మళ్ళా ఆఫీసరు రిపోర్టు తెప్పించు కున్నాను చాలా ఎవ్యముగా ఆ మహానీయుడు సొంత డబ్బును 50 వెల రూపాయలను ఖర్చుపెట్టి రినోవేషను చేస్తున్నారని రిపోర్టు వచ్చింది మనం యిక్కడ అసెంబ్లీలో అవకాశం వచ్చింది కదా అని యిష్టానుసారముగా ఉపన్యాసాలు యివ్వడం కాదు దేవాలయ కి ఖర్చుచేయడంలో భక్తితో సొమ్ము వసూలుచేసి రెనోవేషను కార్యక్రమం చేస్తే పుణ్యం కలుగుతుందని మనవి చేస్తున్నాను చిన్నయ్యగారు దేవాలయాలకు ప్రభుత్వం ధనసహాయం చేయనక్కరలేదుగాని దుర్వినియోగం కాకుండా చూస్తే చాలునని శలవిచ్చారు

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం) — పాయింట్ ఆఫ్ ఆర్డర్ స5 మంత్రిగారు మాట్లాడుతూ యిక్కడ గౌరవ సభ్యులు హౌసులో లేరు, ం. దివరకు క్వశ్చను యిచ్చారు వాటిలో వెలిబుచ్చిన వాటిని విమర్శ చేశారు. శ్రీనివాసుల్ రెడ్డిగారు ఇచ్చినక్వశ్చను నెల్లూరులో జీర్ణదేవాలయాలపునరుద్ధరణకు తిరపతి దేవస్థానం శాంతను చేసిన మాట, అటువంటి దేవాలయాలు ఏవీలేవు అనే అంశంలో ఆ ప్రశ్నకు సమాధానంలేదు సరికదా అప్రస్తుతంగావేసినట్లు హేళనగా మాట్లాడుతున్నారు వారికి వచ్చిన సమాధానాలు అక్కడ నుంచి డిప్యూటీ కమీషనరు పోవడంలో కొన్ని కొన్ని జీర్ణదేవాలయాలనే పేరుతో వేపచెట్లు రాళ్లు ఉన్నాయి నిజాన్ని కప్పిపెట్టి ఒక గౌరవ సభ్యుని మీద విమర్శ చేయడం న్యాయమా తమరు ఆదేశం యివ్వాలి

మిస్టర్ స్పీకర్ — నాకు ఎట్లా తెలుస్తుంది

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు — అధ్యక్షా! తమ శలవైతే మనవి చేస్తాను రెవిన్యూ డిపార్టుమెంటు ద్వారా వచ్చింది, ఎండోమెంటు డిపార్టు ద్వారా తెప్పించలేదు ఎండోమెంటు ద్వారా కూడా సరైన భోగట్టా వస్తుంది చెట్టు ఉందని ఒప్పుకున్నాను చెట్టు ఉంటే చెట్టును పూజించడం లేదా? ఆ చెట్టు దగ్గర గుడి కడతానుంటే తప్పేముంది?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు — వేపచెట్టును జీర్ణదేవాలయం అంటే 90 వేపచెట్లు చూపించగలను

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—వరంగల్లులో జాతర అంటే ఏమిటి?

మిస్టర్ స్పీకర్ :— మీరు చెప్పేది చెప్పండి టైము పోతుంది

1-10 p m శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—యాళ్ల సూర్యనారాయణగారు, దామోదరరావుగారు మత ప్రచారము చేయాలని, దేవాదాయాన్ని సక్రమంగాను, సవ్యముగాను ఖర్చుపెట్టాలని శెలవిచ్చారు చాల సంతోషము ఉంచి అభిప్రాయాలను చెప్పారు మక్కా మసీదు పబ్లిక్ గార్డెన్స్ మసీదులగురించి ఒవాసీగారు చెప్పారు వారికి చెప్పిన సమాధానమే శ్రీమతి ఈశ్వరీబాయిగారికికూడ వర్తిస్తుంది సి వి కె రావుగారు లంచగొండితనముగురించి మాట్లాడినారు నిజమే నేను 5, 6 సార్లు కాకినాడ వెళ్ళాను నా ప్రోగ్రామ్ వారికికూడ వెడుతుంది వారు ఎప్పుడైనా దర్శనం యివ్వడం జరిగిందా? వారు అక్కడకు వచ్చి చెప్పినపుడు నేను జవాబు చెప్పంపోతే మాట్లాడవచ్చును

శ్రీ సి వి కె రావు :—ఎవరికి ఎవరు దర్శనము యివ్వాలి?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—"మేము మీ వూరు వచ్చినప్పుడు మాదగ్గరకు రావలసిన బాధ్యత మీది మీరు ఏ మూల సొఘంబులో వుంటారో" మాకు ఏమి తెలుస్తుంది? అప్పుడుదొరగారు కోనాడ దేవాలయముగురించి చెప్పారు నేను ఫారెస్ట్ మినిస్టరుగా వుండగా ధ్వజస్థంభముగురించి చెబితే తెచ్చారు ధర్మాత్ములుగా వారుకూడ ఎక్కువ శ్రద్ధ తీసుకొని బాగు చేయించాలని మనవి చేస్తున్నాను రంగదాసుగారు ఆఖరున మాట్లాడినారు ఎండోమెంటు హరో గోవిందా అన్నారు మనమంతా ఉత్తీర్ణులమైనాము సభ్యులందరూ తమ కట్ మోషన్స్‌ని ఉపసంహరించుకొని ఈ డిమాండును ఏకగ్రీవముగా ఆమోదించాలని కోరుతున్నాను

శ్రీ జి రాజారాం :—అధ్యక్షా, కమర్షియల్ టాక్సెస్ అడ్మినిస్ట్రేషనుమీద గౌరవ సభ్యులు మాట్లాడిన విషయాలను గమనిస్తే 4, 5 విషయాలను స్పష్టముగా చెప్పినట్లువుంది ఇందులోని లోపాలను, అవసరాలనుగురించి చెప్పారు అరియర్స్ సరిగా కలెక్ట్ కావడములేదు కలెక్ట్ చేయడములో డిపార్టుమెంటు చురుకుగా పని చేయడంలేదని శెలవిచ్చారు డిపార్టుమెంటును టైటెన్ చేశాము కలెక్షన్స్ చురుకుగా జరుగుతున్నవి పోయిన సంవత్సరమునకు ఈ సంవత్సరమునకు పోల్చి చూస్తే అరియర్స్ చాల తక్కువ వున్నవని తెలుస్తుంది ఈ సంవత్సరం 75 కోట్ల వరకు ఆదాయము పెరిగినది వచ్చే సంవత్సరం బడ్జెటు ఎస్టిమేట్స్ చూసినట్లయితే 100 కోట్లకు మించిపోతాము ఈ సేల్స్ టాక్స్ కన్స్యూమర్ మీద పడకుండా చూడాలన్నారు అది సాధ్యంకాదు హైకోర్ట్ తీర్పు ప్రకారం ఆ ఆక్టులో అమెండ్‌మెంట్ చేయడానికి వీలులేదు కన్స్యూమర్‌కి, ట్రేడర్‌కి సెపరేట్ అగ్రిమెంటు వుంటుంది కాబట్టి ఎలాంటి సవరణ చేయడానికి వీలులేదు కొబ్బరినూనెమీద మల్టీ పాయింట్స్ టాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఒకే పాయింటుమీద టాక్స్‌వుంది. మల్టీ పాయింటుమీద చేస్తూంటే కమీషనరుకు మిగిలినవారికి ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చి ఒకే పాయింట్‌మీద టాక్స్ వసూలు చేయాలని చెబుతాము. కరప్షన్, కరప్షన్

అంటున్నారు దాని విషయంలో ప్రత్యేకమైన సమాధానము చెప్పవలసిన అవసరం లేదనుకొంటాను ప్రతివారు కరప్షన్, కరప్షన్ అని చెబుతున్నారుకాని ఈ డిపార్టుమెంటులో ఈ ఫలానా మనిషి ఫలానాచోట చేశారు అని ప్రభుత్వ నోటీసుకు తీసుకువచ్చినపుడు యాక్షను తీసుకొనకపోతే గవర్నమెంటు అసమర్థులగురించి మాట్లాడవచ్చును. దేశమంతా కరప్షన్ వుందంటే ఏమి ఎట్లా? ఎక్కడ వుందో స్పెసిఫిక్ కేసు తీసుకురావాలి ఎంక్వయిరీ చేసి డిస్‌మిస్ చేయగలము ఎవ్వరూ అటువంటి పనులు చేయికుండా చర్య తీసుకొనగలము కరప్షన్, కరప్షన్ అని అనుకొని మన జాతిని మనమే అగౌరవపరచుకొంటున్నామని మనవి చేస్తున్నాను

శ్రీ కె రంగదాసు — ఆ మాట అని సభను అగౌరవపరుస్తున్నారు

శ్రీ జి రాజారాం — జనరల్‌గా మాట్లాడితే ఏమి అవుతుంది ఫలానా అసిస్టెంటు కమీషనరో, సేల్స్‌టాక్స్ కమీషనరో కరప్ట్ అని, వారివల్ల ఈ ట్రేడర్‌కి యిబ్బంది కలిగిందని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే వారిపైన చర్య తీసుకోవడానికి అవకాశము వుంటుంది

శ్రీ కె రంగదాసు — అధ్యక్షా మంత్రిగారిని నాతో రమ్మనమనండి ఎట్లా కలెక్ట్ చేస్తున్నారో చూపిస్తాను

శ్రీ జి రాజారాం — మరల జనరల్‌గా చెబితే ఎట్లా నేను విజిలెన్స్ ఆఫీసరును యిస్తాను యాంటి కరప్షన్ ఆఫీసరును యిస్తాను సహకరించమనండి స్పెసిఫిక్‌గా చెబితే ఆఫీసర్స్‌ని పంపించి పట్టిస్తాము ఇప్పుడుకూడ ఎన్నో కేసులు పెడుతున్నాము ప్రభుత్వ యంత్రాంగములో అవినీతి నిర్మూలన చేయాలనే దానిలో భేదాభిప్రాయము లేదు దానిని ఎదుర్కోవడానికి అందరూ సహకరించాలని మనవి చేస్తున్నాను ఎక్కడవున్నా ఐడెంటిఫై చేసి తక్కిన చర్యలు తీసుకొంటే బాగుంటుంది జనరల్‌గా కరప్షన్, కరప్షన్ అని మాట్లాడితే బాగుండదు

శ్రీ కె రంగదాసు — కమర్షియల్ చెక్‌పోస్ట్స్‌ని కంట్రోల్ చేయాలి

శ్రీ జి రాజారాం — సేల్స్‌టాక్స్‌వల్ల మనకు 100 కోట్ల రూపాయల ఆదాయము రాబోతున్నది గౌరవ సభ్యులు తమ కట్ మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకొని ఈ డిమాండ్‌ని ఏకగ్రీవముగా ఒప్పుకోవాలని మనవిచేస్తున్నాను

శ్రీ కె రంగదాసు — భూమిశిస్తు బాకీలను చెల్లించడానికి గడువును 1975 మార్చి ఆఖరువరకు అయినా పొడిగిస్తే బాగుంటుందని ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నారు

శ్రీ జె వెంగళరావు — ఇప్పుడు కలెక్షన్సును స్టాప్ చేశాము రైతుల నుంచి 60 కోట్ల రూపాయలవరకు అరియర్స్ వసూలు చేశారని చెప్పారు వీటిని మొదటి జులై నుంచి డిసెంబరు ఆఖరువరకు ఆపుచేశాము ఫస్ట్ జనవరినుంచి కలెక్షన్సు బిగిన్ అవుతుంది కన్సెషన్ వుండాలా లేదా అనేది తరువాత చూస్తాము

Mr Speaker — The question is

To reduce the allotment of Rs 7,50,48,000 for Land Revenue Dept by Rs 100/-

బంజరు భూములను ఇండ్లకొరకు పేదలకు పంచి పట్టాలివ్వలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా

To reduce the allotment of Rs 7,50 18 000 Land Revenue Dept by Rs, 100/-

For the failure of the Coverrment in speedy implementation of the land ceiling Act giving scope to the landlords to effect benami transactions and nullifying the objections for which the Act, is intended,

To reduce the allotment of Rs 7,50 48 0C0 for Land Revenue Dept by Rs, 100/-

For the failure of the Government in expediting the distribution of banjor lands, risuing of pattas delay in disposing of the application for house sites for the harijans and other backward class people

To reduce the the allotment of Rs 7,50,48,000 for Land Revenue Dept by Rs 100/-

అక్రమ నీటి సాగులపై విధించబడిన పెనాల్టీలను రద్దుచేయలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా

To reduce the allotment of Rs 7,50,48,060 for Land Revenue Dept by Rs 100/-

నిర్బంధ శిస్తు వసూళ్లను ఆపు చేయలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా

To reduce the allotment of Rs 7,50,48,000 foi Land Revenue Dept by Rs 100/-

38 ఇ హైదరాబాదు కౌలు దారీ చట్టంలోని సెక్షనును అమలు పెట్టుటలో జాప్యం జరుపుతున్న ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా

To reduce the allotment of Rs 7,50,4 ,000 for Land Revenue Dept by Rs, 100/-

బ్యాంకు అప్పులు పొందడానికి అవసరమైన సర్టిఫికెట్టును రివెన్యూ అధికార్లు వెంటనే ఇచ్చేందుకు తగిన శ్రద్ధ చూపని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా

To reduce the allotment of Rs, 7,50,48,000 for Land Revenue Dept by 100/-

(10) రూపాయలలోపు శిస్తు చెల్లించే సన్నకారు రైతులకు భూమి పన్ను మినహాయించలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా

To reduce the allotment of Rs 7,50,48,000 for Land Revenue Dept by Rs, 100/-

ప్రభుత్వ భూములను సాగు చేయుచున్న వేలాది మంది హరిజన, గిరిజన తదితర పేద రైతులను బేదఖళ్లకు పూనుకుంటున్న ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా

To reduce the allotment of Rs 7 50,48,000 for Land Revenue Dept by Rs 100

తెలంగాణాలో రక్షిత కౌలుదార్లు, అరక్షిత కౌలుదార్లకు ఇంతవరకు పట్టాలివ్వలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా

To reduce the allotment of Rs 7,50,48,000 for Land Revenue Dept by Rs 100

రాష్ట్రమంతటా లక్షలాది ఎకరములు, దేవాదాయ ధర్మాదాయ భూములు కౌలుదార్ల క్రింద నే వున్నప్పటికి వీటికి కౌలుదారుల చట్టం వర్తింపచేయని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా

To reduce the allotment of Rs 7,50,48,000 for Land Revenue Dept by Rs 100

ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాలలో ఒకే రకమైన కౌలుదారి చట్టమును ప్రవేశ పెట్టలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా

To reduce the allotment of Rs 7,50,48,000 for Land Revenue Dept by Rs 100

1972 లో ఆమోదించబడిన భూసంస్కరణల చట్టాన్ని ఇంతవరకు అమలు జరుపలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా

The cut motions were negatived

Mr Speaker — The question is

To reduce the allotment of Rs 7,50,48,000 for Land Revenue Dept by Rs 100

అదనపు ఖర్చులకు సంబంధించిన రెవెన్యూ బోర్డుకు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసులను రద్దు చేయనందులకు

2 ప్రజా సమస్యలు త్వరలో పరిష్కారము గాకుండా హెచ్చు ఆలశ్యమునకు కారణంగావున్న, అనేక దొంతరలలో నిండిన రెవిన్యూ పరిపాలనకు బదులు గ్రామం, తాలూకా, జిల్లా, రాష్ట్రం అనే దొంతరలలోనే పరిపాలన సాగించుటకు ప్రభుత్వం పూనుకోనందులకు

3 క్రమానుగత శిస్తు విధానాన్ని ప్రవేశ పెట్టుటకు ప్రభుత్వం పూనుకోనందులకు పేదరైతాంగంపై శిస్తు పూర్తిగా రద్దు చేయుటకు పూనుకోనందులకు పది రూపాయల లోపు శిస్తు మాఫీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినప్పటికి సక్రమంగా అమలు జరపనందులకు

4 ఎన్నో సంవత్సరాల క్రితం జరిగిన సర్వే సెటిల్ మెంటు తిరిగి సర్వే సెటిల్ మెంట్ చేయించి భూమిశిస్తు తరములను తగు విధంగా మార్పు చేయుటకు పూనుకోనందులకూ

5 జమీందారీ ఇనాందారీ రద్దు ఫలితంగా సర్వే సెటిల్ మెంటు జరిగిన చోట్ల రికార్డులు ప్రింటు చేయించని ఫలితంగా ఆ రైతాంగం అనేక ఇబ్బందులకు గురి అగుచున్నందుకు

6 వ్యవసాయోత్పత్తికి నికరమైన, సరిపడ ధరల గ్యారంటీ, మార్కెటింగు సౌకర్యాలు కల్పించవలసినందులకు రైతాంగానికి అవసరమైన రసాయనిక ఎరువులు, వ్యవసాయ పనిముట్లు కంట్రోలు ధరలకు సప్లయి చేయనందులకు, అవసరమైన ఋణ సౌకర్యాలు కల్పించనందులకు

7 మిగులు ధాన్యాన్ని క్రమానుగత పద్ధతిలో భూస్వాముల వద్దనుండి సకాలములో సేకరించి ఫెయిర్ ధరల దుకాణాల ద్వారా పేద ప్రజలకు సప్లయి చేయనందులకు

8 జాయింటు పట్టాలను విరగొట్టి రైతాంగానికి ఒంటి పట్టాలు మంజూరు చేయనందులకు, భూములకు సంబంధించిన సర్వేనంబరు, విస్తీర్ణము, శిస్తు పట్టా నంబర్లు వగైరా వివరాలతో రైతాంగానికి ప్యాస్ పుస్తకాలు సప్లయి చేయనందులకు

9 ఎన్నో సంవత్సరాలుగా సాగుఅవుతున్న బంజరు భూములకు పర్మెనెంటు పట్టలు మంజూరు చేయనందులకు ప్రాజెక్టుల క్రింద భూములపై విధించిన నిషేధాన్ని ఎత్తి వేయనందుకు భూసంస్కరణ చట్టం అమలుకు పూనుకోనందుల

The motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 7,50,48,000 for Land Revenue Dept by Rs 100

ప్రయివేజి పెన్షను వసూలు చేసికూడా ప్రయివేజి పథకాలను సక్రమంగా నిర్వహించి, రైతాంగాన్ని ఆదుకోనందులకు

To reduce the allotment of Rs 7,50,48,000 for Land Revenue Dept by Rs 100

గ్రామోద్యోగులను, గ్రామ నౌకర్లను పూర్తి కాలపు ఉద్యోగులుగా గుర్తించి, వారికి వేతనాలు పెంచుటకు పూనుకోనందులకు

To reduce the allotment of Rs 7,50,48,000 for Land Revenue Dept by Rs 100

నాగార్జున సాగర్ ఆయకట్టు లోకలైజేషన్‌లో కొన్ని లోపాలున్నవని ప్రభుత్వం గుర్తించినప్పటికి రీలోకలైజేషన్ చేయుటకు ఆలశ్యం చేస్తూ యీ లోపల అక్రమ సాగు పేరుతో విపరీతంగా పెనాల్టీలు విధించుచున్నందులకు

To reduce the allotment of Rs 7,50,48,000 for Land Revenue Dept by Rs 100

బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో తయారుచేసిన పద్ధతులపైననే రివిన్యూ రికార్డులు యిప్పటికీ తయారు అవుతున్నవేగాని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణ్యంగా సులభతరంగా రివిన్యూ రికార్డులు తయారు చేయించుటకు పూనుకోనందులకు

To reduce the allotment of Rs 7,50,48,000 for Land Revenue by Rs. 100

ఆంధ్ర ప్రదేశ్‌లో భూసంస్కరణ చట్టాన్ని యింతవరకు అమలు జరుపనందుకు

To reduce the allotment of Rs 7,50,48,000 for Land Revenue Dept by Rs 100

రైతాంగం పండించే పంటకు [illegible] ధరల పథకాన్ని ప్రవేశ పెట్టనందులకు

To reduce the allotment of Rs 7,50,48,000 for Land Revenue Dept by Rs 100

వర్షాభావంవల్ల నిరంతరం కరువు కాటకాలకు గురి అవుతున్న ప్రాంతాల్లో శాశ్వత కరువు నివారణకు తగు పథకాలను చేపట్టనందులకు

To reduce the allotment of Rs 7,50,48 000 for Land Revenue Dept by Rs 100

గుంటూరుజిల్లా పల్నాడు తాలూకాలో కరాలపాడు గ్రామ కర్ణంపై అవినీతి ఆరోపణలు రుజువైనప్పటికి యింతవరకు ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసికోనందులకు

To reduce the allotment of Rs 7,50,48,000 for Land Revenue Dept by Rs 100

గుంటూరుజిల్లా పల్నాడు తాలూకా కరాలపాడు పెద అగ్రహారం, పొందుగుల, కోనంకి మొదలైన గ్రామాల కర్ణములు రైతులకు ఎరువులకార్డులు యిచ్చుటకు విపరీతంగా లంచాలు తీసుకుంటున్నట్లు ఫిర్యాదులు వచ్చినప్పటికి యింతవరకు ఎలాంటి చర్యలు తీసుకోనందుకు

To reduce the allotment of Rs 7,50,48,000 for Land Revenue Dept by Rs 100

To focuss attention on the survey errors and the failure of the administration to give relief in this connection

Mr Speaker —The cut motions were negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 7,50,48,000 for Land Revenue Department by Rs 100

Since the Government have not accepted to abolish the existing land revenue system and to introduce graded system of land revenue which could give more income to the State exchequer and relief to the ordinary peasant

The cut motion was negatived

Sri M Omkar pressed for a division and the House then divided Ayes-10, Noes-85

The cut motion was negatived

Mr Speaker —The question is .

To reduce the allotment of Rs 7,50,48,000 for Land Revenue Department by Rs 100

Since the Government could not fulfill its promise to complete the assignment and distribution of Government lands to the landless poor within a few months as it was promised by the Finance Minister in the February Assembly Session, 1974

The cut motion was negatived

Sri M Omkar pressed for division and the House then divided Ayes-13, Noes-85

The cut motion was negatived

Mr Speaker — The question is

To reduce the allotment of Rs 7,50,48,000 for Land Revenue by Rs 100

To demand abolition of land revenue to poor peasants holding 5 acres and below

The cut motion was negatived

Sri C V K Rao pressed for division and the House then divided thus, Ayes-14 Noes-85,

The cut motion was negatived

Mr Speaker — The question is

To reduce the allotment of Rs 7,50,48,000 for Land Revenue by Rs 100

For Government's failure to implement Ceilings Act

Mr Speaker --The cut motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 1,42,07,000 for Stamps and Registration by Rs 100

పెద్ద విలువగల స్టాంపులకంటె, చిన్న విలువగల స్టాంపులపై స్టాంపు వెండర్లకు ఎక్కువ కమీషన్ వచ్చును గనుక చిన్న విలువగల స్టాంపుతో అమ్మకానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోనందులకు స్టాంపుల అమ్మకంలో బ్లాకు మార్కెటు జరుగుచున్నందులకు, రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటులో జరుగుతున్న లంచగొండితనాన్ని అరికట్టేందుకు

The cut motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 1,42,07,000 for Stamps and Registration by Rs 100

For Government's failure to supply adequate quantity of stamps and for allowing very low commission in sale of stamps

The cut motion was negatived

Mr. Speaker —The question is.

To reduce th allotment of Rs 2 18,01,000 for Commercial Tax Administration by Rs 100

సేల్సుటాక్సు డిపార్టుమెంటులో జరుగుచున్న అవినీతిని అరికట్టుటకు ప్రభుత్వం పూనుకోనందులకు, టాక్సు రూపంలో రావలసిన మొత్తాలను క్రమంగా రాబట్టుటలో విఫలమవుతున్నందులకు, పన్ను ఎగవేతదారులపై కఠిన చర్యలు తీసికోనందుకు ఒక చోట మాత్రమే సేల్సుటాక్సును విధించే పద్ధతిని ప్రవేశ పెట్టనందులకు పేద ప్రజలు వాడుకునే వస్తువులపై సేల్సుటాక్సును రద్దు చేయుటకు పూనుకోనందుకు

Sri M Nagi Reddy —pressed for divisions and the House then divided, Ayes-15, Noes-55 ,—Neutral-Nil

The cut motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 2,18,01,000 for Commercial Tax Administration by Rs 100

In view of the corruption that is eroding the Department

The cut motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 2,18,01,000 for Commercial Tax Administration by Rs 100

Working of the Commercial Tax Administration

The cut motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of 2,18,01,000 for Commercial Tax Admn, by Rs 100

For failure to collect tax due and prevent evasion of taxes by rich and influential people

To reduce the allotment of Rs 2 89,49,000 for Civil Supplies Admn by Rs 100

ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం చేబట్టకుండా ధాన్యపు వ్యాపారాన్ని మిల్లర్ల మధ్యదళారులు, దయాదాక్షిణ్యాలకు వదలి, ప్రజలయొక్క జీవన పరిస్థితులను దుర్భరము చేస్తున్న ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా

To reduce the allotment of Rs 2,89,49,000 for Civil Supplies Admn by Rs 100

హైదరాబాదు, విశాఖపట్టణముల్లో చట్టబద్ధ రేషనింగు ప్రవేశపెట్టి, మిగిలిన పట్టణాలలో యిన్‌ఫార్మల్ రేషనింగును అమలుజరుపలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా

To reduce the allotment of Rs 2,89 49,000 for Civil Supplies Admn by Rs 100

కిలో బియ్యం రు 1—15 లకు చౌకడిపోల ద్వారా ప్రజలకు అందించలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా

To reduce the allotment of Rs 2,89,49,000 for Civil Supplies Admn by Rs 100

వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధరలను నిర్ణయించలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా

To reduce the allotment of Rs 2,89,49,000 for Civil Supplies Admn by Rs 100

ఆహార పదార్థాల ధరలను అరికట్టలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా

The cut motions were negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 2,89,49,000 for Civil Supplies Admn by Rs 100

for the failure of the Government to prevent the steep rise in the prices of essential commodities to organise wide spread public distribution system with adequate supplied and the persistent refusal of the Government to take over whole sale trade in food grains

Sri M Nagi Reddy pressed for division and the House then divided

Ays—15, Noes—85,—Neutrals-Nil

The cut motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 2,89,49,000 for Civil Supplies Admn by Rs 100

ఆహారధాన్యాలు, జీవితావసర వస్తువులు చౌకదుకాణాలద్వారా పేద ప్రజలకు సరఫరా చేయనందులకు, సివిల్ సప్లయిశాఖలో అవినీతిని అరికట్టనందులకు

To reduce the allotment of Rs 2,89,49,000 for Civil Supplies Admn by Rs 100

In view of the failure of the Department to do justice to the people and the corruption that is rampant

The cut motions were negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 2 89,49,000 for Civil Supplies Admn by Rs 100

Supply of food grains in urban and rural areas

To reduce the allotment of Rs 2,89,49,000 for Civil Supplies Admn by Rs, 100

For failure to check black marketing and illegal hoarding

The cut motions were negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 38,74,000 for Administration of Religious Endowments by Rs 100

దేవాదాయ ధర్మాదాయ భూములకు పరిహారం చెల్లించి సంస్థల పోషణకు సదరు సొమ్మును బాండ్లరూపంలో వుంచి, ఈ భూములన్నీ కౌలుదార్లకే యాజమాన్యపు హక్కు ఇవ్వలేని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకముగా

The cut motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 38,74 000 for Administration of Religious Edowments by Rs 100 1-30 p m

దేవాదాయ ధర్మాదాయశాఖలోని అవినీతిని అరికట్టనందులకు, భూస్వామ్య ధనాఢ్యవర్గాలకు చెందిన పెత్తందార్లకే ట్రస్టీలు నియమించుచూ దేవాదాయ భూములు ఆస్థులపై వచ్చే ఆదాయాన్నంతా తమస్వార్థాలకై కైంకర్యంగావించు చున్నప్పటికి ప్రభుత్వం వారిపై ఎలాంటి చర్యలు తీసుకోనందులకు, దేవాదాయ భూములను, భూమిలేని నిరుపేదలకు లీజుకు యిచ్చుట లేదా పంపిణీ చేయుటకు బదులు భూస్వాములు ఆ ధనంతోనే వుంచుతున్నందులకు, ఇండ్లస్థలాలకు అనుకూలమైన దేవాదాయ భూములను, ఇండ్లస్థలాలు లేని పేదలకు పంపిణీ చేయుటకు ప్రభుత్వం నిరాకరించుచున్నందులకు, దేవాదాయ ధర్మాదాయ సంస్థల పేరుతో కొన్ని సంఘాలను కొందరు స్వార్థపరులు ఏర్పాటు చేసి దేవాదాయ ధర్మాదాయ ధనాన్ని ప్రభుత్వం యిచ్చే గ్రాంటులను కటకాయిస్వాహా చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తగు చర్యలు తీసుకోనందులకు

The cut motion was negatived

Sri M Nagi Reddy pressed for division and the House then divided thus

Ayes 13 Noes-85, Neutrals-Nil

The cut motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 38,74,000 for Administratian of Religious Endowments by Rs 100

దేవస్థానంలో వస్తున్న ఆదాయాన్ని ప్రజల సౌకర్యం కొరకు ఉపయోగించుటలో ప్రభుత్వం తగు శ్రద్ధ చూపనందుకు నిరసనగా"

The cut motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 38,74,000 for Administration of Religious Endowments by Rs 100

Since the Warangal District Endowments authorities have not put the endowment lands of Lord Ramappa situated at Govindaraopet, Palempet and Laxmi Devipet in Mulug taluk to open auction which can give more income to the temple on the other hand they were given to their favourite with under-hand dealing at the cost of the temple this year 1974-75 "

The cut motion was negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs 38,74,000 for Administration of Religious Endowments by Rs, 100

Working of Endowments Department

To reduce the allotment of Rs 38,74,000 for Administration of Religious Endowments by Rs 100

For failure to take over temple properties

The cut motions were negatived

(శ్రీ) యం ఓంకార్ — అధ్యక్షా, బాధ ఏమంటే యీ మూడు పద్దుల మీద 14 కట్ మోషన్స్ యిస్తె మూడే వచ్చినవి అన్ని మోషన్స్ యిచ్చిన తరువాత లెజిస్లేచర్ ఆఫీసులో యింత గల్లంతు అయితే ఎట్లా 14 వుండవలసినవి మూడే వున్నవి చాల బాధగా వుంది

మిస్టరు స్పీకరు —చూచి తరువాత చెబుతాను

Mr Speaker —Now, I shall put the motions to vote

The question is

"That the Government be granted a sum not exceeding Rs 7,50,80 000 under Demand No VII Land Revenue Department "

"That the Government be granted a sum not exceeding Rs 1,42,07,000-under Demand No VIII Stamps and Registration "

"That the Government be granted a sum not exceeding Rs 2,18,01,000 under Demand No X Commercial Taxes Administration "

"That the Government be granted a sum not exceeding Rs 2,89,49,000 under Demand No XXVI Civil Supplies Administration "

"That the Government be granted a sum not exceeding Rs 38,74,000 under Demand No XXXII Administration of Religious Endowments "

The motions were adopted and the Grants made

1—34 p m Mr Speaker —The house now stands adjourned to meet to morrow at 8-30 a m

(The House then Adjourned at 1-34 p m to meet again at 8 30 a m, on Friday, the 5th July, 1974